యామావిక

గ్రంథకర్త
తాడేపల్లి రాఘవ నారాయణ శాస్త్రి

శ్రీ రామకథామృత గ్రంథమాల, చందవోలు.

వాసుదేవసారథ్యము

ఉ. ఊర్జితమౌ రథమ్ము, విశదోజ్జ్వల వాహసమేత మగ్నితో
నార్జితమైన, కేతనమునం దనిలాత్మజు డొందియున్న నా
వర్జితమైన గాండివము పాణియుగమ్మున నాడుచున్న డా
నర్జునుఁడైన జీరవలెనా? నొగ లెక్కఁగ వాసుదేవునిన్. ౧

ఉ. ఉద్ధతులైన శాత్రవుల నోర్వఁగ నెమ్మది నూపుకల్గినన్
శ్రద్ధ యజింపఁబడ్డ గురుసంఘము ప్రీతికిఁ బాత్రమైన సం
బద్ధము దేవదత్తము రవంబఖిలాశలు ద్రెవ్వఁగాను సం
నద్ధుఁడునైనఁ జీరవలెనా? నొగ లెక్కఁగ వాసుదేవునిన్. ౨

ఉ. పరమ తపః ప్రసక్తి వృషభధ్వజు మాయపురూపు గెల్చి యా
పరమునిఁ గొల్చి ధన్యుఁడయి పాశుపతంబను పేర సర్వసం
హారణము సేయు నాయుధము హస్తగతం బొనరించుకొన్న య
న్నరుఁడగు నేని జీరవలెనా? నొగ లెక్కఁగ వాసుదేవునిన్. ౩

ఉ. అక్షయ బాణతూణముల నంసములం బిగియించి మించి ప్రా
గ్దక్షిణ పశ్చిమాశలకుఁ దమ్ములఁ బంచి రహించి యుత్తరాం
తక్షితి నాక్రమించిన ధనంజయుఁ డుద్ధతిఁ బోరఁగోరి తే
రాక్షణ మెక్కఁ జీరవలెనా? నొగ లెక్కఁగ వాసుదేవునిన్. ౪

ఉ. ఆస సమస్త తీర్థముల నాడుచు వచ్చి తదర్థమర్థ స
న్న్యాసియునై సుభద్రఁ దదనంతర జన్ వలపించి భక్తి న
భ్యాస వశమ్మునన్ నిజవశాత్మ నొనర్చి సబంధ బాంధవ
వ్యాసనుఁడైనఁ జీరవలెనా? నొగ లెక్కఁగ వాసుదేవునిన్. ౫

ఉ. ఉత్తర సారథింబడసి యున్నతుఁడై రిపులోకగొన్న గో
సత్తమ వర్గమున్మలఁచి సాంఖ్య విచార విదూరులౌచు నా

పత్రికిన్నైన కర్ణముఖవైరులఁ దోలిన వీరుఁడట్టి యా
యత్తుఁడునైనఁ జీరవలెనా? నొగ లెక్కఁగ వాసుదేవునిన్. ౬

ఉ. రక్కసులన్వధించి మది రంజితముం బొనరించె నీతఁ డ
మ్మక్కయటంచు నోజము బిడౌజుఁడు మెచ్చి కిరీటమిూయ నై
వెక్కసమైన తేజమున విశ్వము ముంచు జగజ్జయార్థి యా
యక్కఱకైనఁ జీరవలెనా? నొగ లెక్కఁగ వాసుదేవునిన్. ౭

ఉ. అర్థ నిమేష మాత్రమున నయ్యఖిలారిచమూ సమూహముల్
స్వర్థ రణీ రసాతల నివాసులు తోడొన గూడిరేని నీ
యర్థమునన్ హరింతునని యాద్యము ధర్మమునూరడించువాఁ
డర్థి రహింపఁ జీరవలెనా? నొగ లెక్కఁగ వాసుదేవునిన్. ౮

చ. సకల మధీశ్వరుండొకఁడు సాక నెసంగుచు నుండె నట్టి నా
యకునకు నాకు భేద మరయం గనుపట్టదు మేనమామ పు
త్రకుఁడటె వాఁడు నేనెవఁడ దత్త్వదృశంగనుగొన్ననంచుఁదా
న కలుషుఁడైన జీరవలెనా? నొగ లెక్కఁగ వాసుదేవునిన్. ౯

నవమాలికసమాప్తము.

విషయ సూచిక

పంచమ ప్రకరణము

షష్ఠ ప్రకరణము

సప్తమ ప్రకరణము

అష్టమ ప్రకరణము

శ్రీ శివాయ గురవే నమః

యామావిక

ప్రథమ ప్రకరణము

యామావిక - సందర్భము

శా. శ్రీవిద్యామహనీయయోగమున నిర్ణిక్తాంతరంబైన చే
తోఽవస్థానమునన్ నిరంతరము సోహంహంసభావంబుతో
భావింపంబడు నమ్మహేశ్వరపరబ్రహ్మమ్ము మమ్మేలు స
త్త్వావష్టంభసుఖానుభూతి భవభావాభావభానమ్ములన్. ౧

ఉ. వందన మందుకొమ్ము జనవత్సల! స్వాస్థితచందవోల్పురీ
మందిరమందిరా! వినెదె? మా మనవిం దటియే? యమైన రా
జ్యేందిరతో మదాదిజనయిత్రి యవామగ వామతో మహా
నందముతో మముం గని మనం బిడు మీ దెసఁ జెన్న కేశవా! ౨

చ. కృతి నయి మీకృతంబున స్వకీర్తికరిం గృతి నీఁ దలంచితిన్
గతిఁ గొనుమయ్య! దీన మదఘుంబు లెడల్పఁగదయ్య! యాతకా
దృతుల వహింపఁబోక పోలితిం బొలఁతిం గయికోఁగదయ్య! యా
నతు లొనరింతు నన్యములు నాతరమా? హరి! చెన్న కేశవా! 3

చ. మును పొకసారి కుంచవరముం బురముం బని గల్గి చేరఁ బో
యిన నది మాఖమందు భవదీప్సిత మా తిథి యాటఁ గృష్ణలో
మునుగఁగఁబోవు మాన్యజనపుంజము నన్నును జీర వారితో
ననుగతి వల్లభాపురము నధ్వమునం బడి పోవుచున్నెడన్. ౪

క. శ్రీమహితుఁడు వేదాంతము
రామస్వామి యను ఘనుఁడు ప్రథితుఁడు కొల్లా

ర్గాత్రిమార్గతుఁ డవధాని మ
హామహుఁ డల భాగవతుల యన్వయజుండున్.

గీ. సూర్యనారాయణాఖ్యుండు శుద్ధచరితుఁ
డేను బుట్టు పూర్వోత్తరంబుల నెఱుఁగఁగాని
వాసుదేవాభిధుఁడు బుధవర్యుఁ డొండు
గాఁగ నలువుర మేము నీ కథలఁ దనిలి.

గీ. అర్థి నొక శ్లోకోళుల కేమొ యనుచు వినుచుఁ
గాల మధ్వ మ్మటు గ్రమింప ఘనుఁడు నుడివె
వాసుదేవ శాస్త్రీంద్రుండు భవ్యగాథఁ
దెలుఁగుసేసి మహారాష్ట్ర దేశభాష.

గీ. దానికి సగర్భ యై ప్రతిభాన మెనసి
నా ప్రతిభ తన్వి గనియె సంతతిఁ గృతి నిటు
లగుటఁ దత్కృతి వివరింతు నవధరింపు
మఖిలజగదీశ! యస్మత్పురాధివేశ!

సీ. " మధురావిజయకృతి " మాలిమి నొసఁగితి
గురుఁ డైన నాగలింగునకుఁ గవికి
హనుమ కిచ్చితిని సీతమ్మ కోర్కికి " సత్య
నారాయణమహాత్త్వ" నామ గాథ
" కల్యాణకైవర్తకము " సతీర్థ్యుం డని
పిశుపాటికులున కర్పించితి రతి
" రామకథాఽమృతార్థము " పితృపాదుల
తోఁ బరతత్త్వమందు నిడఁగంటి
" దత్తభాగవత " మను గ్రంథంబు నిన్న
మొన్న లింగోద్భవస్వామి కెన్నఁ గూర్చి
నేఁడు నీ కిడుచుంటి ననింద్య దీని
వాడ నున్నావు నీవు నా వాఁడ వనుచు.

గీ. అర్థకాముఁడఁ గాను నీ కప్పగించు
చుంటిఁ గైకొనుమయ్య యీ యుత్తమఁ గృతి
నోలి నా కేల నీ యోలి? యోలలితుఁడ!
వీఁడు నావాఁ డనుము చాలు వెర వెనయుదు. ౧౦

ఉ. చంచల కాదు కా దచల సన్నుకునేనియు నీల కాదు స్వ
భ్యంచిత కావ్యకన్య యిది యన్నివిధంబుల నిన్ను గొల్చి మె
ప్పించు ననుం గృతార్థుఁ డనిపించు వహించు యశోభరంబు నీ
మంచికి దీనిఁ గొంచుఁ గనుమా సుఖసంతతిఁ జెన్నకేశవా! ౧౧

ఉ. వందలు వేలునుం గలరు వల్లభ లంచు నెఱింగియుండి య
స్పందమతిం గృతిప్రమద సద్గుణ నీతఁ డొసంగినాఁ డటం
చెందును దక్షిణత్వ మది యేర్పడ నేలినఁ జాలుఁ జాలుదుర్
ముందర పే ర్గడించిన సుపుణ్యుల మించఁగఁ జెన్నకేశవా! ౧౨

క. శ్రీమాన్యమజ్జనకపా
దామోదితమిత్రకృష్ణమాచార్యపద
ప్రామాణికార్చ్య! యోగ
క్షేమావహనామ! చెన్నకేశవదేవా! ౧౩

వ. అవధరింపు మస్మత్త్రియికి వాసుదేవశాస్త్రి యిట్లనియె. ౧౪

గీ. నాభిసరసీజమున నొక నందనుఁ గని
యతనిపనికిని సాహాయ్య మాచరింప
సరసు లరసులు ననక హృత్సరసిజములఁ
గాముని సృజించిపెట్టు చిద్ఘనుఁ దలంతు. ౧౫

శా. శ్రీరాఢంబు శరీరిపాపభరదారిద్ర్యానుసంధాయకం
బారామవ్రతతీవితానరమణీయానోకహానీక మా
ర్యారబ్ధాధ్వరభూనిఖాతశతయూపామేయభాగ్యమ్ము కా
వేరీతీరము భాసిలుఁ సకలపృథ్వీభాగసౌభాగ్య మై. ౧

శా. ఆ కావేరి తటాంచలమ్మున సహస్రాంశుండు పద్మిన్యయ
ప్రాకట్యంబు వహించు వేల నడిచెన్ బాభాసమానుండు యో
గ్యాకారుం డల భోగిభోగశయు ముఖ్యా మైత్రిన చుట్టమ్ము నా
నాకుల్ తీవలు గోచియున్ రశన లై యంగాళి రంజింపఁగన్. ౧౭

ఒక యోగి - సంచారము

క. ఏపగిదినో? యెపు డెందో?
నీ పద మొకసారి తలఁచి నిన్నధమర్ణుం
గాపురుషుఁ డైనఁ జేయున్
శ్రీపతి! మోక్ష మ్మతనికి సిద్ధింపదొకో? ౧౮

మ. చలదూర్మిప్రచయం బగాధమగు సంసారప్రవాహంబునం
గల యావర్తము లైన జన్మతతులన్ గాసిల్లు కీటంబు నీ
విలసత్కారుణికత్వ మూత గొని సద్వృత్తిం దరిం జేరుఁ గా
ని లవంబేని స్వతంత్రతం బెరయ దున్నిద్రాత్మ! విఠ్ఠలప్రభూ! ౧౯

మ. అఖిలంబు న్భవదీయ వైభవ మనన్యంబుల్ నభోధారుణీ
ముఖభూతంబులు భౌతికంబు లని సంబోధించు వేదాంతముల్
సుఖదుఃఖంబులు బంధమోక్షములు నీశుం డైన నీ కున్న వే?
నిఖిలంబుం దన బుద్ధిచే గుడుచుఁగానీ ప్రాణి విఠ్ఠలప్రభూ! ౨౦

క. బహుతృణ మవు సంసారం
బహిశయన! యశాశ్వత మని యాత్మ నెఱిఁగియున్
బహులరజఃకలనంబున
బహుశ్రుతులె దారి తప్పు వార లధీశా! ౨౧

ఒక కన్య

మ. అని భక్త్యున్నతి మై గగుర్పు మహితధ్యానోల్లస త్పారవ
శ్యనిరూఢిన్ సకలోర్వరన్ మఱచి నిత్యానందుఁ డై వోవు నా
మునిముఖ్యుం డెదురం గనుంగొనె నొగిం బూఁబోఁడి నొక్కర్తు న
వ్వనితారత్నముచాకచక్యము నుతింపన్ రాదు శేషాహికిన్. ౨౨

సీ. లేడిచూపుల లీల లేఁజూపులను జేయు
చొప్పున నొప్పెడు చూపుకోపు
మాలూరఫల మెన్న మాఫల మే యను
మాద్రి నెసఁగు కుచమండలమ్ము
సరసీజమా? యిది సరజ మే పొమ్మను
చంద మొందిన మోముచందమామ
చిగురుచెల్వం బనఁ జిఱుచెల్వ మని యొత్తి
నట్టు బిట్టులరెడు నంఘ్రియుగళి
యంగభంగి గాఁగ నక్షరతత్త్వంబు
నెఱుఁగువారి భంగపఱుచు టెంత?
యన్నియెడల నున్న యక్షరమ్మనె మాటు
చేయఁ బూను చాన చేతి కింక. ౨౩

ఆ. అచటి కొమ్మలందు నాకొమ్మ నొకకొమ్మఁ
గాఁ దలంచి యోగి కడచి నడచె
లోష్టకాంచనములలో భేద మెఱుఁగని
విరతు మతికి నిదియు వింత యౌనె? ౨౪

ఉ. ఉల్లము గొల్లవోవ నల యుగ్మలి తిగ్మరుచిప్రకాశుఁ డౌ
నల్ల మునీంద్రుఁ గాంచి తన యంగము లంగజుచేతఁ దూల మే
నెల్లఁ జెమర్చ నోర్చు సెడ నెంచె మనంబున వీనిపాదసం
పల్లవ మేని లేని యగపల్లవమా? యని శంబరారికిన్. ౨౫

మ. కమలాకాముకు కామనీయకము రాకాయామినీనాయకో
త్తము సాకల్యము మారు చారుతరతాతాత్పర్య మర్ధాంగజా
ని మహత్త్వం బజునోజముం బెనుచు మానిప్రఖ్యసేవారతిం
గమనీయం బగుఁగాత మామకము భాగ్యం బెందు యోగ్యం బనన్.

క. ఏవిధమున నేనియు నే
నీ వశివరు నాత్మవశసుఖేచ్ఛు నొనర్తున్

భావము వ్రానిన కృతుల క
భావం బనఁ గల్గునే శుభం బగు ననుచున్. ౨౭

చ. తలఁచి చలించి లేచి కలితం బగు చూపు పరిభ్రమింప ని
శ్చలు నతని న్విలాసశతసంస్తుతపాశనిబద్ధుఁ జేయ నెం
చి లలన గూర్చు చెయ్వులు వచింపఁగ వచ్చునె? మెచ్చవచ్చుఁ బో
వలచిన వారికిం దగు నుపాయములం గలవే? యపాయముల్. ౨౮

మ. తన వాల్జూపుల చొక్కు మందునకుఁ జెందన్ రాక లీలాలతా
వనిపాతంబున కోటువోక నిజనిర్వేశం బపేక్షింపకే
చను యోగి న్వలఁ జేర్పవచ్చు వల నిచ్చం బెచ్చు యోజించుచున్
వనితారత్నము నూత్నహారలతికావక్షోజవిక్షోభ యై. ౨౯

ఉ. కట్టిన పట్టుపుట్టము వికాసము భాసుర మై రహింప నా
దట్టపు మేని కాంతి పయిఁ దారటలాడెడు గబ్బిగుబ్బ లం
దొట్టిన చాయ హారరుచియుం గనుఁబ్రామఁగ మానినాథు నా
కట్టి యెదిర్చి దోయిలి చొకారము మీఱ నమర్చి యాస్థితోన్. 3౦

క. సుమనఃప్రియభానా! నుత
దమ! శాంతిసుఖప్రకామదా! యోగకలా
కమనీయక! పావనసం
గమ! కూర్తు ననాథనాథ! కై మోడుపులన్. 3౧

క. అని య క్కోమ సాగిలి మ్రొ
క్కినఁ గనుఁగొని మానివరుఁ డొగి న్సాదరుఁ డై
యనితరసాధారణపతి
జనవాల్లభ్యం బెనయుము చానా! యనియెన్. 3౨

గీ. పుడమిరజము పయోధరభూమి నెఱయ
లేచి నిలిచి ప్రకాశించె లేమ యపుడు
మానివర్యునిపైఁ గొన్న మమతకతన
నల్ల నల్లనఁ దాద్రూప్య మమరినట్లు. 33

భోగినీ యోగి సంవాదము

ఉ. పన్నిన ప్రేమబంధమునఁ బైఁబడి తేనిఁ దలంకఁ డట్టె యీ
సన్నలకు న్విలాసముల చాయకు లోఁబడు వాఁడె? వీఁడు సం
పన్నతపఃప్రభావుఁ డతివా! మన కిచ్చట సిగ్గు లగ్గె? ముం
దున్నది పో రసం బనుచు నూరక మారుఁడు వోర నారియున్.

ఉ. యోగివతంస! నా జని యథోచిత మయ్యె భవద్దయాప్తి నిం
కే గతిఁ బ్రోచెదో? తలఁప నెన్నఁడుఁ దుచ్ఛసుఖమ్ము లేను నీ
యోగి యనర్థ మైన నిల యెల్ల వడంకదె? నన్ను భోగినిన్
యోగినిఁ జేసి యెట్లు మహిమోజ్జ్వల! యేల ననుగ్రహింపవే. ౩౫

మ. అని లో నున్నది విప్పిచెప్ప నతఁ డయ్యబ్జాక్షి నీక్షించి యి
ట్లను లేమా! భవదీయమానస మదెట్లట్లింకఁ గాఁ జాల దే
మనినన్ లోకముగోడు మాని వనమధ్యంబందు జంతువ్రజం
బును బోలంగఁ జరించు మాకు నకటా భోగంబు లింపౌనొకో? ౩౬

శా. నీకుం బోలిన వానిఁ గాఁగ నెవనిన్ నిర్మించె నా ధాత సు
శ్రీకు న్వాని వరించి జవ్వనము వాసిం జెంద సౌఖ్యంబులన్
గైకో నెంచుము నన్నుఁ బోటి వికలుం గామాదిదూరుం జటా
నీకశ్మశ్రుభయంకరు న్వలచితేనిన్ నవ్వరే? కామినీ! ౩౭

ఉ. తా నట యోగివర్యుఁ డట తన్వి నొకర్తుకఁ దెచ్చెనంట యీ
మౌనికి భిక్షసేయవలె మానిని కేమి యొనర్పఁగా వలెం
బూని వచింపుఁ డంచుఁ బొరపొచ్చెములాడు జనంబులందు నీ
కేనియు నాకునేనిఁ దల యెత్తఁగవచ్చు నెటుల్? తలోదరీ! ౩౮

క. అని నవ్వు వుట్ట ననుచుం
జన నెంచెడు మౌనితిలకు చందముఁ గని యా
వనితామణి తన నెమ్మన
మునఁ దలఁచె నిదంవిధముగ మురిపెము లఱుమన్. ౩౯

మ. వనితామండలి కప్రతిష్ఠ ప్రవరున్ వాంఛించి తెచ్చె న్వరూ
ధిని నే రెండవుదాన నౌదునొకో? యీ ధీసాంద్రునిం గోరి నా
కును నద్దానికి సామ్యమే? తుద జలాగ్నుల్ లేవె? య ట్లేల? నా
యను వెల్లం దిలకించి వశ్యుఁ డవు నం చావెంటఁ దా ని ట్లనెన్. ౪౦

ఉ. లోకముగోడు మాని పరలోకము నెంచి తపించు టెల్ల నా
నాకవధూసుఖాప్తికి మనం బురియాడుచు నుంటఁ గాదె నా
థా! కరుణించి న న్ననిపి దైవతభామల నాదరించుచో
నీ కెఱుఁగంగరా వొకో? మనీషితసిద్ధివిశేషసంపదల్. ౪౧

ఉ. అన్నియు నాత్మకుం దెలిసి యక్కట మాటల మోసపుచ్చఁగాఁ
జన్నె? నిను న్విధాతృఁడు నిజమ్ముగ నా కయి సృష్టిసేసె నే
మన్న నీఁ కేమి? లోకమునఁ కై విధివ్రాతఁ దలంగవచ్చునే?
పున్నెము గట్టుకొమ్ము ననుఁబోటినిఁ గాచి మునీంద్రచంద్రమా!

మ. తనకుం దా నయి కోరి వచ్చిన లతాతన్వి న్విసర్జించె ని
మ్మని యారా! రస మి ట్టు లుండునె? మహామోహాప్తి నాలేమయుం
దనకై ప్రాణము వాసెఁ గాల్పనె? తపోదాంత్యాదు లం చాడు నీ
జనవాదంబు సహింతు నెట్లు దివి కేఁ జన్న న్మునీంద్రోత్తమా! ౪౩

సీ. గలమున బంగారు గొలు సిచ్చెదనుగాని
మొలత్రాఁ డొనర్పు మో మునివరేణ్య!
పై టచెం గొకకొంత పంచి యిచ్చెదఁ గాని
పిడిచుట్టు చుట్టు మో విమలహృదయ!
యుత్తరీయం బొకఁ డుండె నిచ్చెదఁ గాని
బుజముపై నుంచు మో విజితమదన!
లలి కెంపు ముక్కుపోఁ గుల నిచ్చెదను గాని
శ్రుతుల భూషింపు మో నుతచరిత్ర!
చేత జెడ లెల్లఁ జిక్కు తీసెదను గాని
నను నియోగింపు మింక నో యనఘమూర్తి!

చేరి నిరతంబు సేవ సేసెదను గాని
మదనసామ్రాజ్య మేలు మో మాననీయ! ౪౪

మ. తపసీ! దాపఁగ నేల నా మనము మత్ప్రాణంబులేనిన్ భవ
త్కృపకుం బాత్రము లేమి సేసెదవొ? నారీహింస పాపంబు పూ
ర్వపు మౌనీంద్రు లిదే తలంచికద ద్యోవారాంగనాసంగమం
బుపలాలించిరి నీ వెఱుంగవె? పురాణోక్తిప్రపంచమ్ములన్. ౪౫

క. శ్రీలలిత! బ్రదుకుదును నీ
యాలింగన మొనసి దివికి నరిగెద లేదే
నేలాగు నీట ముంచెదొ?
పాల న్ముంచెదవొ? నీదుపాలం బడితిన్. ౪౬

క. అనుచున్ డగ్గుత్తికఁ జెం
దిన కంఠము బాష్పలవము నెనసిన కనులుం
గనఁ గ్రొత్త యైన వైఖరి
యును గల రుచిరాంగిఁ జూచి యోగి యచలుఁడై. ౪౭

క. వెడనవ్వు నవ్వి యిట్లనుఁ
బడఁతీ! నీ నేర్పు మెచ్చవచ్చున నీ కె
వ్వాఁడు దగు నటఁ జూపిన నా
కడ నింకిట నిట్లు పలుకఁగాఁ గాదు సుమా. ౪౮

క. వలవనివాని న్వలచుట
వలపు తెఱంగే? మెఱుంగువాల్గంటీ! నీ
పలుకులు చిత్రతరమ్ములు
కలికి! రసాభాస మిది జగమ్మున కింపే? ౪౯

మ. క్షణభోగ్య మ్మవు తుచ్ఛసౌఖ్యమునకా శాంతిప్రదం బౌ ప్రతి
క్షణకష్టార్తతపఃప్రబంధమున కాశ్వాసాంతముం గూర్చి వా
రణయానా! ననుఁబోటి లోఁబడుట? నీ ప్రౌఢత్వ మే మందు? నీ
ఘనతంత్రాలును జాలుఁ బొమ్ము కలదే? భావం బభావంబునన్. ౫౦

మ. వనితా! కీకసమాంసచర్మమయ మీ వర్ష్మంబు పై పూతలే
ననలుఁ సొమ్ములు నంబరంబులును సౌందర్యార్థ మేదో కదే?
ననుఁ గన్నాబముఁ దలంచుచుంటి వటు లౌనా? చాన! తత్త్వార్థయు
క్తినిఁ గా కన్యుల కే మధీనులమె? పొల్తీ! వెల్తి యై తక్కటా! ౫౧

క. వినుమీ వబల వటం చిటు
లనుమానించెదను గాని యలివేణీ! నా
దునియమము సెఱచు నెవఁ డా
తనిఁ గాల్పనె శాప మొసఁగి తద్వంశముతోఁ? ౫౨

క. అని పోవుచున్న యమ్మునిఁ
గనుఁగొనుచుం బకపక నగి కలికి వలుకు నో
మునినాథ! చిత్తగింపం
జను నవధానమున మనవి శమ మమరారన్. ౫౩

గీ. క్రోధ మనఁ గామ మనఁగ వైరు లివి రెండు
తపమునకు హీన మందుఁ గ్రోధంబు సుఖము
కలుగదు వ్రతంబు చెడుఁ గానఁ గామ మన్న
వ్రతము సెడినను సుఖ మఖర్వము నమర్చు. ౫౪

ఆ. కామ మెందుఁ గలదు కాకున్న మోక్షంబు
మాత్ర మెనయు వశమె? మానితతికిఁ
గామిగాని మోక్షగామి కాఁ డనెడు నా
ర్యోక్తి వినమె? క్రోధ ముఱదు కాని. ౫౫

క. ఆభాస మా జగతికి ర
సాభాసం బింపు గామి యాభాసమ కా
దే? భాసమాన! వలవక
పో భాసిల్లెదవె? సర్వము న్మనవశమే? ౫౬

గీ. కొంత సౌఖ్యంబు దక్కించుకొనఁగ లేని
యతని కెమ్మెయిఁ జొప్పడు నంత సుఖము

తపము సెడఁ దిట్టు మనెడు క్రోధమున కేని
నకట లోఁబడు టెట్టు నీ యట్టివాఁడు? ౧౭

క. ఈయఖిల మభావమ పో
కాయము కమనీయతయు సుఖంబు నిజములే?
ధ్యేయపర! గజము మిథ్య ప
లాయనము న్మిథ్య యనెడు లా గపథంబే? ౧౮

మ. ఇనతేజా! విను మాగమోక్త మగు ముంజేషీకదృష్టాంతసం
స్థ నమం గాయముఖాతిరిక్త మగు నస్మత్ప్రత్యయార్థమ్ముఁగాఁ
గొని మైక్యాప్తి సుఖింపలే వయితి నీకుం బ్రాఁతె యుత్కృష్ట మ
య్యనబింబాంతరవర్తిసర్వగమహాత్మైకత్వబోధం బహో! ౧౯

క. ధీయుత! శ్రుతియ కదే తల
పోయ "రసో వై సః" యనుచుఁ బొగడె "రసగ్ంహ్యే
వాయం లబ్ధ్వానందీ"
త్యాయతవాగ్యుక్తి రసమహత్త్వం బసదే? ౨౦

గీ. అనుచు నా యాయి పలుకులు ననుచు కూర్మి
ననుచు వెంబడిఁబడి వచ్చు నన్ను మిన్న
ప్రౌఢి మెచ్చియుఁ దవులని భావ మొప్ప
నతఁ డరుగుచుండె రుషయు హేయ యని కొనుచు. ౨౧

క. ఎడనెడ నెమ్మది నే మని
పొడమెడు నాలోచనములఁ బూఁబోఁడి యెడం
బడక యడఁగించి కైకొనె
నొడికం బవు నొపయికము నొకఁ డిట్లనియెన్. ౨౨

సీ. కామాంధ ననుకొంటి కాఁబోలు నిజముగా
మునినాథ! యిట్లు కామిని నొడువునె?
సత్కులాచారప్రశస్తి గాంచినదాన
దైవవశంబున దారి దప్పి

కాంతారగత నైతి గాడిలిచెలులతో
నెడబాటు గలిగె నిం కేమనఁ గల ?
దీపరిసరముననే నాపురం బుండె
నెఱుఁగఁ బథంబు నే నేమి సేతు?
ననఘ! యొంటిగఁ బోలేక నినుఁ గోని చన
నెంచి నీ పాడి యెట్టిదో? యెఱుఁగ నంటిఁ
గంటి లే దని కొంటి న న్గావుమయ్య!
నన్ను నావారిలోఁ జేర్చు మెన్నుమయ్య!

క. దయ గలవాఁడవు యోగివి
నయ మెఱుఁగుదు దిక్కులేని నవలా నన్నుం
భయ మెడలించి పురిఁ జేర్చుట
యయమో? యన్యమ్మొ? యరయుమా సుకృతాత్మా!

గీ. నాకు నిడ నేమి కలదు? సన్నితియ దక్క
భూతదయ మీకు వలయునో? పున్నెము గాను
మనుచు నార్తి వచించు న య్యతివ నమ్మి
యూరు సేర్చెదు పని కాతఁ డొప్పుకొనియె.

క. తనయురిలోఁ దవిలిన వా
నినిఁ గా నవ్వానిఁ దలఁచి నెలఁతుక విశ్వ
స్త నొనర్పఁ గొంతదూరము
చనిచని యా యా పలుకులఁ జన వేర్పడఁగన్.

సీ. ములు గ్రుచ్చుకొనెఁ బాదమున నని యిలఁ బడి
తీయించుకొనియె నిర్మాయుచేతఁ
దేలు కుట్టెన దని నేలఁ గూలుచు నేడ్చి
తదుపచారాప్తి ని స్తంద్ర యయ్యె
నిక్కడ నెది యో చుఱుక్కనె నని వెక్కి
తద్విషవైద్యసందర్భ మెనసె

నల్లన దయ్యాల యనుభవంబులు సెప్పి
యతఁ డిచ్చు బసుమ మంగాళి నలదె
నెడనెడఁ బరశ్శతమ్ముల నిట్టివ యవు
కైతవమ్ముల నమ్మానిఁ గలఁచియాడె
నొక్క విభ్రమము వహించి టక్కులాడి
యతని యవ్యాజసౌహార్దయ్యము నెఱింగి. ౧౭

శా. చెమ్మట గ్రమ్మె మేనున వశిప్రవరా! ననుఁ జూడు మొక్కమా
రమ్మయి దూరము న్నడుచు నమ్మయి కంఘ్రులు నారపాచ లై
పొమ్మని త్రోచినం గదలఁబోవు మనమ్మ వశమ్ముగాదు గా
త్రమ్ములు విశ్లథమ్ము లవు దారి విదారితధైర్య నై తిఁ బో. ౧౮

ఉ. ఆఁకట నిల్వఁజాలఁ బురమా? పరమా? యెటుఁ గానరాదు నే
నో కలుషాపహా! యిచట నుండెద నింకిటఁ బొమ్ము నీవు నా
కా కమలోద్భవుం డెటుల నాననమందు లిఖంచె నట్టు లౌఁ
గాకులొ? గ్రద్దలో? మఱియొకండొ? యిఁకేమి వచింతు నక్కటా!

క. అని క్రిందఁ గూలఁబడి యె
త్తిన లేవనలేనియ ట్లొదిగి నవలా ప
న్నిన పన్నాగమునం బడి
మునిపుంగవుఁ డిట్టు లనియె మునుకొను జాలిన్. ౨౦

మ. లలనా! నీ నునుమేని మెత్తనకు మేలా? యిట్టి యిక్కట్టు లో
కు లనం గాకు లటంచుఁ జంకెదను నాకుం జిత్త మాయత్త మి
లలి నాపన్నవు కాన డించి చన నేలా గొప్పు? ని న్నూరుముం
దలకుం జేర్చెద మోచియే నిజభుజాస్తంభం బధిష్ఠింపుమా. ౨౧

క. అని డగ్గఱు మునితిలకునిఁ
గని సంతస మెదఁ దలిర్పఁ గాంతారత్నం
బినసన్నిభ! ముట్టఁగ వ
చ్చునె? పరపురుషులను నాకు సువ్రత కనినన్. ౨౨

ఉ. అయ్యతిముఖ్యుఁ డాత్మఁ బ్రమదాంబుధి ముంపఁగ మెచ్చి తొయ్యలీ
కొయ్యకు నాకు జాతికి నొకండు వికారము మాట పుట్టునే?
దయ్య మెఱుంగుఁ జిత్తము కదా సునిమిత్తము బంధముక్తులం
దయ్యది సుస్థమైన కలదా? దొసఁగించుకయే నటం చొగిన్. ౭౩

గీ. బుజము నెక్కించుకొని ననబోఁడిఁ గొనుచు
వడివడిగఁ బోవ జొచ్చె నా వశివరుండు
నెవ్వగ లొకింత వెనుబడ నేర్పుమెయిన
యల విలాసిని చేయు చేతలకుఁ గాక. ౭౪

గీ. ఇను మనఁగవచ్చు మనసుఁ గానీ మిష మిది
దివ్యదృష్టి నెఱుంగ నా తెలివి కలిగి
యలతలఁపు లేక జాలి ని య్యలజడి వడు
కారణంబు ప్రారబ్ధంబ కా దఁకొండు. ౭౫

గీ. స్విన్న రోమాంచవతియుఁ గంపితయు నగుచు
శుచిరసంబునఁ దోగు నా సుదతిఁ గాంచి
శ్రమజనిత మంచు నెంచి యా సాధు వరుగ
నగపడెను భోగవతి దివి నగెడు నగరి. ౭౬

వ. మఱియు నప్పురవరంబున నవతు లవు నచలయు సిరియుఁ దమ తమ గొనంబు లొక్కొక్కళ్ళకుఁ బరివర్తించుకొనిరి. శుభలక్ష్మీస్వయంవర స్థాన మ్మవు నాయూర బారులు తీర్చి కట్టిన సౌధాగ్రంబులు వరణే యాశ్రయంబు లౌ మంచె లని యెంచెద. ఆమేడల రత్నకాంతి పూరంబుల నెసకం బెసంగు నరులు నారాయణులు గాకుందురా? వారల మొసల నాసలు గొల్పు సుభద్రలు మాత్రము రుక్మిణు లని నొక్కి వక్కాణింపవచ్చును. సత్యభామాభాసురం బగు నన్నగరంబు గోవిందమందిరంబే కదా? దుశ్శాసనం బవు నది దుర్యోధనపద మానదా? యాచార్యకృపాభిరామం బగు గాంగేయసంగతి గల యది భారతమేకదా? పంజరబందీకృతశకునిరాజం బగు నచ్చట

దుర్ధ్యాత ప్రకరణము మాత్రము లేదు. శత్రుఘ్నులవలన విశ్రుత
కీర్తులు మెలంగుట, భరత పుత్త్రాకరంబగుట, సలక్ష్మణాలు నూర్మిళలు
ననఁదగు సరసులచేఁ బ్రకాశించుట, సీతాఫలానుభవాభిరామం బగుట
ననేకదశరథభాసురం బైన యానెలవు నూతనరామాయణ మనఁ జెల్లు.
సుగ్రీవులు విభీషణులు హనుమంతులు నీలులు ద్వివిదు లవు వార
లంగదసంగతు లై యుండుట తత్ప్రబంధములోనిదియే. అచటి
మార్గంబులు శ్రుతులు పదక్రమాచితంబులు. వైజయంతీవిలాసములు
రతిరహస్యములు కలాపూర్ణోదయములు నచ్చటనే చదువవలయును.
ఇట్టి చట్టములు గల పట్టణము సమీపించి య య్యంచితుఁ డ
మ్మించుఁబోఁడి డించుటయు నయ్యిరువురు నందుఁ జనఁ జన. 22

సీ. కల్పితశైలసకాశయాతాయాత
చారూచ్చరచ్ఛుకశారికంబు
కేలీమహోద్యానపాలికాకరతల
పరిమళమిళితాళిపనితగీత
మంతఃకోమలయానిలాంచితపరిసర
ద్రాక్షానికుంజసందానితంబు
సర్వతోభిత్తిప్రశస్తశిల్పినిబద్ధ
చిత్రవిరచనావిచిత్రతరము
తతఇతస్సంచరత్ప్రమదావిమర్ద
నిస్సరత్సౌమసారభనిచితకలిత
చంద్రశాలావిశాలభాస్వరసురసవి
సరము గనిపించె నచటఁ బ్రాసాద మొకటి. 23

క. ఆ మేడలోనికిం జని
యా మహిలాతిలక మప్పు డామునిఘను రా
వేమయ్యా! యని నెయ్యము
తో మంచిగఁ బిలిచి చెలులతో సాదర యై. 24

గీ. ఆసనమ్మున నునిచి పాద్య మ్మొసంగి
యర్ఘ్య మర్పించి యెంచి సంయమివరేణ్యుఁ
బూలఁబ్రోవులఁ బూజించెఁ బూవుఁబోఁడి
భక్తిభూమిక నెద రతి పల్లవింప. ౬౦

ఉ. అంతట నాతఁ డోలలన! యచ్చపుభక్తిని బూజసేసి తీ
వింతయు మామనంబునకు నెంతయు మెచ్చొనరించె నింక నీ
కాంతునిఁ గూడి సంతతి సుఖంబులఁ జెందుము పోయివచ్చెదన్
జింతలపాలు గాక యిలు సేరితి వింతియ చాలు నా కనన్. ౬౧

క. నీ దయఁ దలంగె దుఃఖము
లాదరమున నను మనిచితి వౌరా యనఁగా
నోదయితగుణా! తగదే
మాదరిఁ గొంతతఱి నిలిచి మన్నన వడయన్. ౬౨

క. ఆలుం బిడ్డలు గలరే?
పోలే దని యెడ్వ మించి పోవునె? యెదియేన్
మేలా దాసుల విన్నప
మాలింపమి యనిన వాఁడు నాదర మొప్పన్. ౬౩

చ. పిడికెడు భిక్ష వెట్టు మని వీథుల వెంబడి పోయి యెవ్వరే
మిడినను దృప్తి సెంది హృదయేశ్వరు విట్ఠలు భక్తిఁ గొల్చు చె
క్కడ నిలువం దలంపక జగంబులఁ ద్రిమ్మరుచే వ్రతంబు నేఁ
గుడువఁగరాద యొక్కయెడఁ గూరిమి గల్గినయేని సుందరీ! ౬౪

చ. పనిచినఁ బోయి వచ్చెదను బద్మదళాయతలోచనా! యనన్
విని తన సద్వ్రతంబుసరవిం జని నెచ్చెలులిండ్లయందుఁ దె
చ్చినయది నే నొసంగెడు విశిష్టపదార్థముతోడ నేఁడు భో
జన మొనరించి నిల్వఁదగు సర్వము నీ దయ మా యదృష్టమున్.

క. అని దీనత వేఁడెడు కోమఁ
గని మఱుమాటాడలేక ఘనమతి యటు ల

ప్పని దీర్చి పవలు గడపెం
దనికె నినుఁడు పశ్చిమాంగనాతత్పరుఁ డై. ౮౬

క. ఆగమలాలితుఁ డినుఁ డస
మాగ స్వారుణాశఁ దవిలె సన ద్విజరా జా
ప్రాగంగన దరిఁ జేరం
గా గమకించెం బ్రపంచగతి యిదియ కదా. ౮౭

చ. ఇనుఁ డగుఁ గాక కర్మముల కెల్ల నొకం డగుఁగాక సాక్షి భా
మనిధి సహస్రభానుఁడు ప్రమాదముచే నొక పశ్చిమాంగనన్
జెనకి ఘనత్వ మోజమును జేడ్పడ నిర్వసుఁ డై వడిం జగం
బున మొగ మెత్తలేక చనఁబోయెడుఁ జాటున కేమి సెప్పదున్?

వ. ఇమ్మాదిరి జగచ్చక్షువు వోయె నని యుదయించి యుత్పథమ్మున వర్తింప నెంచు నించువిలుకాని మామ మైఁ గ్రమ్మిన రజస్తమోవికారంబులఁ గాలంబ కాక తార లితరులు దుడువ నోపకునికి విదితంబ కదా? తనత్రోవన పోయెడువానికి నడుమఁ దటస్థించి యొక సరాగరాగ మాపాదించినఁ బాప మాతం డేమి సేయు? అట్టివారికి దిక్కు—కాలమే. నడుమ వచ్చిన చెడుగు నశింపఁ గలానిధులు పరిశుద్ధులగుదురు. తాదృశుల దీప్తి యప్పటికి రోదసీకుహరంబెల్ల నాక్రమింప కుండదు. పరమేశ్వరానుగ్రహం బింతకు గమకము. ఇంత యంతకుఁ దెల్లం బయిన నింకఁ జెప్పవలసిన దెద్ది? అయ్యెడ మిాఱిన మారుని యారంభమునకుఁ జేయరామి కన్పట్టదయ్యె. అయోగిజనుల మాదిరి వియోగిజనులఁ గూడ రాపాడఁ దొడఁగె. కుసుమంబులం బోలె నారుల నారాచంబులఁ జేయుచుండె. చెడి బ్రదికినవారి చెయ్వులకోర్వవచ్చునా? అప్పుడు వారితోఁ గలిసిన పవనుండ మందుం డన నయ్యె. ఈ మూఁకల బందెపోటుదొంగతనంబు వారింపరాకుంటయు నెల్లవారుఁ దమయంతఃకరణద్రవిణంబులఁ జూఱవదలిరి. వారికి నూఁత మొసంగు నితంబినుల కయ్యదనున, సాధింపరానిది లేకుండె. అట్టియెడ. ౮౮

ఉ. ఆగజగామినీమణి యొయ్యారము మీఱఁగఁ జేరవచ్చి యా
యోగికులావతంసు పదయుగ్మము సన్నిధి భక్తియుక్తితో
సాగిలి మ్రొక్కి పల్కు వికసన్ముఖలోచనకంజపుంజ యై
శ్రీగురునాయకా! యని విశిష్టమనోహరవృత్తిఁ బిల్చుచున్.

క. మన గృహ మొకపరి దిలకిం
పన లేదు మనీషివర్య! పర్యాప్తముగా
ననుకంప వలదె? తగునే?
యనాదర మొకింత నేలయందు నధీశా!

సీ. పున్నాగపాటలీముఖవృక్షలతికావి
తానమానితము లుద్యానవనము
లలిగుంజనానుకీరాలాపకలితపి
కారవాఢ్యములు విహారభూము
లాదర్శమణివిచిత్రాలేఖ్యదర్శని
యము లైన మేలి గర్భాలయములు
పండువెన్నెల నిండఁ బర్వ పండువు గూర్చు
సమవిశాలము లైన చంద్రశాల
లజిత! నీపాదరాజీవరజము సోకి
పావితంబులు కా వలదే? వలచినఁ
గదలి యన్నపుడెల్ల రాఁ గలవె? దేవ!
యవధరింపుము విన్నప మదియుఁ గాక.

క. అంగజజనకుఁడు రంగఁడ
నంగజయా! మాకుఁ ద్రాత యవు నిలువేల్పా
సంగతి నీ యెఱుఁగనిదే?
యంగీకారంబు సూపు మా విభుఁ గాంచన్.

గీ. రంగదేవరతీర్థంబు రాజిత మవు
దక్షిణావర్తశంఖసంధారితంబు

భవదభయదానచణకరాబ్జప్రసంగ
పావితంబై తొలంచు నాపాపములను. ౯౪

క. దయసేయు మనఘ! యన న
న్నియతాత్ముం డిచ్చమెచ్చి నీరజవదనా!
యయమహితుఁడు విట్ఠలు నీ
ప్రియదైవమొ? యెంతదానవే? కమలాక్షీ! ౯౫

క. నీ వినయము భక్తియు సం
భావన భావంబు నన్నుఁ బరవశుఁ జేసెన్
నీ వినిచినయవి యెల్లన్
భావిని! చర్చించి చూడవలయుం జుమ్మీ. ౯౬

గీ. మొట్టమొదటి ప్రసంగంబు పోల్కి సూచి
నిన్ను నిరసించి పలికిన నేర మెన్నఁ
బోకు మాత్మేశుఁ డైన లోకైకనాథు
భక్తురాలవు నీ వని పడఁతి! యెఱుఁగ. ౯౭

క. అని సమ్మతించి వెంటం
జను దేరఁగఁ జూచ వాని సరవిం దన చె
ప్పిన నెలవు లెల్లఁ ద్రిప్పుచు
నను నొప్పం జేర్చెఁ దద్గృహాభ్యంతరమున్. ౯౮

ఉ. అచ్చటఁ బాండురంగవిభు నాకృతిఁ జూచుచు సంతసించుచున్
మెచ్చుచుఁ గొల్చుచుం గలిమి మేల్మికిఁ జొక్కుచు మాటిమాటికిన్
ద్వచ్చరితంబు లిట్టి వని తన్వి! యెఱుంగకపోయితిం గదా?
యచ్చెరువయ్యె నీ మహిమ మంచు నతండు నుతించుచుండఁగన్.

ఉ. నాతుల నీతుల న్నిధువనంబుల రీతులఁ బ్రీతులన్ దివా
భీతుల పక్షపాతముల పీతవిశంకరసప్రభాతపుం
భాతులఁ బత్రపహారముల వంకరకూఁతల వేఁగి యేగ నా
రాతిరి కొంగు వట్టికొని రాజు విదిర్పఁ బడెం గుభృత్తటిన్. ౧౦౦

వ. అనిన ననంతరకథాసంవిధానంబు నభ్యర్థించుటయు. ౧౦౧

గీ. చెన్న కేశవదేవ! వాంఛితవితరణ
చణసమగ్రానుభావ! త్వచ్చరణకమల
మహి సమర్పిత మైన యామావికఁ గృతిఁ
బ్రచిత మైనది యాదిమప్రకరణ మిది. ౧౦౨

గీ. తాడెపలి వేంకటప్పసత్కవితనుజుఁడ
సన్నుతచరిత్ర హనుమాంబ కన్నతల్లి
నన్ను రాఘవనారాయణ యని పిల్తు
రాలు శ్రీదేవి నినుఁ గొల్వ నమరితి మిటు. ౧౦౩

శ్రీ శివాయ గురవే నమః

యా మా వి క

ద్వితీయ ప్రకరణము

ంనతరసంస్కృతిప్రస్మృతికౌతుకపాశనిబద్ధ మైన వృ
నిచయము స్వబోధకలఁ దజ్ఞులఁ జేయఁ దలంచి పిన్న య
మ్యను దనుఁ గన్నవారి ఋణ మొల్లమిఁ దెల్పు మహాత్ము దక్షిణా
య్యని వినుతింతు నిప్డు ధిషణోర్జితశక్తిసమృద్ధికై మదిన్.

* * *

ేకరచందోలుపురీ
పాకటలింగోద్భవేశ్వరప్రాసాద
క్ష్మాకలితదక్షిణాశా
ప్రాకారముఖప్రకారభాస్వత్సదనా! ౧
వధరింపు మా త్రయికి నీపేరి విబుధుం డి ట్లనియె. ౨

ులకించు మేలితీవల నెయ్యమొప్పార
విప్పారు మాకుల యొప్పుఁ గాంచి
ంగంపుగొందమల సిలుఁగుల నెఱుఁగక
మత్తిల్లు గజముల పొత్తుఁ జెంది
యంచల పెంపున కించు జలమ్ముత
మ్ముల లెసంగు కొలఁకుల నెలమి నెనసి
కోయిలల్ చిలుకలు గోర్వంక లాది యౌ
పులుఁగుల పలుకుల పొలపము గని
యెఱుకుఁదలిరాకుఁబోడుల కఱవు లూది
బలిమి నడచెడు పూవ్రుటమ్ములదొరకును

మునుల మనము లలవరింప మను వివేక
ఖనిధికిఁ గూర్చు నొక యరణ్యానిలోన.

ఒక యోగి – తీర్థయాత్ర

సీ. స్వచ్ఛందగతము పక్ష్మముల నాగిన చూడ్కి
నాసాగ్రమునఁ బరిణత మొనర్చి
పర్యంకబంధసంబంధసుస్థిర మైన
కాయంబు మొగదల దోయిలి నిడి
నిట్టూర్పు లడఁచిన నియతిమైఁ గదలని
యుత్తరకాయంబు నొనర నిలిపి
పలుతెఱంగుల పోక లుడియ శుద్ధతఁ గన్న
బుద్ధి నేకాకారమున నమర్చి
దైవము ల్పది సొలయఁ జిత్తంబుఁ బాచి
విషయతతి యెడఁబడఁగా నివృత్తిఁ జేర్చి
యన్నిఁటికిఁ బైన నలరెడు నాత్మ నెఱిఁగి
యొక్కఁ డై యుండె నిష్ఠమై నొక్కమౌని.

క. ఆ మునివర్యుని తేజం
బామూకొనఁగ నొదిగి యంబుజమిత్రుం
డా మహితు నామెతకు గని
కామము చల్లనము నెనసి ఘనగతి మెలఁగెన్.

గీ. మందుఁ డగు మారుతుండు నా మహితుఁ గొల్వ
దృతుసమాహార మేల విహిత మొనయదు?
దుర్మదుండు మనోజుండు దూరుచోటు
గానరాకుండెఁ గాక సత్కారమునకు.

క. పులుఁగులు మెకములు నిచ్చలుఁ
గల మచ్చరములను మాని ఘనసఖ్యమునన్

మెలఁగుచు నాతని యాశ్రమ
తలమందలి యెలమిఁ దెలుపుఁ దమ ధన్యతతోన్. ౭

ఆ. అట్టు లుండియుండి యల తపోధనవర్యుఁ
డూర్పు పుచ్చె మొదల నుత్థితాక్షి
పక్ష్మఁ డయ్యె బిగియు పర్యంకబంధంబు
విచ్చె లేచె భూతవితతి మెచ్చ. ౮

గీ. ఈ విధి సమాధి వాసి యోగీంద్రుఁ డపుడు
కృత్యములఁ దీర్చి మెల్లనఁ గెలనివృక్ష
రాజములఁ దీవలను జేరి రాజితముగ
భిక్ష భిక్ష యటంచు చాఁగి వేఁడుటయును. ౯

సీ. ఒకకొమ్మ భక్తిమై నొసఁగె జూచినమాత్రఁ
జవులకుఁ దార్చు భక్ష్యముల గముల
నొకసరసి యొసంగె నొలపు లీనెడు పాక
మమరఁ జేసిన మేల్ రసాయనముల
నొకనగం బర్పించె నొదిగి కమ్మని దోర
పండిన సురసాలఫలవితతుల
నొకతీవ యప్పనం బొనరించె గమకించు
మొగ్గ తీయని కందమూలకముల
రమ్యవనదేవతాహస్తరాజిరాజ
దరుణరాజీవములతోడ వరుస నిట్టు
లెల్ల భోజ్యవిశేషంబు లిచ్చి మెచ్చి
కొలిచె నమ్మునివరు లతాకుజచయమ్ము. ౧౦

గీ. అర్థి నల్లపదార్థంబు లారగించి
యాచమించి మఱేమేమొ యాత్మ నెంచి
యచటినుండి ప్రయాణించు టర్హ మంచు
నిశ్చయించి వచించె నన్నియమిఘనుఁడు. ౧౧

ఉ. ఎచ్చటనున్న మీ హితమునే మది నెప్పుడుఁ జర్చసేసెదన్
విచ్చలు నాపయి న్నెనరు నింపుఁడు భూజనులార! మైత్రితో
మచ్చర మేది వర్తిలుఁడు మానుగ సత్త్వములార! భూతముల్
మెచ్చఁగ వాని వీని కలిమి న్వనదేవతలార! పెంపుఁడీ. ౧౨

గీ. అరిగి వచ్చెదనమ్మ! పుణ్యాశ్రమమ్మ!
నీ దయాప్తి ఫలించె నా నియమమెల్ల
మిమ్ముఁ బాయఁగఁ గల్గె నిమిత్త మొకటి
మఱువకుఁ డటంచు వీడ్కొనె మానివరుఁడు. ౧౩

ఉ. అచ్చలు వాసి పోయి కలయం దిరిగెన్ హిమవన్నగాదిపు
ణ్యోచ్చయతచ్ఛిలోచ్చయము లూర్జితదివ్యసరోవరంబు ల
త్యచ్ఛమునీశ్వరాశ్రమము లొప్పెడు సింధునదీనదంబులున్
సచ్చరితుం డతండు జనసంస్తుతసత్క్రియ లాచరించుచున్. ౧౪

గీ. విశ్వపతి మాధవుని డుంఠి విఘ్ననాథుఁ
జక్రపాణి భైరవు గుహాసహితఁ గాశి
గంగను భవాని మణికర్ణికను నుతించి
మ్రొక్కె నచ్చోటి కరిగి య మ్మునిమహితుఁడు. ౧౫

వ. మఱియు నచ్చోటి మహిమాభిమర్శంబున ధన్యంమన్యుం డై యావే
శంబున. ౧౬

మ. కనుఁగొంటిం గనుఁగొంటి గౌరి శుభవక్త్రిం బండుఁ గన్గొంటి నేఁ
గనుఁగొంటి న్నవపల్లవాధరము ముక్తాదంతసంస్ఫీతమున్
గనుఁగొంటిం గనుఁగొంటి నందును హిరణ్యజ్యోతిరుద్దామభీ
షణసామ్యాకృతి విశ్వనాథపదపంచక్రోశభూలింగమున్. ౧౭

మ. మును దాక్షాయణి యోగవహ్ని సుహితమ్ముం జేసి త న్నేర్పఁ ద
త్తను వంసస్థ మొనర్చి శంభుఁడు లసత్సంరంభుఁ డై తాండవిం
చిన శార్ఙ్గచ్యుతసాయకాళి విశసించె న్దాని విష్ణుండు త
త్తనుఖండంబులు వడ్డతావు లివి క్షేత్రంబుల్ ధరం బేర్పడెన్. ౧౮

గీ. ప్రకటములు క్షేత్రము లవి పరశ్శతములు
వానిలో గారివక్త్రంబు వరణ కసికి
నడిమిదేశంబునం బడి నామ మొనసె
వారణాసి యనఁగ క్షేత్రవర మిది యని. ౧౯

గీ. గాత్రములలోఁ బ్రధానంబు గాదె? వక్త్ర
మది వడినచోటు క్షేత్రముఖ్యంబు కాశి
కడమతావుల కరుగ వీ ల్గానివారు
కాశి కేగినఁ జాలుఁ బుణ్యాశ ననియు. ౨౦

గీ. వ్యాసుఁడే చెప్పెఁ గనులకు వారణాసి
యుజ్జ్వలైశ్వర్య మమరె న చ్చొత్తినట్టు
లే దెసం గన్న విశ్వేశు నేధమాన
మోజమే కాక కాన్పింప దొండు రూపు. ౨౧

శా. పంచక్రోశము విశ్వనాథుని లసద్భారూప మం దే జనం
బుంచుం బాదము దానిలో మునుఁగు మే నూర్ధ్వంగ నా నేని నా
వంచా దా నదె యా విముక్తి యనఁ దద్భావంబె యా నంచు ము
న్నెంచంగాఁ బడె నేఁడు గాంచఁబడె నే నే ధన్యమూర్ధన్యుఁడన్. ౨౨

గీ. గంగగర్భంబునను జొచ్చి కాశిఁ జొచ్చి
చచ్చియును మాతృగర్భంబు సొచ్చెనేని
వేదశాస్త్రపురాణసంవాదము లవి
వేడుకకె కాక యే మంచు విలువ గాంచు? ౨౩

గీ. అని యనుభవించి కొని నాళ్లు లచటనుండి
పయనమై పోయె నాతం డుపాయ మెదియొ
ముందు వెనుకయు వరుసయు మొనయఁ బోవు
వాని యాత్రకుఁ దోఁచిన పథమ కాని. ౨౪

శా. కాళీదేవి నుతించె నంచితమతిం గల్యాణయత్నుండు త
త్కాళీఘట్టమున న్గయం గనియె లోకఖ్యాత మప్పాదమున్

నాళీకాసనుఁ డాచరించె మును జన్మం బర్థిమై నెందు న
క్కాళిందీసురసింధుసంగమమునం గావించె సుస్నానముల్. ౨౫

గీ. వేయి వత్సరములు దున్ని వివిధసుకృత
బీజచయ మక్షయమ్ముగ విభునివలన
వరముఁ గొని జన్మములఁ జేసి కురువిభుండు
కీర్తి నెనసిన తత్కురుక్షేత్ర మెనసి. ౨౬

గీ. ప్రకటగుణశాలి యా సరస్వతి తటమునఁ
జనుచు మంకణమునివరాశ్రమము గాంచి
బదరిపాచనతీర్థంబుఁ బ్రస్తుతించి
పరిసరంబునఁ గల పుణ్యవనుల మెట్టి. ౨౭

క. గోకులబృందావనముం
బ్రాకటముం జేరి విభుని ప్రాభవ మెల్లన్
శ్రీకరవాక్ప్రసవమ్ముల
నాకృతి పూజించి మించు నాదర మెసఁగన్. ౨౮

క. అంతరమున నుండిన తీ
ర్థాంతరముల నాడుచున్ మహాత్మ్యం డెనసెం
బ్రాంతమునఁ బండరాపురి
కాంతరముదుదనిధి వొంగి యలువులఁ బాఱన్. ౨౯

శా. మార్గం బెల్లఁ గ్రమించి భైరవుని సన్మానించి తత్సమ్మతిన్
భర్గు న్వర్గచతుష్టయప్రదు నదభ్రప్రీతిఁ బూజించి యా
దుర్గన్ నారదు వాణి హ్రీంకృతి నతిస్తోత్రమ్ములం గొల్చి యం
తర్గేహంబునఁ జేరి యారసి విభుం దాత్పర్య మొప్పారఁగన్. ౩౦

క. అష్టాంగప్రణతుం డై
శిష్టాగ్రేసరుఁడు వాగ్విశేషప్రాఢిన్
విష్టపమనీషితాను
ద్రష్టం గొనియాడె విష్టరశ్రవసు నిటుల్. ౩౧

సీ. పూతనాజీవితమ్ము ను బాలతోఁ గూడ
నెలసి క్రోలిన మోవి యిదియకాదె?
శకటాసురుని రూపు చైతన్యమును జెడ
నెగసి తన్నిన పాద మిదియకాదె?
వెసఁ దృణావర్తు నూపిరిఁ గంఠముం గిట్టి
పొదివిన భుజయుగం బిదియకాదె?
గోగోపులభరంబు గోవర్ధనధరంబు
నెత్తిన చిటికెన యిదియకాదె?
పుండరీకు మదికిఁ బూఁబోండ్ల కన్నుల
కెలమి గూర్చు మూర్తి యిదియకాదె?
మమ్ముఁ బోంట్ల మానసమ్ముల తామసం
బెల్లఁ జెఱుచు వెలుతు రిదియకాదె? 3౨

సీ. చంద్రభాగానదీజలకేళి మరగితి
పాలమున్నీటి సంపద మఱచితె?
రాధికచెయ్వుల రారాపులకు లోగి
తిందర పరిచయం బేమి సేసి?
తవధరించితివి భూభువనంబ మే లని
వైకుంఠ మెవ్వరి పాలొనర్చి?
గొల్లల గోడెలఁ గొలిపించుకొనుచుంటి
వమరేంద్రముఖ్యు లేమైరి? చెపుమ!
హాయి గూర్చెడు మృదుల శేషాహిదేహ
తల్ప మే మయ్యె? నిద్దుర తలఁగె నెట్లు?
పుండరీకుఁడు గిరి గీయ భువననాథ!
తెప్పిరిలకుంటి వేమి మంత్రించెనొక్కొ? 33

చ. మతకపుమారి రాధిక యె మందులు పెట్టెనొ? వేరు ద్రొక్కితో?
నుతమతులైన యోగుల మనోవివరంబుల కందరాని నీ

వతిరసవృత్తి గేహ మధిపా! యెడఁబాయవు పౌండరీకసం
స్థిత జనభాగధేయ మది సెల్లును బో యమరత్వ మేటికిన్ ? ౩౪

ఉ. ఎక్కడ నున్న నో జగదధీశ్వర! నీ దయ కెందు దవ్వటం
చొక్కటి లేదుగాన నను నొప్పరికింపకు దుష్టమార్గముల్
ద్రొక్కెదనో? దురాగ్రహముతో దురితంబులఁ బ్రోవుసేతునో?
చిక్కెదనొక్కొ? మాయల కశేషము నీభర మెట్లు సాకెదో? ౩౫

క. అని యిట్లు బహువిధంబుల
ననితరసాధారణుఁడు మహాముని రాధా
వనితాలోలుఁ బొగడి వీ
డ్కొని చనునెడ భైమిఁ జూచి కుతుక మెలర్పన్. ౩౬

శా. గంగామూర్ధజు పావనాంగకము లాకారంబు గల్పించె నా
గంగాకారణపాదపద్ముఁడు నిను న్గాంతుం గటాక్షించె నా
గంగాసంగతి మెచ్చకే యుదధి సౌఖ్యం బందు నీ యందు నా
గంగారానిదె? మాదృశాఘ మురుభోగా! చంద్రభాగానదీ! ౩౭

మ. అని భైమిం గొనియాడి వాఁడు చని మధ్యాధ్వస్థతీర్థాళిఁ గ
న్గొని భక్తిం దలపోయుచు న్మనుఁగుచు న్గొన్నా ళ్లుపాసించుచున్
మునిసమ్మానితచిత్తపద్మసదను న్భామామహాభూషణున్
ఘనతాపాపహు మోక్షదాతఁ గనె ద్రాక్షారామభీమేశ్వరున్. ౩౮

క. గోదావరీమహానది
నా దుష్టవిదూరుఁ డెంచి స్నాన మొనర్చెన్
వేదార్థంబులఁ బొగడె
న్సాదరముగ భీమనాథు హరు దురితహరున్. ౩౯

క. సంతోషంబున నెడనెడ
దంతురితస్వాంతుఁ డగుచుఁ దత్తీర్థా
భ్యంతరసీమల కేగుచు
నంతర్వేది నరసింహు నభ్యర్చించెన్. ౪౦

శా. కృష్ణాసాగరసంగమంబుఁ గని సంకీర్తించుచుం గ్రుంకి శ్రీ
కృష్ణుం గొల్చి తదీయతీరమున నేగెం బున్నెము ల్సేయుచున్
దృష్ణాదూరుఁడు శ్రీగిరీంద్రవిభు నర్థిం గొల్వఁ దచ్ఛృంగమున్
భూష్ణూత్పత్తిహరంబుఁ గన్గొనె మనోంభోజంబు విప్పారఁగన్. ౪౧

క. పాతాళగంగలోపల
స్నాతుం డై పోయి "భూతనాథ! నమస్తే
త్రాతాత్మీయాయ" యటం
చాతురుఁ డై చేరి మల్లికార్జునుఁ దెలచెన్. ౪౨

మ. ధనదాప్తా! భవదీయశృంగము భవధ్వంసంబుఁ గావించుఁ జూ
చినఁ బొమ్మంచు వచించు నాగమము లర్పింపంగ నీ విచ్చు నా
ఘనతం దెల్పఁగ నేరవాయె నభవా! కాంక్షింపఁగారాని కా
మనలా? నీకరుణావిధేయము లదంభా! శ్రీగిరీశప్రభూ! ౪౩

శా. కన్నుల్మాయ జగమ్ము మాయ మన మేకైవల్య మూహించు సం
పన్నం బౌ ద్రుహిణాండ మెల్ల నదె యాభాసింపఁగాఁజేయు నం
చెన్నన్నాని భవన్మహత్త్వమున కే యీ టీక శ్రీశైలమ
ల్లన్నా! నిన్ను వినాగ గల్గు నెవఁ డధ్యక్షుండు సర్వంబునన్? ౪౪

క. అని సన్నుతించి యభిషే
చన మొనరించి భ్రమరాంబ సౌమాంజలులన్
మొనయించి వేఁడుకొని మఱి
వినమితమస్తుఁ డయి కొలిచి వీడ్కొని చనియెన్. ౪౫

చ. అటు చని కృష్ణవేణిఁ గొనియాడుచు మంగళశైలవాసు ను
ద్భటు నరసింహు నవ్విజయవాటిక నెక్కొను హేమదుర్గ సం
కటహరు మల్లికార్జునునిఁ గన్నుల కింపుగఁ గాంచి యెంచుచున్
బటుమతి కాళహస్తివిభు భక్తజనావనలోలుఁ గన్గొనెన్. ౪౬

క. శ్రీకాళహస్తినాథున్
శ్రీకరసద్భక్తిఁ గొలిచి సేవించెను గాం

చీకటికన్ గామాక్షిం
బ్రాకటగుణుఁ దెలచె వరదరాజస్వామిన్. ౪౭

క. మంగళముల నర్పించె సు
సంగతవాగ్విస్తరముల సర్వపతితనూ
రంగతల శాయి శ్రీశ్రీ
రంగేశ్వరు రంగనిన్ నిరంజనమతి నై. ౪౮

ఉ. అంతటఁ బోయి పోయి యనఘాకృతి యాకృతి తీర్థరాజి న
భ్యంతరసీమలం గనుచు నక్కడ న క్కడలిం గనుంగొనెన్
మంతున కెక్కినట్టి కపిమాన్యుల శిల్ప మనల్పమున్ మనః
కాంతము దైత్యదానవనికాయశుభాంతము సేతుశాంతమున్. ౪౯

శా. శ్రీరాము న్వినుతించుచుం గపుల వాసి న్మెచ్చుచుం జేరి యా
క్షీరస్వాంతుఁడు దాన మాడి యుదధిం ధీయుక్తి సేవించి సం
సారారణ్యదవానలుం దరిసెఁ గాంచన్ రామలింగేశ్వరున్
దూరాపాస్తనతార్తివిస్తృతి దయార్ద్రున్ బ్రహ్మహత్యాహరున్.

మ. అభిషేకించి యజించి సంచితమనోహర్షంబుతో నాతఁ డ
య్యిభచర్మాంబరుఁ బ్రస్తుతించి యపురా యెట్లబ్బె నీ భాగ్యమ
స్తభయం బయ్యె హృదంబుజంబు మునినిశ్చాంచల్యచేతశ్శ్రుతా
మఘవాధ్వశ్రమమృగ్యమాణు విభుఁ గన్గొంటి న్నినుం గంటితోన్.

క. జననాథార్చితుఁడవు ప్రా
[illegible] ప్రీతి సాకేపవహె ని
ర్జనా! ధార్మికనుతిభా
జన! నాధివ్యాధికరణసదయసునయనా! ౫౨

క. అని పొగడుచు నై వొంగం
బ్రణామము లొనర్చి వెడలి బహుపుణ్యాకరా
వనిభాగంబులఁ దిరుగుచుఁ
గనుఁగొనియెన్ వేంకటేశుఁ గలికాలవిభున్. ౫౩

ద్వితీయ ప్రకరణము

క. ఆ దేవున కా ధీనిధి
సాదరభక్తిప్రదక్షిణానతిశతపూ
జాదికవరివశ్యల సం
పాదించె నతిప్రసన్నభావస్ఫూర్తిన్.

సీ. వేదంబుల కనేకవాదంబులకు నీవ
కావె లక్ష్యమ వయ్యుఁ గానరావు?
సాగరంబున నాగశాయిత్వమునకన్న
నగసంచరణకేళి నచ్చెనొక్కొ?
మునిమానసాంభోజముల భాగధేయమా?
చెంచుచానల పాలు సేసితి బళి
దేశముల్ లేవె? భక్తి నుతింపరే పరు
లకట యింపాయెనే యహివగోడు?
మమ్ము నొకకంటఁ గనిపెట్టి మనుపు మనుచు
నర్థిఁ బ్రార్థింపఁగలవార మంతెకాని
విభుని చేతలలోఁ గల వెలితిఁ దీర్చు
నంతపని మాతరంబె? సర్వాంతరాత్మ!

సీ. బలిచక్రవర్తి వాకిలి గాచు పనియింకఁ
దీర నెన్నాళ్ళకు దేవదేవ!
బ్రహ్మహత్యాఘంబు బదులని చేసితే?
స్త్రీహత్య లొకటికి రెండుమారు
లసురులఁ గెడపు సల్లాలు గావలెనేమి?
గడుసు పెండ్లామును గట్టుకొంటి
వలరు పురంబు గేహంబు పాడ్వడఁ గొండ
పీడుపట్టులఁ దిరుగాడుచుంటి
వెల్ల సిరు లల్ల సురలకుఁ గొల్లవెట్టి
యెన్నుకొనుఁ డని వారి యిం డ్లెల్లఁ దిరిగ

దీశ్వరత్వంబు సాధించు నిచ్చ యేల?
కానిపాట్లెల్లఁ బడనేల? కనకచేల! ౫౬

శా. ఈశుం డన్నను నీ వటన్నఁ గలదే? యింతేని భేదంబు స
ర్వాశాపాశనిరాసభాసురవశీంద్రామేయచిత్తాబ్జభృం
గా! శస్తం బవు నీకటాక్షకలనం గల్యాణబుద్ధిక్రియా
దేశంబుం గలిగింపుమయ్య కృతి నిర్విఘ్నంబుగా నంచితా! ౫౭

క. తట మెనయరాక సంసృతి
తటినిం బడి మడియు బురువుఁ దాలిచి ప్రోవం
బటుఁ డీ యుర్విఁ "గలా వేం
కటనాయక" యనుచుఁ బొగడెఁగా స్మృతి నిన్నున్. ౫౮

చ. కొలిచెద నంచు మానుకొను క్రూరులఁ జెప్పనఁ గొట్టి కానుకల్
బొలబొల ప్రోవుసేసికొన భోగము మోక్ష మొసంగి ప్రోవ ని
య్యిల నినుఁబోలు వేలు పొకఁ డేనియుఁ గల్గునె? మెచ్చవచ్చు నీ
పిలిచినఁ బల్కు నాదృతి యభీషణ! తిర్పతివేంకటేశ్వరా! ౫౯

ఉ. నీకు మనం బమర్చిన మనీషికి లోపము లేదు సర్వలో
కైకశరణ్యా! నా దోసఁగులెల్ల హరింపుము సెందినాఁడ ని
న్నీ కలికాలదైవతము వీ వని నమ్మి కృతార్థుఁ జేయుచో
నే కెలసంబుఁ జూపెదో? మహేశ్వర! తిర్పతివేంకటేశ్వరా! ౬౦

క. అని కొనియాడుచు నానతు
లనేకము లొనర్చు మాని నాదరదృష్టిం
గని శేషగిరీశుం డి
ట్లను ననుమానంబు లేని యాలాపములన్. ౬౧

శా. వత్సా! త్వత్సముఁ డెందుఁ గల్గునె? భవద్వాంఛార్థసందోహసం
దిత్స న్వేలుపులెల్ల నీ కభిముఖుల్ దివ్యంబు లౌ తీర్థముల్
సత్సంగంబులు నాదరించు చొగి దేశం బెల్ల వీక్షించి ని
ర్మాత్సర్యా! కృతిసిద్ధిఁ బొందెదవు సన్మానం బనూనంబుగన్. ౬౨

క. ఈదేశంబునఁ దిరుగుచు
నే దారి న్మెలఁగు నీదు హృదయ మెనయు మీ
వాదరమున నా విధి నా
యాదేశం బగుట లేద యఘ మమలాత్మా! ౬౩

గీ. అనుచు నేమేమొ బహురహస్యములఁ దెలిపి
సరసముగ వేంకటేశ్వరస్వామి వనుపఁ
బ్రణతుఁడై మునివరుఁడు స్తోత్రము లొనర్చి
వీడుకొనిపోయి తిరిగె నా విషయమెల్ల. ౬౪

వ. అను సూక్తుల నాసక్తిఁ గొనియాడి యామీఁది వృత్తాంతం బడుగుట
యును. ౬౫

గీ. చెన్నకేశవదేవ! వాంఛితవితరణ
చణసమగ్రానుభావ! త్వచ్చరణకమల
మహిసమర్పిత మైన యామావికఁ గృతిఁ
బ్రచిత మైనది రెండవు ప్రకరణ మిది. ౬౬

గీ. తాడేపలి వేంకటప్పసత్కవితనుజుఁడ
సన్నుతచరిత్ర హనుమాంబ కన్నతల్లి
నన్ను రాఘవనారాయణ యని పిల్తు
రాలు శ్రీదేవి నినుఁ గొల్వ నమరితి మిటు. ౬౭

క. వెలలేని పుష్పరస మా
గలముం దెగఁద్రాఁగి స్మారకల్యాణంబుం
జెలరేఁగి పాడు భృంగా
వలుల కెలసమునకు నుత్సవంబు నెనయుచున్. ౧౮

మ. కమనీయక్రముకాటవిం గడచి ద్రాక్షాకుంజపుంజం బప
శ్రమతన్ లోఁగొనఁ బోయిపోయి మధుమాసశ్రీమహాంతఃపుర
క్రమసశ్రీకము సంస్కృతంబు స్మరదుర్గస్థాన మంతర్వణం
బమరప్రార్థ్యముఁ జేరి యాచితికి యోగ్యం బౌ నటు ల్నిల్చినన్.

క. రసభావాధ్వవిహారణ
ప్రసితులు కవివరులు వచ్చి వర్ణించిరి త
ద్వసతిద్యుతి నుత్ప్రేక్షా
ప్రసంగభంగీప్రవీణభావస్ఫూర్తిన్. ౨౦

సీ. విభజించి యిచ్చిరో? వేల్పులు చిరపుణ్య
మును మెచ్చి దీని స్వర్భువనమందు
నన్నను గ్రేడించి యంగజన్ముఁడు దీని
రచియించి పెట్టెనో? రతి మతమున
ముక్కంటి కంటికుమ్మ్మన కోడు మరున కం
బిక దుర్గ మిందు నిర్మించెనొక్కొ?
రత్నగర్భాత్వంబుఁ బ్రకటించెనో? యిల
శుభ్రరత్నాకరాసూయచేత
నవుర! పూఁదోట లెఱుఁగమో? యవసథంబు
లల్ల మయవిశ్వకర్మాదు లాత్మశిల్ప
వైభవంబునఁ గూర్పఁ బూర్వకవివరులు
గ్రంథములఁ దెల్ప వినమొ? యీ కలిమి వేఱు. ౨౧

చ. అమరులకొల్వులోఁ గలదె? హాయి యటన్నది చాలుఁ జాలు సిం
ధుమథనసంగృహీతసుమనోమణిధేనుగజాశ్వకల్పకేం

దుముఖపదార్థసంస్తుతులు నొక్కి వచింతుము సాల విచ్చటన్
నిమిషసుఖానుభూతి కల నిర్జరనాథు శతాశ్వమేధముల్. ౨౨

చ. స్ఫటికమణీమయావని నభఃప్రతిబింబితచంద్రతారకా
స్ఫుటరుచి వల్లరీద్రుమసముత్కరపల్లవపుష్పగుచ్ఛసం
ఘటితమరీచి వైద్యుతసుఖద్యుతిసారవిధూమదీపికా
పటుకమనీయకాంతి యభవప్రభవస్ఫురణంబు గొల్పెడున్. ౨౩

మ. కలవే? పుట్టినచోట గౌరవము లే కల్యాణికిన్ రాకపో
కలు లేకుండిన నత్తయిల్లు సుఖమ న్నాథార్థ మూహించెనో?
యిల నా యిల్లని లేదుగా భుజగశాయీ! యంచుఁ బోర్వెట్ట శ్రీ
లలనార్థంబు సృజించెనో విభుఁడు లీలం గ్రొత్త వైకుంఠమున్. ౨౪

మ. అతిలోకం బవు మంటపం బదె సుధర్మాస్థానము న్మీఱు నే
ప్రతిభాశాలు రలంకరించిరొ? మణిప్రాలంబమాలావితా
నతటిత్తోరణరాజిరమ్యముగ నెన్న న్వైజయంతంబు సం
తతసౌభాగ్యము నొంద నూడిగము నాస్థం జేర రాకుండునే? ౨౫

గీ. లలితరస "కవిమాయావిలాసక" మని
ద్వారమునఁ గూర్చిరి మణీమయాక్షరములు
లక్ష్య మిటఁ గవిమాయావిలాస మొక్కొ?
ప్రకట "మాయావిలాసక" మొకొ? తెలియదు. ౨౬

గీ. అందు నందంబు చందంబు నందిన ట్ల
మర్చియున్నవి పీఠము ల్మణిమయములు
నడుమ నున్నది రత్నాసనం బొకండు
శిల్ప మది సూచి యజుఁ డభ్యసించుఁగాక. ౨౭

క. ఆ మంటపంబుచుట్టున్
శ్రీమందిరములు కలావిశేషసదస్సుల్
హైమాక్షరాంకితమ్ములు
బ్రౌము సుమామోదమేదురము లై సుఖముల్. ౨౮

శా. గాంధర్వాభినయప్రవీణమతు లౌ గాణిక్యమాణిక్యముల్
మంథానాచలనూతనోపచితరంభాముఖ్యదివ్యాంగనా
గంధాఘ్రాణచణానుభావ మొలయం గై సేసి యిచ్చోట సం
బంధు ల్సిద్ధులుగాఁ బ్రకాసిలెడు నిర్మాణం బనూనంబుగన్. ౨౯

గీ. ఏమి దోహదకలనలో? యెఱుఁగరావు
పూర్తిగాఁ బూచె సర్వర్తుపుష్పజాతు
లాగ్ర మాస్కంధ మెప్పుడు నలరుగముల
నలరుచున్నవి యాగమము లఖిలములు. ౩౦

మ. మతి రంజిల్లఁగ నిట్టిచోటఁ గవుల న్మానింపఁగాఁ జెల్లుఁ బో
ప్రతిభాంకూరము లల్ల నిప్పుడె సహస్రగ్రంథము ల్గావె? యు
ద్ధతిఁ బర్వెత్తు మనస్తురంగమము నూదఁ బట్టఁ బగ్గాలు లే
వతిభావంబులు నాయకుండు రసికుం డే నేని మా భాగ్యముల్. ౩౧

మ. అదె సౌరాంగనలో? ఫణీంద్రవరకన్యారత్నసంఘంబులో?
మదమత్తేభవిలాసయానముల సంభావించి రుల్లోకసం
పద మీఱం గుసుమాపచాయవిధి తద్భావక్రియావ్యాగ్రమన్
మదియున్ వీనులు గన్నులుం దనియ సంధానించి యం చున్నెడన్.

పుష్పాపచయము

వ. చెలీ! యీ చెంగలువ లెంత హంగుగ నున్నవే? యనంగుని మచ్చు మందుబరిణె లనవచ్చు. ఈ యొడ్డున నుండి మెల్లగా నందికొనుము. గౌరీ! పాటలులపై నెంతవలపే? నీకు. భావముతోఁ గూడ దేవి ననుకరించుచుంటివి. శ్రీమతీ! శ్రీమంతుల నెమకికొనుచు నెంత దూర మరిగెదవు? జాత్యభిమాన మున్న నీ జాతులఁ గొనరాదా? విశోకా! యశోకములచాలున సంచరింపుదము. సరసా! యది మారుని సృష్టి కగు రాగరసప్రవాహము. అగాధము. సుమచాపు నారులు కేఁగెనా? తారుమారు సేయకుండవు. భీరూ! నారులము కామా? మనము మాత్రము. ధీరుల నవి నిజముగ జంకింపనేరవు.

వారుణా! యొడినిండ నగ్నిశిఖల నించుకొనెద వేమి? చాలు. చల్లని యీ మల్లెపొదలలో విహరింపుము. కమలగంధీ! సొంపైన యీ చంపకములు మఱి యిన్ని సంపాదింపుము. పైఁబడు నిమ్మధుపాళి నొక్క యంతయుఁ దగ్గెపోఁ గలదు. సహాసా! యీ సహకారముల కమ్ముకొనకు మనె కమ్మని శుకమ్ముల వచనమ్ముల శైలికి లంచ మిచ్చుచు దానిమ్మలు జనమ్ముల మనమ్ము లాచికొనుచున్నవి. ప్రమదా! స్ఫాటికశిలాతలమ్ము చేఁసాచి వెదకెద వేమి? ప్రతిబింబించిన యుపకుసుమంబు లివి. భామినీ! యల పలాశిగణము దరియకుము. నాసఁబడగు నీ పొగడల నలముకొనుము. పల్లవపాణీ! మరువము మాచి దమనము సంగ్రహించితివా? యీ వట్టివేరుల చేరువఁ దారామటలతోనే సరియా? పన్నగవేణీ? పున్నాగముల సంగ్రహింపుము. రాగవతీ! చేతిలోఁ జిక్కిన పున్నాగము లెందుఁ బోఁ గలవు? సఖులారా! యీసూనములు చాలు. పదుఁడు. సమయ మతిక్రమించు చున్న దనుచు నన్నెలఁతలు లతలనుండి ప్రసవమ్ములఁ దెచ్చి నచ్చోయిదమునకు విడలేక వెంటనంటిన తుమ్మెదపిల్లల యల్లరు లనఁదగు కడగంటిచూపుల యొయారములఁ గడలంట నెఱపుచు క్షణములో నల మంటపముచుట్టుం జేరిరి. తత్కాలమునకు నుగ్రుకంటఁ బడని మదనుఁడో? చెట్లపాలు గాని మాధవుఁడో? యంకము డాచిన శశాంకుఁడో? నా నొక్కపురుషోత్తముఁ డందలి రత్నాసనమ్ము నలంకరించెను. వానియంగసౌష్ఠవమున కనంగుఁడు సిగ్గువడి యొడలు విడచి నాము సేయుచున్నాఁడేమొ? పసివాఁ డా జయంతుఁడు కుబేరుని కొడుకు నలకూబరుం డందురు. వాని వలచిన రంభం గింభ యన వలదా? నారాయణుఁడు కదా మాధవుఁడు? పోల్పరానివాఁడే యీ భూమికలో నీమాధవుఁడు. తేజము మున్ను విమాయుఁ వేషము వేసం బిప్పుడు మాయావి యనియుఁ జెప్పుచునే యున్నవి. సాముద్రిక శాస్త్రమున నుత్తమపురుషాకృతివర్ణనంబు చదివినవారికి నది చదువానివారికి కవివర్ణన లెక్కవు. ఆకృతియం జే గుణము

లుండును. స్వభావము లవు భావములు రసికుల యూహాల కెఱుఁగ
రానివా? చతురలంకారము లతనిఁ జెంది చతురాలంకారము లయ్యె.
మనమున నుదారత లేనివాని కర్థ మందలి యాధిక్య మెట్లును
దోఁపద. అట్టివారికొఱకా? కవుల ప్రయాసము. గాయకుల తేట
గీతులతో నాటవెలఁదుల సయ్యాటలు సాగ నాశుకవితలతోఁ గవు
లాస్థాన మాక్రమించిరి. వీణలకు వేణువులు సవర్ణములే కదా.
మృద్వంగుల యొయ్యారపు నడల కనుగుణము లయ్యె మృదంగము
లెట్లయ్యెనో? శాబ్దికుల నడుగవలయును. "కామకలాశాల" యని
యచ్చో టా యుత్సవంబునం బేర్కొనం బడియె. నప్పుడు—— 33

శా. సుస్నాతం బవు మేనఁ బూత లోలయుక్ శోభిల్లు హావంబు భా
వస్నిగ్ధం బయి లోకమాచికొన దివ్యక్షౌమముం దాల్చి సా
ధస్ప్రాంతమునుండి యొక్కకోమ చంద్రజ్యోత్స్న నా వచ్చె నా
స్థాస్నుద్యోతతటిల్లతావిభవసందర్భస్ఫురన్మూర్తి యై. 3౪

గీ. క్రమధూపిత మై కుంచెగట్టి నట్టు
లవటుభాగంబునం బన్ని యారవిడిచి
నట్టి కైశ్యమ్ము చామరాయతవిభూతిఁ
బ్రచ్చి పంచాశుగానలు రవులఁజేయ. 3౫

క. పూజాపరికరములు దా
సీజనములు గొనుచురా విశేషవిభూతిన్
స్త్రీజాతిరత్న మది వి
భ్రాజితవిభవుఁ డవు విభుని పరిసరమందున్. 3౬

గీ. చేరి యింద్రుఁ బులోమజచెలువు మెఱయ
నాదరించెఁ గవీంద్రకావ్యప్రసక్తి
నట్లు తిలకించె గణికాజనాభినయము
నందు గాయకసంగీత మాలకించె. 3౭

గీ. అంత నొక్క పురోహితుం డచటఁ జేరి
సంతసంబునఁ బలికె నా శ్యామతోడఁ

దరుణి! యాలస్య మేల? యుత్సవ మొనర్ప
నభిమతంబుగ సంకల్ప మాచరింపు. ౩౮

మ ద నా ర్చ న ము

చ. నయనము లంగజన్మునకు నాతిరో! వీరు "మధుశ్చ మాధవ
శ్చ"యని వచించె నా శ్రుతి యసంశయవృత్తి ద్విధాత్ము లౌట మా
లయపవనుండు రాతిరి కలానిధి సాయుధశక్తివాహన
ప్రియపరివారవారముగ వీరలు పూజ్యులు మీనలోచనా! ౩౯

గీ. అదె యమర్చితి వేదికాభ్యంతరమున
మంటపములు యథాస్థానమానితముగ
వీరిఁ బూజింప మెచ్చుఁ బూవిలుతుఁ డతివ!
యంగసంస్తుతియుఁ బరార్థ మగుటవలన. ౪౦

ఆ. అనుచు విప్రవర్యుఁ డా యా విధానంబు
లాచరింపఁ జేసె నతివచేతఁ
గవివరేణ్యు లచటి కార్యక్రమం బెల్ల
సన్నుతించి రోలి సంగ్రహించి. ౪౧

చ. లలితము లైన పూవుల "గలానిధయే క్షణదాయుతాయ" యం
చలికులవేణి పూజనము లాదృతిఁ జల్పుచునున్న దివ్యోడుల్
గలుషము లెల్లఁ బాచి జనకాంక్షితదర్శనుఁ డైన యీ సుధా
విలసితమూర్తి దాల్చు నుడువిస్తృతితో నదసీయభవ్యముల్. ౪౨

ఉ. ఇందుధరుండు నెత్తిపయి కెత్తిన గౌరవ మెక్కుడైన గో
విందుని బాంధవంబు ననవిల్తుని మాతులుఁ డౌట గూర్చె నీ
ముందరఁ బూజసేయఁదగు పున్నెము బున్నమచందమామ కా
నందకరత్వ మన్న జననంబునఁ గొన్ని విశేష మారయన్. ౪౩

క. వెన్నెలకు నిశకుఁ దారల
కన్నియతిం బూజసేసి యలికచ నెలలో

నున్న కురగంబున కని
సన్నుతదూర్వాంకురం బొసంగెం బ్రీతిన్. ౪౪

ఉ. స్వాగతమేకదా? మలయశైలసమాగత! బంధురత్న! పా
ష్పాగరుగంధబంధుర! మహాబల! యింకిటఁ గట్టివేయుమా
ద్రాఘుపయానసాలసకురంగతురంగము నంచు నెంచు చ
భాగ్యతు నట్టు లప్పవను నంగన గొల్చె ననంగుపాల్తితోన్. ౪౫

సీ. పుష్పాంజలి ఘటింతుఁ బుష్పేషుచాపమా!
యళిపాళిగుణమ! మద్యమదె గొనుము
దానిమ్మగింజ లిందు మనంగవాహమా!
పైకమ్మ! యివె మాపసిచిగురులు
మానసం బొసఁగెద మకరాంకు మీనమా!
సుమజాలమా! శిరసున ధరింతు
నాత్మార్పణప్రౌఢి సర్పింతు నామనీ!
రతిదేవి! నీకు నారతు లమరుతు
ననుచుఁ గాముని బలగమ్ము నంబుజాక్షి
సఖులతోఁ గూడి పూజించి సంస్తవించె
వరుసతో నౌర తంత్ర మెంత రమణీయ
తర? మొలసెఁ బొమ్ము కంతుసంతర్పణమ్ము. ౪౬

క. ఇవ్విధము నుత్సవమ్మున
మవ్వము చిత్తమ్ము దివ్వ మహితలలిత యై
యవ్వనిత యానతిచ్చెం
బువ్వము బంతు లొనగూర్పఁ బూఁబోఁడులకున్. ౪౭

మ. చెలువొప్పం గొమ "ఓం నమో భగవతే శ్రీకామదేవాయ" యం
చల రత్నాసనసన్నివిష్టు విభుఁ గామాభిన్నతాభావనం
గొలువంజొచ్చె నయారె యారచితవాగ్గుంభంబుతోఁ బూలదో
యిలిఁ దత్పాదసరోజయుగ్మము ఘుమాయింప న్సమర్పించుచున్. ౪౮

సీ. ద్రావణబాణమంత్రప్రసాధిత మార్య!
యరవింద మొసఁగెద నాదరింపు
సందీపనాస్త్రబీజన్యాసకలిత మ
శోక మిచ్చెద దేవ! స్వీకరింపు
సంమోహనశరానుషంగరుచిర మైన
చూత మర్పింతు సంస్తుత! వహింపు
సంతాపనేష్వస్త్రసమభిమంత్రిత మీశ!
నవమాలికం గూర్తు నవధరింపు
మిదె వశీకరణాస్త్రసమీహితం బ
నఘ! కైకొనుమయ్య నీలోత్పలంబు
పంచసుమబాణ! పాలింపు భార మూని
మము సమానులలో ననుత్తములఁ జేసి. ౭౯

గీ. అని యనేకవిధాల మంత్రార్థ మెల్లఁ
దంత్రముగఁ జేసి పూజించెఁ దలిరుఁబోఁడి
భావనాద్వైతసిద్ధితోఁ బతికిఁ గుసుమ
సాయకున కభేదాధ్యవసాయ మమర. ౮౦

గీ. శాస్త్రమున నున్న మాదిరి జరుపఁగలరె?
కీర వాక్యవిశేషంబు తేటపడియెఁ
బురుషుపై మాట యేనాఁడుఁ బూవుఁబోఁడి
యక్షరాతీతుఁ గానీయ దాత్మవిభుని. ౮౧

గీ. తెలుపఁ డీయుము కవిమాయ! తాళఁజాల
నన్ను కొప్పకు మాయావి! నమ్మఁజాల
ననుచు ననుచు చెలు ల్సీర నతఁడు నదియు
నామభేదమ్ము లను జెప్పి రేమహామున. ౮౨

గీ. అమ్మహిత మ్మహ స్మారమహామహామునఁ
జేసి కీర మొక్కఁడు సన్న్యసింపఁ దొడఁగె

నాలకింతుము గాక స్మరానుశాస్త్రి
ననుచుఁ గవు లూరకున్న నిట్లనియెఁ జిలుక. ౫౩

మ. జనులారా! వినుఁ డాదరం బెసఁగ నస్మత్స్వామియాజ్ఞాపనం
బనుకూలత్వము మేలు దంపతుల కత్యాజ్యంబు మద్యంబు వో
యిన భోగార్హవయోవిలాసములు రానేరావు రమ్మన్నఁ బో
లినకార్యంబులఁ జక్కఁబెట్టుకొనవల్దే? దీప మున్నంతలోన్. ౫౪

గీ. ఏల యభిమానపంకంబు? లెడపడకుఁడు
స్త్రీపురుషులార! పగలు త్యజింపవలయు
నర్థకామములే పురుషార్థములన
ధర్మ మనఁగఁ దన్నిర్వాహదశయ చుండి. ౫౫

రసశాబల్యము

ఉ. ఈ రహిఁ జిల్క పల్కునెడ నియ్యల శాశ్వతమే? యటంచు సం
సార మసార మంచు వచన ల్మొర సెం దగ మర్దలంబునం
దారమణీయయోగుని మనోంబుజ మల్లలనాడె నింతలోఁ
జారువిలోచనార్పితవిశాలబహూకృతు లిచ్చు మెచ్చుచున్. ౫౬

గీ. సాగిపోఁజొచ్చి రల్ల వేశ్యలు నటు లటు
లెల్ల మేళంబులుం బోయె నేగిరి కవు
లాదరంబున నొసఁగు గద్యాణశతము
నందుకొనక మార్దంగికుఁ డనియె నిట్లు. ౫౭

గీ. పద్మలోచన! ధనముతో బాంధవంబు
నిలువఁబోవదు పరిచయనియతిఁ గోరి
మీదరిం జేరితిని నన్ను మెచ్చితేని
నాదరంబున స్వీయుఁగా నరసికొనుఁడు. ౫౮

క. వైదేశికుండ రసికస
మాదరమున మెలఁగుదున్ లతాంగీ! విద్యా

ప్రాదుర్భావముకొఱకే
నాదేశిను నెమకుచుంటి నలినదలాక్షీ! ౫౯

ఉ. వచ్చుచుఁ బోవుచుండెదను వారిజలోచన! భృత్యవృత్తితో
నిచ్చకు వచ్చినట్టులు వహించెదఁ గార్యముభార మెల్ల న
న్మెచ్చిన భోజనం బిడుట మేలు మహార్థము లేల? వీడుకో
లిచ్చినఁ బోయివచ్చెదన యిప్పటికి న్సుఖముండు ముగ్ధలీ! ౬౦

క. నీనాథుమనసు వడయుట
నూ నా పరమార్థ మెల్ల సుదతీ! యనుచున్
బోనేపోయెను దగ వాఁ
డానాఁటికి గోమ సుఖంబున నా రే గడపెన్. ౬౧

గీ. అంక మంగంబుఁ జరితంబు నలముకొనఁగఁ
బ్రీతి నెనసిన ద్విజరాజు వెల్లనయ్యె
సత్పథంబున విచరించు జతన మూది
యిల నితోదయుఁడయ్యెఁ బ్రయాతనుండు. ౬౨

గీ. తమము విరియింప లోకబాంధవుఁడు దోఁప
ధనమదాంధులు జారులు దస్కరులును
గాని జగమెల్ల నొగి మేలు కాంచె
విభవ మాసించువా ర్దివాభీతులైరి. ౬౩

శా. సన్యాసిం గృహిఁ జేయు నాగృహి వెస న్సన్యాసిఁ గాఁ జేయుఁ గా
వ్యన్యాయమ్మునఁ గాలకర్మము లిఁ కే వా రేమి సేయంగలా
రన్యాగోచరనై భవంబున విధుం డా రీతి భాసిల్లి యా
మిన్యంతంబున హంసమూర్తి దఱుమన్ బెగ్గిల్లి పోఁబాఱెడున్. ౬౪

గీ. అంత వైభవ మెనసిన యబ్జుఁ డొదుఁగ
నపుడు పొడసూపి ఖద్యోతుఁ డతిశయించె
భువిఁ గనమొ ముందు వచ్చిన చెవులకన్న
వెనుక వచ్చిన కొమ్ములు పెద్దచేసెను.

మ. శ్రుతియుక్తి న్ననుఁ జెందియున్న వెలుఁగుల్ శోధించి మోదింపుఁ డం
చతిలోకం బవు నాత్మరూపమున విద్యాబోధముం జేయు త్వి
ట్పతి మాయించు నుపాయము ల్పెడ విధిం బల్మారు నిందించుచున్
సితభానుం డురియాడు చిత్తమున గాసిల్లెం గడుం బేద యై. ౬౬

గీ. చాలి జలజములకుఁ దెల్వి సంతరించి
యడరు నజ్ఞానతిమిరంబు నపహరించి
మింట మంటను దన తేజు మేల్మి నెఱయ
భానుఁ డెనసె జీవన్ముక్తు వై భవంబు. ౬౭

గీ. చెన్నకేశవదేవ! వాంఛితవితరణ
చణసమగ్రానుభావ! త్వచ్చరణకమల
మహి సమర్పిత మైన యామావిశఁ గృతి
ప్రచిత మైనది మూడవు ప్రకరణ మిది. ౬౮

గీ. తాడెపలి వేంకటప్పసత్కవితనుజుఁడ
సన్నుతచరిత్ర హనుమాంబ కన్నతల్లి
నన్ను రాఘవనారాయణ యని పిల్తు
రాలు శ్రీదేవి నినుఁ గొల్వ నమరితి మిటు. ౬౯

శ్రీ శివాయ గురవే నమః

యామావిక

చతుర్థ ప్రకరణము

శా. ఆజ్ఞాచక్రము నేలు ప్రాభవముతో నాశాపశువ్రాతముల్
విజ్ఞానాగ్నికి హవ్యముల్ సలిపి సంవిద్యజ్ఞనిర్వాహకుం
డై జ్ఞేయాత్మత మించు సాధకుని విద్య న్సత్యసంకల్పు స
ర్వజ్ఞుం జేసి కృతార్థుఁ జేయు గురు నిర్వర్ణింతు నీశానునిన్.

* * *

క. శ్రీవివశ! చెన్నకేశవ
దేవేశ! స్వసన్నివేశదేశాధీశా!
భావయితృభవ్యదృక్సం
భావితవిశ్వేశ! విశ్వపరపరమేశా!

వ. ఆకర్ణింపు మీ యగాధగాథావాహిని నా మహితుఁ డస్మదాదులకు బోధించిన వచనము. ఒక్కనాఁ డొక్క రమ్యహర్మ్యాగ్రంబునఁ జెవులు దోరలువాఱ సదస్యులాభిముఖ్యంబున విన నొకగృహస్థు నాస్థానంబున బోధకునుం డొకొండు సంగీతసాహిత్యంబు లేకరసం బొనరించి తత్పారవశ్యంబునం దన భక్త్యావేశం బొరులకుఁ బంచియిచ్చుచు భగవత్కథాసంలాపంబునఁ గాలక్షేపం బొనరించుచుండె. తదర్థంబు సంగ్రహించి వివరించెద — — ఆర్యులారా! పురాణములకు హరికథలకు వేడుకపడివచ్చువార లనేకులు. సారగ్రహణతత్పరులు కొందఱు మాత్రమే. పౌరాణికు వేసమునకు సంతసించువారు, శ్రోతలయన్యోన్య సంగతికి మెచ్చువారు, పాత్రము సంపుటము నింపుఁ బొగడువారు, దానికిఁ గట్టిన దారము మేల్మికిఁ జొక్కువారు, సత్ఫవాదములఁ గొని

యాత్మాభీప్సితము సాధింపనెంచువారు, సంగీతము తలత్రిప్పుడు నాదరించువారు, సాహిత్యము రసాభాసము మే లనువారు నింక ననేకులనేకవిధముల వార లై యుందురు. ఇవి యన్నియు శ్రవణప్రయోజనములు కావు. శిక్ష చెప్పిన విధమ్మున నుత్తముల చరితములలోని మంచిపనులు మన మాచరింప నెంచవలయును. వార లొనరించిన కార్యములలో నస్మదాదుల బుద్ధులకు గోచరము గాని కారణము గల ధర్మవిరుద్ధముగ నాభాసించు వాని మన మాచరింపరాదు. వాని నిందించు నంతటివారము కాము. కాన నీతత్త్వంబు మనమున నిడి యాదరంబున నా వినుచు మాహాత్మ్యములు విని సారగ్రాహు లయ్యెదరు గాక యని ప్రార్థించుచుఁ బ్రకృత మనుసరించెద. సావధానుల రగుఁడు. ౨

హరికథోపక్రమము

శా. ఆశీతాంశుఖరాంశుతారము నమర్త్యగ్రావమాత్సర్యసం
వేశాసీశత నాక్రమించిన మహావింధ్యాద్రి లేశంబు ని
శ్శేశత్వం బెనయించి యీశుదయ వార్ధిగ్రామపానక్రియా
భ్యాశోదంచితకీర్తిపూర్తి యగు మాన్యాగ్రేసరుం డొక్కఁడేఁ. 3

మహాస్రగ్ధర. ఘనశక్తిప్రాణితాశాగణవిహితవిభాగల్లఁ గొల్లాపురీల
క్ష్మిని వేదాన్తప్రసిద్ధాఖిలవచనలసత్కీర్తిఁ గీర్తించి యాదే
వినియుక్తిన్ వ్యామలభ్యావిరలకుచకచ ల్భిల్లపల్లీపురంధ్రు
ల్గొనియాడ న్భార్యతోడం గొనకొని చనియెన్ గోధ్వజు న్దేవుఁ గొల్వన్

శా. ఆగోరాజతురంగగామిఁ గని నిత్యాసందుఁ డా మాని స
ర్వాగోధ్వంసక! నీ ప్రభావ మసదే? యం చాత్మలో నెంచి య
ర్వాగానద్ధదిగంతరాళతపనప్రాంశూస్రసంతాపసం
యోగం బప్పటి మార్గ మాఁగఁగ ననున్ యోషిల్లలామంబుతోన్.

ఉ. ఆగమనాధ్యమానచరితామృతరమ్యము తుంగభద్ర నా
సాగరురాణివాస మిది చానరో! రాజతనూజవుం దప

క్రీడసేయ వచ్చు నిను జేర సమీరకుమారుఁ బంచె నూ
స్త్యాగమనోపతాప మెసయం దోడితె మ్మని సంభ్రమమ్ముతోన్.

వ. అని యత్త్వోలాసవతి హావవిశేషంబు సంభావించుభావస్ఫూరితో భక్తి మార్తిభాగించినట్లు సానుచరుండై సమీపించి యయ్యాపగాపురోగమ ముద్దేశించి. ౭

క. శార్మ్మ లిరుమూఁడు వెరసిన
ధర్మేతర మా జనంబు దగఁ జిత్త మనం
తోర్మ్మలతోడ నిజేశ్వరు
కూర్మి సమర్థింతు వీ వకూపారసతీ! ౮

ఉ. చిన్నని తుంపురు ల్వొరయ శీతల మై తరుషండమంద మై
క్రొన్నన తావు లూది గిరికొన్న సమీరము చేత బాహ్యముల్
బన్నము లెల్లఁ బాపె దటు భవ్యకటాక్షపరంపరాప్తి నా
పన్నుల యాంతరంగికవిపత్తతి మాన్చెద వబ్ధిభావినీ! ౯

క. అని సన్నుతించి యాతం
డనువ్రతయు శిష్యులును యథాగమముగ నా
మనికిఁ గృతకృత్యు లయి నె
మ్మనము లలర నచటు వాసి మానితవృత్తిన్. ౧౦

మ. చని శూలాయుధహస్తు దేవమణి నుత్సాహంబునం బూజ సే
సి నితాంతోజ్జ్వలభక్తి స్వామికుధరోత్సేధంబుఁ బ్రాపించి క
న్గొని రందు న్శిఖివాహు నిర్మితనతైనోదాహు రక్షోంగనా
స్తనపత్రాంకురహారిభూరిశరభాస్వద్బాహుసాహాయ్యవహున్. ౧౧

సీ. పుట్టినప్పుడ భూరిపుణ్యోదయ మ్మయ్యె
శరవణమ్మున కుపాస్యత నెనయుటఁ
దల యెత్తినప్పుడ తల యెత్తె సురల చే
తోవృత్తి నరుల గెల్తు మను వీఁక
పారాడినప్పుడ పౌరందరేందిర
నునుమేన మొలకజవ్వనము పూనె

నిలిచినప్పుడ నిల్వనీరయ్యెఁ దారకా
ద్యమరారిఘనహృదయాశ్మపాళి
పురుడు తీరనినాఁడ యభ్యుదయ మొనసి
పురుడు లే దన నీవు సంపూర్ణశక్తి
దైవతసపత్ననగరుల దండు విడిసి
నపుడ భువనము లలరె మహానుభావ! ౧౨

ం. నిహతారిప్రచయప్రసక్తి ఘన యా నీ శక్తి నీ వాహనం
బహిలోకాసుహృదగ్రగణ్య మిఁక నీ యర్ధాంగ మింద్రారిల
క్ష్మ్యహితాపాదక మిట్టి నీ దయ నిరీక్ష్యం బన్న వేయేల? నో
బహులాపత్యమ! భుక్తిముక్తిదుఁ డిలం ద్వద్భిన్నుఁ డెం దుండునే?

ం. అని యద్దేవు నుతించి తత్ప్రకృతమర్యాదాప్తిఁ గూర్చుండి య
మ్మని తత్ర్యమునీంద్రలోకమున కామోదంబు సంధిల్ల నా
తని వాగ్ధోరణి యంతయు న్విని యనేక ధన్యత్వముం జెందె మ
జ్జని త్వన్నిర్మిత మీ పురాణము వినన్ స్కందా! మహానందదా!

. క్రౌంచదారణ! నీ యీ పురాణమందు
క్షేత్రమూర్తిప్రభావముల్ కేవలములు
తీర్థమహిమలు వినఁబడెఁ దీపు వుట్ట
నింక నీ మాటి మే ల్గన్న యిక్కఁ జెపుమ. ౧౫

స. అనుడుం గాశిక మెచ్చి శ్రీశిఖరి మాహాత్మ్యంబుఁ గీర్తించి మే
ల్కొని సేతుస్థల ముగ్గడించి మది నాలోచించి యీ యర్థమున్
విన నాకుం గుతుకంబు గల్గె జనకు న్విశ్వేశు సాంబుం గనన్
జన రండీ యని వారిఁ దోడుకొని భాస్వద్వాహనారూఢు డై. ౧౬

. మార్గము గ్రమించి కాంచి నమస్కరించి
మించు నేడ్కఁ నధిష్ఠించె మృడతనూజుఁ
డాశ్రితైనోపహారనిత్యవ్రతంబు
రజతభూభృదధిత్యకాగ్రస్థలంబు. ౧౭

ఉ. ఆ రమణీయ యచ్చటఁ దనంతన మెల్లన లేచి తత్ప్రతీ
హారము దాఁటి పేరురము హారముల న్నవరించి మంచి చో
క్కారము మీఱు నచ్చటి నగర్యధివీధుల సౌధసత్ప్రతీ
వారము నమ్రమై కొలువ వంచిన ముందలతోన వోవుచున్. ౨౯

చ. కలితఫలప్రసూననవకల్పక శాఖిమనోహరంబు మం
జులతరగోపురాంతరవిశోభితహర్మ్య మొకండు గాంచి య
ప్పొలఁతి కడంగి ద్వాస్థజనపూజిత యై యిరుమూఁడు నొండు క
క్ష్యలు నొగి దాఁటి యచ్చటి గవాక్షమునం జెవి యొగ్గి యొత్తి లెన్.

క. ఆలోపలఁ బవళించె వి
శాలమసృణసోపధానశయ్యాస్థలి నా
నీలమృదుదేహుఁ డొకఁ డా
భీలచతుర్భుజుఁడు వినతబృందారకుఁ డై. ౩౧

ఉ. ఆనతదేహుఁ డొచుఁ జతురాననుఁ డా మహనీయుమోమునం
దా నిజదృష్టిఁ జొన్పి వినుతంబుగ నిట్లని విన్నవించె దే
వా! నమదార్తిసంచయహరా! యవధారు విదారితాఘుఁ డా
మానివరుం డొకొండు నిను మానసమం దిడి సంతపించెడిన్. ౩౨

ఆ. పుండరీకనయన! పుండరీకుం డను
పేరివాఁడు నిన్ను కోరినాఁడు
గేరినాఁడు కామచారివృత్తము లెల్ల
మీఱినాఁడు నియమి మితుల వాఁడు. ౩౩

సీ. కన్నాభిమి లోనుండి కలఁచెడు కామాది
విమతవర్గము మున్నె వినత మయ్యె
వైరాగ్యముఖసహకారివర్గముతోడఁ
దివిరి వివేకం బుదీర్ణ మయ్యె
నలసచిత్తులపాలి యమదూత యవు కర్మ
విధి వాని సేవతో వివశ మయ్యె

జీవనాథుఁడు వంప తీవితో నరిగిన
రంభ నిరర్థకారంభ యయ్యెఁ
గలుష మణు వయ్యెఁ బున్నెంబు గనె మహత్త్వ
మతఁడె గురు వయ్యె లఘు వయ్యె నఖిలజగతి
కలితయోగప్రసక్తిఁ బ్రకామత గను
వశికి నీశత యిడుట నీ వశమ యింక. ౩౪

క. ఆతని తపమున కినుఁడు ని
రాతపుఁ డగుచుండ జగము సాతప మయ్యెన్
నాతరము మిగిలె నింతకు
నీతలఁపునఁ బెట్టి యెట్టి నేరిఁ జూచెదవో? ౩౫

మ. అనుచుండన్ దరహాసచంద్రికలు పర్యంతంబునం బర్వ లే
చిన యద్దేవుని మోసలం జనియె నీ సీమంతినీరత్న మా
యనఘుం డాయమ నాదరించి తన తల్పాభోగముం జేర్చి య
ల్లన చేఁజే సవరించి ముంగురులు లీలాలాలితోత్సాహుఁ డై. ౩౬

క. అక్కా! కుశలమె? యని త
న్నొక్కట లతాతన్వి యడుగ నో మని విభునిం
జక్కఁ గనుంగొన నాథుం
డక్కలికిం గారవించు నక్కాలమునన్. ౩౭

ఆ. ధ్యేయరూపుఁ డయ్యె దేవతాజ్యేష్ఠుండు
నచటివార లెల్ల నటు నిటు చని
రంతఁ గొంతతడవు చింతాకులాంగి యై
కాంత పల్కఁదొడఁగెఁ గాంతుతోడ. ౩౮

శా. నాథా! ఏమని విన్నవింతు భవదాజ్ఞన్ భూతసంఘంబు ని
ర్బాధం బై మను నెల్లవారల యభిప్రాయంబు నీయంద యు
ద్బోధం బొందు నిరంతరంబుఁ బునరుక్తుల్గావె? నా పల్కు లం
చాధిం జెందియు నూరకుందు నెటు నీ వాలింపకే యున్నచోన్,

శా. నా కాధారమ వైన భోగివతికన్నన్ విశ్వము ల్దాల్చు నా
నీకన్నన్ దిగ్భిత్తికన్నను మదాంధీభూతుల న్మోవఁగా
నాకే భార మనంగ నయ్యెదు జగన్నాథా! కృపాదృష్టిచే
నీ కష్టం బెడఁబాపవే తలఁపవే యిల్లాలిసౌకర్యమున్. ౪౦

ఉ. ఏమి భరంబు వారినిధు లేదు ధరించినఁ గష్ట మున్న దే?
భూమిధరప్రతానములఁ బూనిన నొక్కని దుష్టు నక్కటా
యేమెయి మోవవచ్చు నల హీను లనేకులు మేర మీఱినన్
బాములు వెట్టఁ జూడఁ దగవా? తగువారలలో రమాధవా! ౪౧

సీ. బావను సోదరిన్ బందాల నొనరించి
రాజ్యం బొనర్చు దుర్జాతుఁ డొకఁడు
భైరవార్చనకుఁ గా బహుళరాజన్యబృం
దము సమయించు దుర్నయుఁ డొకండు
గగనచరం బగు నగర ముపార్జించి
జగము గలంచు దుశ్చరితుఁ డొకఁడు
వేయిచేతుల బల్మి విఱ్ఱవీఁగుచు నీశు
నాజికిఁ బిలుచు దురాత్ముఁ డొకఁడు
కొంద ఱధికులు సదృశులు కొంద ఱసము
లెందఱో? వారు వీ రని యెన్నరాదు
నేఁచుచున్నారు కడఁగంటఁ జూచి సుంత
నాదు కడగండ్లఁ బాపవే? నందకధర! ౪౨

ఉ. ఏ నిటు లంటి నంచు మది నీరస మూనకు మింతలోన నీ
యాన సుమీ మునింగెద మహాంబుధిఁ బ్రోవక తక్కితే నటం
చా నవలా వినీలనయనాంబుమణు ల్చనుదోయి జాఱె పెం
పూన శిరంబు వంపఁ బురుషోత్తముఁ డాతఁడు సానుకంపుఁ డై. ౪౩

మ. లలనా! న న్నను మింతగా వగవ నేలా నీకు? నీ యిచ్చ రం
జిల వర్తింపనె యంచుఁ గన్నుఁగవఁ బై చేలంబుతో నద్ది యా

చెలువం జెంగటఁ జేర్చి పల్కుల రుచిం జిత్తమ్ము సమ్మోదని
ర్మల వారాంనిధి నోలలాడు నెరి సంభావించుచున్నంతలోన్. ౪౪

గీ. నడిమిజగమునఁ జల్లదనంబు నింప
విధుఁడు విహితోదయుం డవ్వు విధము దోఁప
నరుల నిరులను సమయించు నతఁడె మన ప్ర
తాపము లిఁకేల యని యేమొ? తపనుఁ డరిగె. ౪౫

గీ. రాజుతేజంబు దనదు గర్భమునఁ దాల్చి
మెల్లమెల్లన ప్రాగ్దివి మెఱుఁగు గాంచెఁ
గాని వారల మోములు మ్లానము లగు
నంతఁ దనవారి కన్దొవ లందగించె. ౪౬

క. అత్తఱి నా యుత్తముఁ డా
బిత్తరి నెలయించి పంచి వేసం బెసఁగం
జిత్తము క్రొత్తగ బులుగుం
దత్తడి పై నెక్కి వెడలి దరహాసముతోన్. ౪౭

మ. ప్రతిహారస్థలి వెంటనంటు పరివారం బాఁగి శ్రీదేవి స
మ్మతి నిచ్ఛాగతి నేగుచో దెసలు నైర్మల్యంబునం బొల్చె మా
రుతము ల్మెల్లగఁ జల్ల నై వాలిచె సంరోహించె స్వోచ్ఛాదుల
స్మితముఖ్యగ్రహసంచయంబు భువనౌచిత్యానుకూలంబుగన్. ౪౮

సీ. దయచేయుమయ్య నీ దాసుండ నిం దున్న
వాఁడ నీకొఱకు సర్వమ్ము వదలి
కై సేయరాదె? నీ కై శోరకంబున
భవశోతార్దితము మత్స్వాంతతలము
నేలుకోవచ్చు నీ మేలంబ కోరెదు
నన్ను నావారి నీ నాఁటి కరుణఁ
బాలింపవలయు నీపరి యైనఁ గాకున్న
మే నుండఁబో దింతమీఁద వరద!

యనుచు మునిసిద్ధసాధ్యు లత్యంతభక్తి
జగదధీశ్వరు సంచారసరణి మ్రోసి
రాలకించియు "నిద మిత్థ" మనక పోయె
నాఁటి కెగ్గడ గుడిపెట్టినాఁడొ? వాఁడు. ౪౯

ఉ. ఎవ్వఁడు మూఁడు లోకముల కెక్కుడుగాఁ దప మాచరించెనో?
మవ్వము మీఱ నంచు గరిమంబున విచ్చిన పారిజాతపుం
బువ్వులఁ గూర్చి వేలుపులు పుష్కరసీమను నిల్చి చూడ దా
దవ్వుల నొండు దీనవిరుతంబు వినంబడె నబ్బురంబుగన్. ౫౦

సీ. దిక్కు లే దొక్కొండు దీనావనోద్యోగ!
చెఱసాలయందు మా మొఱ వినంగ
సుప్రాప్తమయ్యెఁ బ్రసూతికాలం బిప్పు
డస్వతంత్రుల మిఁ కే యండ లేదు
పూర్వజన్మమునందుఁ బున్నెమే సేయమో?
పాప మొండె ఫలించు వడువు గనెనో?
దంపతుల్ లేరొ? సంతతి గల్గదో యిట్టి
నిర్బంధ మున్నదే? నియతి కాక
యేల రా వేల? జా గేల? చాలి మేలు
గూర్పవే నిన్నుఁ దక్కఁ గన్గొన మొకండు
తెరువు దరిఁ జేర్పవే వడఁ దీర్చి లోక
మాన్య! వైకుంఠనాథ! రమాసనాథ! ౫౧

ఉ. కష్టముమాట యాకసముకై వినరాఁ గత మేమి? యంత కా
దుష్టుఁడు సోదరిం గెడపఁ దోఁకొన నేమిటికి? కి ట్లపత్యపు
న్నష్టమువంకఁ దోఁచు వృజినంబున కే మిర వైతి మక్కటా!
యష్టమగర్భ మయ్యది యథార్థము నీవ యెఱుంగు దీశ్వరా! ౫౨

క. ఏది యెటు లున్న నిప్పటి
కేదరియో చూపు మీ యనీశుల కీశా!

నీ దయ కసాధ్య మున్న దే?
కాదన్నం బోదు తడవు కా రాదు హరీ ! ౫౩

క. అను నెలుఁగు వీనుదోయిన్
ఘన మై చొఱఁబాఱ మదికిఁ గనుకని గూర్పన్
వినతాసుతు ననిచి చనె
న్వనజోదరుఁ డాతఁ డా మనస్వులకడకున్. ౫౪

వ. ఇత్తెఱంగున నరుదెంచి య చ్చిరపుణ్యులఁ గాంచి యరుదెంచి
యారా! దురీహలం డీ మేల కింతలు సేసెనే యనుచు డగ్గఱి సొలపుఁ
గన్ను వారి నిర్వర్ణించి నిర్వేదించి యందు నిందీవరనయన నిందిందిరకచ
నిందిరామనోహర నిందుసుందరాస్య వినయంబుమందిరంబో? గుణ
ముల కారణంబో? కాంతియుదంతంబో? భక్తియాధారంబో? పాతి
వ్రత్యంబురూపంబో? యనఁ దగు నమ్మగువ-సిలుగులు వడుటకు వగచి
యమ్మా! యాదిగర్భేశ్వరి! త్రిదశజనని! నాకుఁ గా నిట్లు పొలయు
చుంటివే? యని కనికరించి విరించిపలుకు తెంచి కించిదాత్మత గర్భంబుఁ
బ్రవేశించి భ్రూణంబు నావేశించి సబలం బగు శుభలగ్నంబు శుభేక్షిత
యుతంబై యుండ న య్యండజాఖండలకేతనుండు చతుర్భుజుండును
సాయుధుండును సవిశేషుండును నయి వేలుపులపూలవానతోఁ గుక్షి
భాగంబు వెలువడి కలుము లీను మేని కలికితనంబున న న్నికేతనంబు
వెలింగించుచు మెఱసి రోదనంబు సేయుడు న జ్జాయాపతులు ప్రత్యా
గతప్రాణు లై ముందటి యన్నందనుఁ జూచి త్రిదివంబున నున్నట్లు,
సామ్రాజ్యంబు వహించిన భంగి, నమృతంబు కరగతంబైన రీతి,
విశ్వంబు వశంవదం బైన మాదిరి, మాదిరి లేని యానందంబునం
బొంది బొంది మఱచి మూర్ఛ వచ్చినట్లు స్తంభభావం బెనయం
గొంతసే పూరకుండి యెట్టకేనిఁ దెలివి దెచ్చుకొని— ౫౫

సీ. ఏ రూపు గా కుండి యెల్లఁ దా ననఁగ నై
"యిద మిత్థ"మనరాక యిరులమూఁక

స్వాల కలరారు దివ్యో వై పుట్టుట
గిట్టుట లేక నిష్క్రియత వెలయు
స్థితిఁడ వయ్యు మాయావలనమ్మున
సపరిచ్ఛదుండ వై యుపచరించు
కలియుకక్రియ నేర్మికల్మి కెప్పుడుఁ జొక్క
వైకుంఠనాథుండ వేకృతమునఁ

గొప్ప వై కను ల్లల్లగాఁ గానవైతొ?
యని యడుగ రాని ప్రశ్న మేలా కొనవలెఁ?
బోయె మోహము సందియమ్ములు దొలంగె
నిన్నుఁ గన్నంత నెదియుఁ గానిమ్ము మీఁద. ౫౬

క. అవిత్రిలోకహాతడా
నవు నవతాదూరు మునిజనప్రియు ని న్నే
భవహార! కనఁగంటిమి మా
భవబంధము వాసె శాత్రవనిబంధముతోఁ. ౫౭

వ. అని కొనియాడు మొగిన సుప్రసన్నుం డై తొల్లి మీర లఖండ నియ
మంబున న న్నారాధించినం దోఁచి యేను మీ యీప్సితం బడుగ
ముమ్మారు మా కుమారుండ వగు మని వరం బర్థించితిరి. దానికిఁగా
నదితికశ్యపు లైననాఁ డుపేంద్రుండ నై కౌసల్యాదశరథు లైన వేళ
రామచంద్రుండ నయి నేఁడు దేవకీవసుదేవు లనం బరఁగు మీకు
వాసుదేవుండ నై పొడమి యనృణుండ నైతి ననుచు బాల్యం బెనసిన
వాని మాన నేకపాదావలంబిశృంఖలుం డగు వసుదేవుండు వివృత
ద్వారంబవు కారాగారంబు వెలువడి విష్ణుమాయ నొరు లెఱుంగకుండఁ
జని చని వర్షాగమంబునఁ గర్షకజనేంగితం బనం బొంగిన యమున
మానవఘ్నంబుగ నుత్తరించి గోకులంబు నాక్రమించి యందు సుందర
మవు నందుని యుదవసితమందు నంద మగు నరిష్టంబునఁ బ్రసవక్లే
శంబున నొడ లెఱుంగక నిదుర వోవుచున్న యాతని యిల్లాలికడ ని

ల్లాలితాకారుఁ గుమారు నునిచి తదపత్యం బగు నాఁడునసిగందు నొం
డెత్తుకొని వచ్చి యెప్పటియట్ల మునుపటి బంధనాగారంబుఁ జొరఁ
బాఱి యుండుటయు. ౫౮

కంసుఁడు కృష్ణసోదరిఁ జంప నెంచుట

ఉ. నిద్దుర లేచి పత్రులు స్వనీడములం గొని కూయుడు న్మరు
త్వద్దిశ శూరు తేజము ప్రవర్తిత మైన సురాప్రియక్రియా
హృద్దయితు ల్సదా కితవు లేధితమారశరాపవిద్ధులున్
మొద్దులుఁ గాని లోకులు ప్రబోధముఁ జెంది రమందసంపదన్. ౫౯

ఉ. అంత ననంతశీర్షమణిహారకిరీటుఁడు కంసుఁ డన్ జగ
ద్ధంత దురంతశౌర్యుఁ డనుజాంచితగర్భగుహాంతరోద్భవుం
డంతము నొందఁ జేయుఁ దను నంచు భయంపడునట్టిఁ డింత కే
చెంతకు వచ్చి నీ తనయుఁ జెల్లెల! యిద్దెసఁ దెమ్ము నావుడున్. ౬౦

ఉ. ఆ చకితాయతాక్షి నత యై యిది యాఁడుది గాని యన్న! నీ
పీచ మడంచు విక్రమగభీరుఁడు పుత్త్రుఁడు కాఁడు కావు మీ
పాచ నటంచు వేడి కొనఁబాఱక నిచ్చిన వాఁడు ముద్దు పోఁ
ద్రోచి ఖపద్ధతిన్ శిశువు రువ్వి యసిం గుఱిసేసి నిల్చినన్. ౬౧

వ. ఆ పసిపాప రూపు వో నిచ్చి యాపజ్జన నెగసి యా జగజ్జనని నైక
బాహాపరీతం బద్భుతంబు నగు డంబునఁ బంచి యంబురుహంబు విడం
బించు నొండు కే లెత్తి మత్తా! నీ పొత్తున నుత్తము లొత్తిడివడు
టకుఁ జిత్త ము త్తల మెనయ నిన్ను దూషించు పొంటెఁ బ్రాదుర్భ
వించిన మత్సోదరుం డదరుండు గోకులమ్మున ధర్మ మ్మనం బెరుగు
చున్నవాఁడు. అడియాసం మాని మానివేని వాని నెదిర్చి యదరక
బీరమ్మున వీరభోగ్యమ్ము గైకొను, మవిజేయుండు సు మ్మతం డని
మునిజనదర్శనీయ యైన వెగడువడి య జ్జడమతి సేయునది లేక మతి
మంతు లవు నజ్ఞాయాపతులమన్నన సేసి నిర్నిబంధుల నొనరించియు,

మించిన కించున నన్నినువు నెమకి మసిపుచ్చు నిచ్చ నిశాచరులఁ
గొందఱఁ బనుచుటయు నోలిన—— ౬౨

శ్రీ కృష్ణుని విహారము

సీ. గరలిప్తకుచము రక్కసి యోర్తిడఁగ దాని
పాలతో నూపిరి గ్రోలివై చె
శకటరూపంబున సాధింప వచ్చిన
కూళ నొక్కనిఁ గాలఁ గూలఁ దాఁచె
సుడిగాలివలె వాని సొగయించు నొక్కని
మెడ వట్టి దివిచి యామిత్తి కొసఁగె
బహురూపములు దాల్చి బాధింప వచ్చిన
యొక్కొక్క రక్కసు నుక్కుమడఁచె
నంతఁ గంసుఁడు పిలిపింప నరిగి పెరుగు
మచ్చరమ్మునఁ జాణూరు మల్లు విఱిచి
మొగచి 'హరి హరి' యాతని నిఱ్ఱి సఱచి
పూని తద్రాజ్యమున నుగ్రసేను నిలిపె. ౬౩

క. ఏల బహూక్తి? మసలె వాఁ
డోలి ధరిత్రీమనోరథోద్ధుం డయి య
న్నేల నతిమానుషంబులు
లీల లలర వైరిమండలీదుర్ధముఁ డై. ౬౪

రాధతపము

వ. అంతఃకరణమందు జగద్ధాత్రియైన నానాత్మ నిజాకార శక్తి యగు నొక
శక్తి భూమిగత యవు సౌదామనియో? మూర్తిమతి యగు దీప్తి
స్ఫూర్తియో? యకలంక యగు శశాంకకలయో? సుధారత్నాకర
మున నవనీతంబో? యబ్జసూతి హృదయశిల్పంబో? యుత్ప్రేక్షావ
న్నత యవు కవి ప్రతిభయో? నాఁ దగు మైదీఁగకు మెఱుఁగొసంగు

భసల మ్మెఱుఁగని కుసుమమ్ములో పసివాఱని కిసలమ్ములో యన
మించు నిఖిలాంగకములకుఁ గలిమి గలిగించుచు వృద్ధిజీవను లనఁ
బరఁగిన జఘనస్తనముల కడిమి నాక్రమింపఁబడిన మధ్యము పేద
తనము న్యాయంబు కా దని మధ్యస్థము లై తగవు సెప్ప వచ్చిన
వళుల నడుమునఁ బడవైచి బలవత్పక్షమ్మున లంచ మిా వచ్చిన
మానిసివలె మునుమున్న వెలవెలబాఱు మోముతోఁ బొడ
చూపియుఁ గార్శ్యసంసిద్ధిమెయి నెసకంబునఁ గరంబితం బగు రోమా
వళిఁ గని కోపంబున నెఱ్ఱ నగు నోష్ఠంబు నధరం బని వాదు బెట్టిన
తత్సజాతీయము లగు నలకలఁ దామసము లని చేరనీక యవలఁ
ద్రోయించు రాజకల యనఁ దగు లలాటపట్టికం గాంచి సంతసించుచు
సాత్త్వికస్థితి నుదాసీనము లై మను లోచనాబ్జములకు నిదానము లైన
శ్రుతుల పేరిటి పరసులదరి నమరు స్ఫాటికతలంబు లన నైన కపోల
ఫలకంబుల యంతర్గృహంబున నొదిగి నియమంబునఁ దేజంబు నెనసిన
ద్విజసమూహమునకు సన్నిహిత యగు వాగ్దేవిచేతి చిలుక యెలుఁగు
నకు స్థానం బగు గళంబున నంతర్వర్తి వళిత్రయి యన మించు రేఖా
త్రయి సోయగము నెంచి పొంగిన యంసముల మోసల పుప్పొడితిప్పల
సౌరభముఁ గని ముఖకమలాకరంబుపొంత నాస యను చాంపేయంబు
నునికి నది పరిహరించి వ్రాలిన యళు లన నొప్పు చూచుకములు
చూచి కమలిని యను ననుమానంబునఁ బరతెంచి మగిడిన లలితోరు
కరికరంబు లంత కావలె నని యాశ్రయించిన జంఘ లను నంతేవాసుల
యడుగులకు మడుఁగు లొత్తు గృహస్థుల స్థితి విడంబించు నడుగుగెందా
మరల దలము లగు వ్రేళులకు భూషణంబులు కావచ్చిన నఖము
లను నక్షత్రమ్ముల సల నఖ మ్మొనరించు న క్క చక్కని యన్ను
మిన్న యై నందుని మఱంది యగు శతగోపుని నందని యన రాధా
నామంబున నొప్పారి య పుప్పరుషోత్తముఁ జిత్తమ్మునఁ గామించి
ఋణవిమోచననామకతీర్థమ్మునఁ దప మ్మొనర్ప సమకట్టెన. ఉ.

ఉ. కాంతల మోవి కెంజిగురు గా ఖ్నిలయించి రసోత్తరంబు నాఁ
గొంత దలిర్చి యన్నలినిఁ గుంతితఁ జేయుట నొప్పకుండియుఁ
గంతునిఁ జేరఁదీసి తమకంబున నెల్లెడ లల్లి పర్వె హే
మంతము యావతాధ్యకుచమండలభిన్న జగద్విగాహిగాఁ. ౬౬

క. ఆతని యనుజుఁడు శిశిరుం
డాతతతద్గుణవినీతుఁ డై తనరారెఁ
భూతలమున నెవ్వారికి
జ్ఞాతుల పోలికలు తప్పిచను రాకుండఁ? ౬౭

సీ. పద్మినీమహితసంపదలు గొల్లువెచ్చెఁ బో
కుందమ్ముల కొసంగెఁ గొమరుకలిమి
జగమెల్లెడల నవశ్యాయంబు నించెఁ బో
యుష్ణాంశుతాపంబు లుడిపివైచె
వపఘనావళి నెత్తు రడుగంట విఱిచెఁ బో
క్రొత్తదానికిఁ గొంత త్రోవ సూపెఁ
పవన మ్మొసకొల్పి చలము సాధించెఁ బో
శ్యామాస్తనాతిసంస్తవము గూర్చె
భూగృహము వేఁడినీళులు భోగవతులు
[illegible] భోగుల కొక్కంత కలదె? కొంత
[illegible] భేదమే వేరుపఱిచెఁ గాక
యోగులకు నున్నె? యొండేనియును సుఖ మని. ౬౮

ఉ. ఆశిశిరర్తు ప్రాప్తి యగు నంత ననంతము వొల్చె సంభృతా
భ్యాశము భాసమానమధుపప్రకరప్రచితప్రసూనసం
[illegible] కాననాంతరపికస్వరవై భవమారపూరితా
కాశరసాంతరాళజయకంబురవంబు వసంత మింబుగఁ. ౬౯

సీ. అవరోధరహితచంద్రాతపంబు గఱించె
మానినీమానసాశ్మవ్రజంబు

పుంస్కోకిలాలాపముఖరదిఙ్ముఖములు
మగలకుఁ గఱపెఁ బల్మారు దగవు
చందనాచలతుందకందరానిలములు
జీవరాసుల నొక్కత్రోవ నడిపెఁ
బ్రాప్తపరీమళ యైన వనీలక్ష్మి
పారపొచ్చెముల నెల్లఁ బుచ్చివైచె
మారుఁ డేకధన్వుఁ డై రూక్షశరపాళి
నాక్రమించె మించి యువనిచక్ర
మల్ల నల్ల ఫలము లాసించె వశిగణ
మతుల యైన మాధవాగమమున. ౨౦

వ. తదనంతరంబ. ౨౧

శా. కాల్చెం బర్వతగుర్వరణ్యపటలీఁ గ్రొమద్దవాగ్నిం దెసల్
పేల్చెం బ్రాకటసైకతప్రచురపృథ్వీభాగముల్ జీర్ణముల్
రాల్చెం బర్ణములా ద్రుమావలుల రౌద్రంబార నొక్కుమ్మడిన్
గెల్చె న్విశ్వము విశ్వముల్ స్వపటిమన్ గ్రీష్మంబు భీష్మాకృతిన్.

ఉ. వ్రేలిన దేహవల్లరులు బిట్టుచెమర్చిన మోముదమ్ములున్
వ్రీలిన కేశపాశములు వెచ్చని యూర్పులు జాఱుపయ్యెదల్
కేలుల సీవిరు ల్సలిల కేలికుతూహలముల్ రహించు శం
పాలలితాంగు లప్డు నిజభర్తలఁ దన్పిరి చూడ్కిమాత్రకున్. ౨౩

శా. పంచాగ్న్యంతరభూమిభాగగత యై పర్ణప్రియాహార యై
పంచప్రాణవివర్జ్యమానకృప యై భాస్వత్తపస్తప్త యా
పంచాస్యోపమమధ్య శయ్యోఢ సుఖప్రారంభుఁ డై తోఁచెఁ ద
త్పంచాస్యాంచితకంఠకాంతి యువు వార్వాహుం డఖండార్భటిన్.

సీ. అవయవంబుల నంటు నవనీపరాగంబు
గడిగె మానులకుఁ దీగలకు నొకఁటఁ

జరకాలతృష దీర్చి చెలయించెఁ బాంధుల
తరుణీవ్రజంబుఁ జాతకగణంబు
వెలలేని తనకల్మి విప్పారుట లమర్చెఁ
గడిమిడియందు నక్కడిమియందు
పన్యదేశావాస మనుభవింపఁగఁ జేసె
హంసలచే వ్యళీకాళిచేతఁ
జేర్చె నుచ్చ్వాన మొనరించె విపుల మేను
రాధికా దేహయష్టి కార్శ్య మ్మడంచి
నెమ్ములకుఁ గూర్చె నించెఁ ఖాతమ్ము లెల్లఁ
బంచి కొనఁబాఱిన ఘనాగమంబు డంబు. ౭౫

క. జలదఘనాగమమునఁ దె
క్కలి దోఁలగం బాఱ నెన్నఁగానగు కాంతిన్
బులు గడిగిన ముత్తెం బనఁ
గల వెట్టిన కనక మనఁగఁ గనకాంగి తగెన్. ౭౬

మ. ఒకనాఁ డా కమలాయతాక్షి యొసకం బొప్పార హృత్పద్మపీ
ఠక నీలాశ్మసమానవర్ణ వనవాటీరంజనాతత్పరున్
బకలాపు న్సుకలోపశోభితు ఘను న్ధ్యానప్రవాహప్రణా
ళిక మోలం గనినట్లు కాంచి తతముల్లీలం గను ల్మోయుడున్. ౭౭

ఉ. కస్తురిబొట్టు నెన్నుదుటఁ గమ్మని గంధము మేన ఱొమ్మునం
గౌస్తుభ మందియ ల్పదయుగంబునఁ గంకణము ల్కరంబున
న్వ్యస్తమృతిరత్న మా నెమలిపింఛము చొల్లెమునం దలిర్పఁగా
నిస్తుల మైన రూపమున నీరజనేత్రుఁడు నిల్చె ముందటన్. ౭౮

శ్రీ కృష్ణుఁడు రాధ ననుగ్రహించుట

ఉ. దాపితెఁ బొంగి భక్తిమెయిఁ దామరసాయతనేత్ర మ్రొక్కె ని
ర్వ్యాపరాత్మ యైన వానిఁ దాలిమి సాలమిఁ గేలు కేలుఁగోఁ

బూని నిజాంకభాగమునఁ బొల్తి నమర్చి మహానుభావుఁ డెం
తేని సుఖాబ్ధిఁ దేల్చి వెలయించెఁ దపంబు ఫలంబు లింబుగన్. ౭౯

ఆ. అల్ల వాసుదేవు నారాధికాతన్వి
నొకటి సేసి మేలి యోల మరసి
మెలపు గలిమి మెల్లమెల్లనఁ గుంజెన
కాఁ డనంగ నొదిఁగెఁ గాఱుతటియు. ౮౦

చ. మరువము కాశచామరసమాజము దామరపూవులు న్నిరం
తరకరిదానతోయము లుదారపు వెన్నెలవెల్లవల్వలుం
దొరకొనఁగా వనీకమలతోఁ జనుదెంచెను ధీరమూర్తి యా
శరదృతు వల్ల రాధికకుఁ జక్రికి నూడిగము ల్పొనర్పఁగన్. ౮౧

మ. అమలోదం బతిమాత్రగంధిల దిగంతాయాతసద్గంధవా
హ మసన్యాదృశసప్తపర్ణతరుసౌమామోద మానత్త్రిక
యమునాసైకతకుంజపుంజముల సౌఖ్యం బందు రాధాచ్యుత
ప్రమదం బచ్యవనం బొనర్చె ఘనసారప్రఖ్యచంద్రప్రభల్. ౮౨

చ. చులుకితసప్తసాగరుఁడు శోషితవింధ్యధరాభిమానుఁ డు
జ్జ్వలమహనీయభావుఁ డవు సంయమి గన్పడెఁ బుండరీకు ని
ర్మలనియమప్రకారము సమస్తము న క్కమలాక్షుతో వెసం
దెలిపి శుభంబు గూర్ప నని తెల్పి వహించెను బుండరీకముల్. ౮౩

ఉ. ఎండకు వానకుం జలికి నించుక జంక కొగిం దపించు భూ
మండలమండనం బయిన మానికులాగ్రణి పుండరీకు ను
ద్దండయశఃప్రసాదమునఁ దద్దయుఁ బూఁత వహించె నాఁగ బ్ర
హ్మాండము శారదాగమము నప్పుడు నిర్మలమయ్యె నెయ్యెడన్.

శ్రీకృష్ణుఁడు పుండరీకవరదుం డగుట

ఉ. మానితపుండరీకనియమంబున నాత్మసుఖప్రసక్తి న
వ్వాని మహార్హభక్తి వ్రజభామల నాతని గోకులాప్తి నిం

ప్రాచిన గోకులం బతని యున్నతమానససీమ నై జని
ర్మాణము గీటువుచ్చి చనె మాధవుఁ డా దెస దత్తచిత్తుఁ డై. ౮౬

మ. షడరివ్రాత మగల్చి యిం బగు సహస్రారంబుఁ బ్రాపించి యు
క్కడఁ జొత్తిల్లు సుధాప్రసారము బుభుక్షం బాపఁ బాపంబు గ్ర
క్కడఁగ న్సర్వము దాన యౌ తెలుఁగు నైక్యస్ఫూర్తి నానంద రూ
పుఁడు మహాసింద్రుఁడు పుండరీకుఁ డటులైఁ బూజించి నిష్కాంతుఁడై.

క. కరమునఁ బిల్లనగ్రోవియు
నురమున వనమాల చూడ్కి నుత్సుకత కటిఁ
హరితాంబర మరుదుగ ముం
దర సన్నిధి సేసియున్న దైత్యారిఁ గనెన్. ౮౭

గీ. కాంచి రోమాంచితంబు సకంప మైన
స్విన్నగాత్రంబు విప్పారు కన్నుఁగవయుఁ
గా మునీంద్రుండు ప్రణమిల్లి కల్పకంబుఁ
జూచితి నటంచుఁ బొంగి యచ్యుతున కనియె. ౮౮

చ. అవనియుఁ గాక యప్పునకు నన్యము నై జ్వలనంబు మించి వా
యువునెడఁ గానరాక గగనోపమితం బయి యవ్యహంకృతిం
బ్రబలసి నై మహత్త్వమునిధానము నాఁదగు నా ప్రధానముం
గడచి సుఖాంబువానికిని గారణ మౌ నిను నాశ్రయించెదన్. ౮౯

క. శ్రీనాథ! ముఁజమునఁ బెం
పౌను నిషీకంబు పోలె నోగిం నాహం దే
హో నేంద్రియాణి "యను మతి
నో నెమకిన నుందు వెందు దురితవిదూరా! ౯౦

క. ఇన్నిఖిలార్థము లెడపడు
చెన్నున నింద్రియము లడఁచి చిత్తము వృత్తి
చ్ఛన్నత నో నేకమతి
న్నిన్ను నెఱుఁగునట్టిఁ జెందు నీవ యధీశా! ౯౧

ఉ. ఏదియుఁ గాని చీఁకటికి నెంతయు దవ్వుల వెల్గు వెల్గు నన్
బ్రోది యొనర్చు నిం పయిన రూపముతోఁ జిఱునవ్వుమోముతో
నా దరి కేఁగుదెంచె నటె నా కిఁక నెందు నసాధ్య మేది? యం
చాదితిభూవిరోధిచరణాబ్జయుగంబున వ్రాలెఁ దృప్తితోన్. ౯౨

ఉ. దానికి సంతసించి మలదారి బిరానఁ గరాన నెత్తుచున్
దా నిటు వల్కెఁ సంయమనిధాన! మహీదివిజప్రధాన! నీ
కీ నిఖిలప్రపంచమున నీడొకఁడేనియు లేదు నాదు స
న్మానము గొంటి వాఢ్యనియమమ్మను సొమ్మున నిమ్మొగమ్మునన్.

సీ. వేదశాస్త్రార్థము ల్విమలాత్మతఁ బఠించి
మునుమున్న తీర్చితి మునిఋణమ్ము
సత్పత్నితోడ నిష్టాపూర్తము లొనర్చి
పాచితి వల్ల గీర్వాణఋణము
తల్లి దండ్రుల సేవఁ దనిపి సంతతిఁ గాంచి
నెడలంగ నీదితి పితృఋణమ్ము
నతిథుల బంధుల నర్థాప్తిఁ బూజించి
మానుగ నీగితి మనుజఋణము

ననఘ! నీకు నెద్ది యయ్యె యీఁ గల దింత
నదియె స్వర్గమార్గ మజునిలోక
మునకు శైవవైష్ణవనగరులకుఁ ద్రోవ
లివియె యీప్సితంబు లెనయుమయ్య! ౯౩

క. ఆతతవైభవదిత్సా
జ్ఞాతము లవు కల్పకములు స్వర్వామాక్షీ
వ్రాతము మొదలుగ నియమ
క్రీతము లగు నెల్లసిరులఁ గ్రీడింపు మునీ! ౯౪

వ. అని యుత్పలకుం డై వాక్రుచ్చు చక్రహాస్తుని స్తుతివిస్తరములకు
మస్తకము వంచి నిజవినయభరితమృదుమధురవాగ్విసరప్రసవావళికి

నమ్మధు వైరి మధువ్రతమ్ముఁ గావించి దేవా! నాకుం గరుణింతు
వేని ని తుచ్ఛసుఖమ్ములఁ బేర్కొననేల? యిన్నేల మన్నామమ్మున
సన్నుతమ్ముగా ని య్యంచితాకారమ్ముతోడనే సన్నిధిసేసి స్నానదాన
జపపూజాదర్శనాదులవలన జనుల కపవర్గసౌఖ్యం బొసంగుచు నన్ని
పున్నెపు న్నెలవులకన్న మిన్నయగు చెన్ను సంపాదింపవే. భవత్పాద
సేవనంబున ననుగృహీతుండ నయ్యెద నను మునినాథు నభిమతంబులు
ప్రసాదించి పంచశరద్వయస్కుండును బర్హిబర్హాభాసమానాలకబంధుం
డును నాసాభరణభాసురుండు నై నడికట్టు గల కటిప్రదేశమ్మున నర
చేతు లుభయపార్శ్వంబుల మోపి నాఁటియుత్సాహం బీనాఁటికిఁ
గన్పడ నయ్యెడ నిలిచి వాలిచె. నప్పు డప్పుండరీకాక్షు యోగ్యత్వ
మ్మును బుండరీకు భాగ్యమ్మును మెచ్చి వర్షించు సుమనసుల వా
క్కుసుమంబులయుఁ బారిజాతసుమంబులయు మధురిమకు మధురము
లై జగమ్ములు సుఖించె. న మ్మాయామనుజుండు క్షేత్రంబునఁ దూర్పు
మొగ మై తీర్థంబునఁ బడమర మొగ మై శ్రీహ్రీరూపంబుల సంపద
సేవింప నెమర వినతకొడుకు వినతుఁ డై కొలువ దక్షిణభాగంబున
సనకాదులతో నజుండును నేను రుద్రులతో వామభాగంబున నుండ
నున్న వేలుపు లెల్ల వెనుదవిలి నిలువ ద్వారాష్టకరమ్యం బగు హర్మ్యం
బున ఫణాధరపీఠాగ్రిమతలంబున డంబుకొని యుండు. నా

పుం డ రీ కా శ్ర మ ము

సీ. శరదిందుముఖి సరస్వతి యక్షమాలికా
శుకహస్త యై శ్రుతిస్తోమము గొని
త్రిదశార్చితుండు నారదుఁడు నై ణవముద్ర
తో నాగసతులు ప్రస్తుతు లొసర్ప
హ్రీంరూప భువనేశ్వరీదేవి పాశాంకు
శాఢ్య యై విద్యాధరార్చ లెసఁగ

మహిషకీకసహారమానిత దుర్గ కే
సరివాహ్యమాన భూసురులు గొలువ
నాల్గు వాకిళులందు నున్నారు వారిం
జేరి దర్శించి ధ్యానించి గారవించి
యెల్లవారలు నపవర్గ మిమ్ముగా స
మస్త మెనయుదు రంహోనిరస్తు లగుచు. ౯౭

వ. మఱియు నా హరికిం బడమరగా నూరువిండ్ల దూరంబునం బద్మానివాసంబగు పద్మతీర్థమ్ము కలదు. అచటం బద్మశంఖము లనం బ్రసిద్ధము లగు నిధులు వెలయు. నచ్చోటన దుష్టనిశాటులకుం జోటు వెట్టక త్రివిష్టపాధిపతి రాజ్యం బేకాధిష్ఠితం బొనరించువారు దేవబ్రాహ్మణగోధర్మవిఘాతుకుల శిక్షింపం బ్రతియుగంబు నవతరించువారు బ్రహ్మచర్యమ్మున నెప్పుడు దపం బొనరించువారు నరనారాయణు లను దేవమును లశ్వత్థాకారు లై విరాజమానమానవివేకాదిసమగ్రు లై యుందురు. తద్దిశన మూడుకోటులు వేలుపుబోటులు మేలిమికడానిపళ్లెరంబుల మానికపుటారతు లెత్తుచుందురు. శౌరి యొకసారి క్షేత్రమున కీశానభాగంబునం దనకుండలములు డాచిన నది కుండలతీర్థంబనం బరంగె నచ్చోదం బగు నయ్యేడం గ్రుంకు వెట్టిన దుస్స్వప్నదుశ్శకునాదిదోషంబు లెడగలుగం దొలంగు నాయెడన. ౯౮

నృసింహతీర్థము

చ. భువనవిరోధిహేమకశిపుప్రకటాసురసంజ్ఞమూర్తి సం
భవనిధనప్రధానభవపాశవిపాశకరప్రశక్తి మా
నవమృగరాజలక్షణకనత్తనుపూర్తి మహోగ్రకీర్తి కే
శవుండు రహించు నా విభు ప్రసత్తి విచిత్రతరంబు తద్దయుణ్. ౯౯

గీ. నిగమశర్మాఖ్యు ద్విజు నతినిష్ఠురు నన
ఘాని పాపము ల్సేసిన వాని నంట

గాసి బాసి కైవసమైనవానిఁ గాచె
యమభటులచేతి చేతల కమరకుండ. ౧౦౦

క. సమముగఁ జన నై వ్రైకుంఠుని
సముఖమ్మున నాతఁ డిప్పుడు సౌఖ్య మొనసెడిన్
సమహితములు తీర్థము లి
ప్పమితము లటఁ జెందియున్న వది యట్లుండన్. ౧౦౧

త్రిపురాసురసంహారము

సీ. త్రిపురదానవులకుఁ జిక్కి దేవవర్యు
లచ్యుతుఁ బురస్కరించి నన్నాశ్రయించి
రక్ష సన్నాహ మెల్ల మే లమరఁ గూర్చి
కనుసరించిరి జయజయేత్యార్భటి కయి. ౧౦౨

ఉ. ఒక్కటఁ గూడికాని హతి నొందని యట్టి వరంబుఁ గొన్న యా
రక్కసిరేండ్ల పల్లియలు రా వొకతావున కట్టు లౌట నే
నక్కమలాక్షు నారసము నగ్గిఁ దదంత మొనర్చి పేర్చి నా
యుక్కునఁ జేరఁ బాశుపత మేసితి వానికి వన్నె వెట్టుచున్. ౧౦౩

క. తన్నారాచనితాంతవి
పన్నితము లగుచు మూడు పల్లెలు నొకచోఁ
గన్నులఁ బొలఁ గూడి నిలిచె జ
గన్నాహమము లై తడబడి దూరాగ్నేయము లై. ౧౦౪

మ. ఆ కాలంబున నొంపు కన్న దెఱవం బాఁ దోఁచి జాజ్వల్యమా
నోత్కీలాకలితస్ఫులింగనినదప్రోద్దామనీరోధని
ర్యత్కీలాంతికస్ఫుటాంతకాయకమనీయామేయధూమచ్ఛటా
నిర్ఘాతం బకలంబు ముట్టికొనె న య్యుర్వాల్లోక్యటన్ నీరుగాన్.

చంద్రభాగాప్రాదుర్భావము

క. అటలేఁ త్రిపురాసురసం
హారముఁ బొకరింప జగము లామతిఁ గన దై

త్యారు లెత్తిగి యరిగిరి నిం
డార శ్రమాంబువులు దోఁచె నలజడి నొడలన్. ౧౦౬

సీ. నిర్మల మగు మేన నింగిఁ జుక్కలఁ బోలెఁ
దలయెత్తి ముత్యాల తరగతి గని
యటు ప్రవృద్ధము లౌచుఁ జొటచొట మని జాఱి
తాఁకి యొండొంటితో దారగట్టి
తరలి యొయ్యాన నేలఁ దడిపి కాలువగట్టి
పాఱి మిట్టు లగల్చు బలము మిగిలి
పెన్మ్రాఁకు లిరుదెసఁ బెకలించి రయమార
ధ్వానప్రధానప్రవాహ మగుచు
మలయు మత్స్యోదలవము భీమరథి భైమి
చంద్రభాగ యనంగ సంజ్ఞల వహించి
భాగ్య మాపగలందుఁ బేర్వడయఁ జేయఁ
బంచి యొకపరిఁ బౌండరీకంబు డాసె. ౧౦౭

క. బహులోర్మిబాహురుచితోఁ
గహనంబులు గిరులు గడచి కడువడి నుచ్చై
స్సస్పృహ నూర్మిమాలికై చను
లహరిక సంరంభము గని లావతి పౌరుల్. ౧౦౮

క. ఈ యేటివలని కాఱియ
వాయఁ దలఁపుమయ్య క్షేత్రపాలక! ది క్కే-
రీయెడ మా యెడ రుడుపఁగ
నో! యని మొఱవెట్ట వాఁడు నుద్వృత్తుం డై. ౧౦౯

శా. ఏకాంతంబునఁ గాలరాత్రి యుపగూహింప న్సుఖం బుండియున్
డాకేలం గల శీధుపాత్ర మొక జాడ న్వైచి యేతెంచి పె
న్వీకం గైకొన యెత్తి యాగుము స్రవంతీ! నిన్ను వీక్షించి యీ
లోకుల్ ప్రమాస్పడి రీశుఁ డొప్పఁ డను నాలో భీతభీతాత్మయై. ౧౧౦

క. ఆనిర్ఝరిణీతిలకం
బానిష్ఠురభైరవవచనాహతరయ మై
మానికులమాననీయుఁ
శ్రీనాయకుఁ బొందురంగనిం గొనియాడెన్. ౧౧౧

సీ. పుండరీకమనీషిపుండరీకద్వేషి
వలపుమై నెద్దాన జలకమాడె
రాధాసరోజిని రమణీయభావంబుఁ
బోషించె నెద్ది యపూర్వ రసత
దులఁదూఁచె నిను జేతితులసీదలమ్ముతో
భీష్మకసుత దేని పేర్మినేర్మి
నెద్దాని ప్రాభవం బీశ్వర! నీయట్టి
రథచోదకు సమర్చె పృథ సుతునకు

నక్షయం బెద్ది యల నీ దయాసముద్ర
మందు బిందువు లొండు రెం డైనఁ జాలు
నన్ను మన్నింప భైరవు మున్నిదుకొని
నాకుఁ దెరు వీఁగదయ్య! యనాథనాథ! ౧౧౨

మ. అను వాకు ల్విని వాక మెచ్చి విభుఁ డో యజ్ఞాక్షి! పూర్వారిమే
నున నుద్భూతిమెయిం బవిత్రతమ వర్ణోర్మాశి మై వొంగ నా
తని సేవింపఁగ నేగుచుంటి వగునే? త న్నాగ మత్క్షేత్ర మె
ల్ల నితాంతోజ్జ్వలపూత మై వెలయు లీలం బొమ్ము నీ యిచ్ఛతోన్.

ఆ. ఎల్లనదులలోన యెన యొండు నీకు లే
దష్టమూర్తి మేన నవతరిలుట
నా ప్రసాదమునను నా తల్లి పెల్లు వై
భవముఁ జెంది భవుల భవ మడఁపుము. ౧౧౪

క. అని యానతీయ నా నది
వినమ్ర మై విభుని గొలిచి విశ్రుతయాదో

వనజాతతవనజావిభ
వనవీనత దోఁప నచటఁ బఱచె నభయ నై. ౧౧౫

వ. ఈపరిపాటి.—— ౧౧౬

గీ. పౌండరీకంబు క్షేత్రరాడ్భావితంబు
భీమరథి తీర్థరాజంబు విట్ఠలయ్య
సర్వదేవసమాహారసార్వభౌముఁ
డీ త్రితయ మొక్కచోట సమిత్థ మయ్యె. ౧౧౭

సీ. పలుపుట్టువుల మేలు పరిపాక మెనసెనా?
శ్రవణంబు విట్ఠలేశ్వరుని నెమకుఁ
బౌండరీకనివాసు పద మొందు చెవిఁ బడె
నా? పుట్టు నాతఁ డన్నగరసీమ
నచ్చోట సంభవం బందెనా? త్రావు ని
చ్చలుఁ జంద్రభాగాప్రశస్తజలము
భైమీనదీపయఃపానంబు సేసెనా?
క్రోలఁ డెన్నఁడు మాతృకుచపయస్సు
నిఖిలలోకంబులందును నెగడుఁ బెద్ద
పేరుకల్మి నతండపో పృథ్విసామ్మ
సౌఖ్యములు వానియవియె మోక్షంబుమాట
పలువకొంగునఁ బన్నిన చలిది మూట. ౧౧౮

సీ. ఆయుధంబుల మాట కడరు ముందల దాట
నచటు వాసి వడంకు నట్టె భీరు
వలిసీలకచలు దవ్వులఁ దన్ను నిరసింప
నటు చూడ్కి యిడని షండాధముండు
కాలీచవడ నెన్ని గవ్యూతులే నప
యానుఁ డై పరువెత్తు నట్టి యవిధి

యాదరంబునఁ బ్రమత్తార్థవత్కోటిఁ బెం
పఱఁ జేయిసాచెదు నట్టి బీద

పౌండరీకరసోచ్ఛలత్ప్రాణుఁ డైన
వేయియంచులకై దువ వెరవునఁ గొని
సారగాణిక్యము వరింప శకునిరాజ
వాహితుఁడు నై నిలింపుల వరము లొసఁగు.

సీ. ఏ మేల్పు పొలయల్క నెనసిన భామ కెం
గాలిసో మైనమైన శృంగారరసమొ?
ఏ దేవుఁ డదరమహాద్రైత్యనగముల
మాను గట్టఁగనీని మాఱువేరొ?
ఏ విభుండు ధనంజయావారితస్యంద
న మలంకరించు కిన్నరవరంబొ?
ఏ నేత మునినాథహృదయాంబుజాతాంత
రాళవిహారి మహాళిపతియొ?

ఆ యఘవిదారి యగ్రకౌంతేయపూజ్య
మానమానరహితహితదానవిత్త
చరణసరసీజుఁ డగు నందు సర్వసుకృత
మందు నివసింప నొందిలి యనఁ గలుగునె?

సీ. జలక మాడించి మే ల్చందనం బలఁది పే
యముల భేదము లుపహార మిచ్చి
ధూపదీపములతో రేఁప గోర్వెచ్చ నా
నేయియుఁ గలమాన్నము లిడి
మరువమ్ము దులసియు మాచిపత్రియుఁ గూర్చి
కలితాన్నపక్వభక్ష్యంబు లొసఁగి
కనకావదాతాంశుకము లప్పనము సేసి
మెలవేఁడి యభ్యవహృతు లమర్చి

కుందమాల గట్టి కూరఁ గూరము నివే
దించి పూలగముల ముంచి ఫలము
లాహరించి విడెము లర్పించి హరి నాఱు
ఋతువులందుఁ గొలువ నెసఁగు మత్తి. ౧-౨౧

పుట్టరో? పలుమార్లు పుడమిఁ బుట్టరు గాక
పౌండరీకాశ్రమప్రాంతమందు
మ్రొక్కరో? యెందువేల్పులకు మ్రొక్కరుగాక
పాండురంగని పాదపద్మములకుఁ
ద్రావరో? పెక్కునీరములు త్రావరుగాక
భైమీనితాంతపావనజలంబు
నోమరో? నోము లెన్నుకొని నోమరుగాక
కనులార నిమ్మూర్తిఁ గాంచు నోము
నమృత మందఁగ రాని మర్త్యాధమర్ణ
లింత లింతలు మహిమంబు లెందుఁ గలవె?
యచటి గాడ్పోకయింత పై నలమెనేని
పూరియైనియు మృత్యువు పొడ వడంచు. ౧-౨౨

మ. కల దధ్యాత్మవిశారదు ల్మనమునం గాంక్షించు తత్త్వంబు గొ
ల్లల యిల్లాండ్ర మనంబునం దరుల జోళ్ళం గోకులంబందు నా
లలిఁ దద్భక్తినిబద్ధ మై యెసఁగు లీలం బౌండరీకంబునం
దలినీలం బభిధేయ మౌపనిషదం బాకీటముం దెల్పుచున్. ౧-౨౩

గీ. ఇచ్చవచ్చినరీతి స్మయించి తిరుగు
కుస్మృతిసంసారపంకమగ్నులకు నెందుఁ
బాండురంగదయాంబుప్రవాహమందు
మునుఁగకుండిన డిందునే? ముఱికిపటిపు. ౧-౨౪

సీ. ఎవ్వాని కొకసారి యెఱిఁగి మ్రొక్కినఁ బాయు
మఱి మ్రొక్కవలయు జంబాల మెల్ల

నెవ్వానికై నాము మింత దలంచినఁ
దలఁగు దుర్ధనుల స్తోత్రంబు సేత?
యెవ్వాని సొగసు క న్నెలయ నీక్షించిన
యమయాతనల గోల లరయఁబడవొ?
యెవ్వానిఁ గైకొన్న యింగితంబున నొందు
సిద్ధాన్త మెన్నఁడు జేరఁబోదొ?
అవ్విభు ననాదినిధను సర్వాంతరాత్ముఁ
బాండురంగాధినాథుని భక్తి మెఱయ
హృతవిమత మైన హృత్పుండరీకమందుఁ
బాదుకొల్పినవాఁడె సర్వప్రభుండు. ౧౨౫

క. ఈ యర్థముఁ జెప్ప విన్న
వ్రాయఁ దలఁపఁ బాండురంగనాథుని కరుణా
చ్ఛాయంబున నొదవు శుభ
ప్రాయైహికతాత్త్వికప్రభావము ప్రజకున్. ౧౨౬

గీ. అని సమస్తంబు నిట్లు చంద్రార్ధమౌళి
యెఱుకసేయ మహానంద మంది మ్రొక్కి
క్రౌంచదారణుతోడ నిక్కలకు మాను
లరిగి రనెడు పౌరాణికు నాదరించి. ౧౨౭

గీ. శౌనకాదులు సనిరి తత్సమయకృత్య
సముచితాచారపూర్వప్రచారములకు
ననుచుఁ దెలిపెడు హరిదాసుఁ గొని నుతించు
శ్రోతల విమర్శములు వొల్చె నీతరమున. ౧౨౮

శా. సంగీతంబును మెచ్చువచ్చు బళిరే సాహిత్యమే రక్తిఁ గూ
ర్చెం గల్యాణకథాసుధారసము చిత్రించెం గలావన్మనో
రంగంబుం గవికౌశలంబ యదియుం బ్రాగల్భ్య మున్నం గదా
భంగం బందక నిల్వఁగా నగు సభ న్శక్తుల్ బిఁ దేర్చెం జుమీ. ౧౨౯

గీ. అని యనేకులు మెచ్చి రిష్టానుసార
మెల్ల పరికరమును మున్ననేకగతుల
నంతఁ గొందఱు భావజ్ఞు లరసి పార
వశ్య మెసఁగంగఁ బల్కి రీ భంగిఁ బొంగి. ౧౩౦

సీ. కవితాలతిక యల్లికకు మెచ్చు తజ్ఙ్ఞుల
చిత్తప్రసూనంబు చెల్వ మెనయ
శర్వోపదేశతానిర్వాహనై పుణిఁ
దద్గ్రాహ్యము బ్రమితం బొనర్చి
కృష్ణావతారానుకీర్తనగాథాప్ర
సంగసంగతిసరసత్వ మొలయ
శృంగారభంగీవిశిష్టమై కథ కెడ
పడని వర్ణన భావబంధ మమర
క్షేత్రతీర్థాదికవిశేషకీర్తనమున
భక్తిరసవాహినిం దోఁచి పరముఁ బొగడి
యింద్రియవ్యాపృతులు సెడ నిహము పరము
గాని కైవల్య మొనగూర్చెఁ గథకుఁ డౌర! ౧౩౧

గీ. సగుణతత్త్వముఁ దెల్పు ప్రస్తావనముననె
భావితాత్ముల కొలసె నద్వైతసిద్ధి
జీవికార్థుం డితఁడు గాఁడు భావయుక్తి
ధన్యు నెవ్వానిఁ గృతిఁ జేయఁ దలఁచినాఁడొ. ౧౩౨

క. అనుచుండ సభాపతి యా
తనికిని బహుమాన మొసఁగెఁ దగు ధనములు వాఁ
డనుకూలింపక పలికెన్
వినువారల మదికి మఱియు విస్మయ మడరన్. ౧౩౩

గీ. త్వత్ప్రసాదంబ కోరెదు దాసజనము
నన్నృణమును జేయఁ జెల్లునే? యర్థ మిచ్చి

యింక నా కల కల లెల్ల నింగితజ్ఞ!
క్రమముగాఁ బ్రకటింతుఁ జిత్త మిడుమయ్య. ౧౩౪

గీ. బహుభవంబులఁ గల్గు సంబంధ మిట్లు
నిన్ను న న్నెనగూర్చె జన్మప్రధాన!
ధనము లక్కఱ లేమి నీ తన్వితోడఁ
జెప్పనే? మాటిమాటికీ గొప్పలేల ? ౧౩౫

క. జ్ఞేయార్థమె జ్ఞాతవ్య
మిమ్మ యఖిలము మాయ యనుచు నేగె నతఁడు వి
ద్యాయుతుఁ డై తద్గేహ
వ్యాయామములోని కల జనౌఘము పొగడన్. ౧౩౬

వ. అని యున్నది విని యున్నదాని కట్టులు సాచుటయు. ౧౩౭

గీ. చెన్న కేశవదేవ! వాంఛితవితరణ
చణసమగ్రానుభావ! త్వచ్చరణకమల
మహిసమర్పిత మైన యామావికఁ గృతిఁ
బ్రచిత మైనది నాల్గవు ప్రకరణ మిది. ౧౩౮

గీ. తాడెపలి వేంకటప్పసత్కవితనుజుఁడ
సన్నుతచరిత్ర హనుమాంబ కన్నతల్లి
నను రాఘవనారాయణ యని పిల్తు
రాలు క్రీడేమి నినుఁ గొల్వ సమరితి మిటు. ౧౩౯

శ్రీ శివాయ గురవే నమః

యా మా వి క

పంచమ ప్రకరణము

ఉ. తిమ్మని బ్రహ్మ బ్రహ్మ నటు తిమ్మనిఁగా నొనరించుఁ బూరి వ
జ్రమ్ముగ వజ్రముం దృణతరమ్ముగఁ జేయును దేనిశక్తి జ
న్మమ్ము సుఖమ్ము దుఃఖ మసమమ్ము జగమ్ము నొనర్పఁ గా నిదా
న మ్మగు న య్యదృష్టకలనమ్ము శుభప్రతిపాది యయ్యెడున్.

*　　*　　*

క. శ్రీచెన్నకేశవాభి
ఖ్యా! చిన్మాత్రా! మదాంతరాంబుజభృంగా!
నీచజనదూర! యస్మ
ద్వాచావీచీవిహారవాంఛాలోలా! ౧

వ. వాసుదేవశాస్త్రి మాకు నెఱింగించిన తెఱంగున— ౨

మ. వినవయ్యా! యొకనాఁ డొకానొక పురి న్విఖ్యాత మా చత్వర
మ్మున నుద్యోగులు పండితు ల్ఘనులు సద్బుద్ధు ల్ధనాఢ్యు ల్మహా
జనసందోహ మలంకరించిరి కటచ్ఛన్నద్రుమాభాగమం
దు నితాంతోత్సుకత న్వసించె జన మెందు న్నందు లే దాసభన్. 3

గీ. ఇసుక వైచిన రాల దయ్యెడ ముదమున
వచ్చుచుండె జనం బింక వఱదవోలెఁ
ద్రోవఁ బోయెడు వా రెల్లఁ ద్రోచికొనుచు
వచ్చి వేలమువెఱ్ఱిగాఁ జొచ్చి రెలమి. ౪

గీ. ఏమి సభ యిది? సంగీతమే? కవిత్వ
మా? పురాణమ్మొ? బొమ్మలయాటయొకొ?

హరికథయొ? యేది యే నుపన్యాసమొ యని
యడుగువారలె కాని చెప్పఁ డొకఁడేని. ౫

అష్టావధానము

ఉ. అంతటఁ గొంతకాలమున కయ్యెడకుం జనుదెంచె నొక్క ధీ
మంతుఁడు సానుగుం డయి సుమస్రజ మాతనిగ్రీవ నుంచి య
త్యంతవిశిష్ట మాసనమునం దతని న్వినివిష్టుఁ జేసి స్వ
స్వాంతము లుల్లసిల్ల సభవారలు గొట్టిరి బెట్టు చప్పటుల్. ౬

గీ. డాసుగా రని పిలిచి యగ్రాసనాధి
నాథునిగఁ జేసి రొకనిఁ దన్నయము మీఱు
నంత మొదలింటిమానిసి నుంత ధ్యాన
యోగము నటించి వాక్రుచ్చె నుచితరీతి. ౭

ఉ. మృత్తు జలంబు గల్గునెడ మేకొను బీజవిరోహశక్తి పీ
రుత్తునకు న్వలెన్ శ్రుతమురూఢి సమభ్యసనమ్ము దోడుగా
నెత్తి కవిత్వతత్త్వమున కెల్ల నిదానతఁ బేర్చి బోధసం
పత్తిఁ దలిర్చుచున్న ప్రతిభాసురభూలత నాశ్రయించెదన్. ౮

గీ. అంతఁ గొందఱు పృచ్ఛకు లెంత నుండి
వృత్తములు విషయమ్ములు వివిధములుగ
నడిగి వ్రాసికొనం జెప్పఁ దొడఁగె నాతఁ
డాశుకవనమ్ము నొక్కొక యంశ మోమి. ౯

గీ. రాజు మంత్రియు నొంటె తురంగమమ్ము
సేనిక పదాతు లని బొమ్మ లిన్ని తెచ్చి
గడులు గీచిన పలకపై నిడి ముదమున
నొక్కరులు వాని నాడించి రొక్క యాట. ౧౦

ఆ. ఒక్క రసికవర్యుఁ డొక్క పొత్తము విప్పి
యర్థ మతఁడు నొడువ నర్థిఁ జదివెఁ

బిడుగుగములు దొరలు వడువునఁ బద్దెముల్
పాపజేని భాష్యఫక్కికఁ గొని. ౧౧

క. ఘనుఁ డొకఁ డచ్చటఁ బడవల
సిన యక్కర మొకఁడొకఁడు నిషేధించుచు నా
తనివలనఁ దన మదికి న
చ్చిన కృతిఁ జెప్పించుకొనె విశేషప్రౌఢిన్. ౧౨

శా. అత్యంతార్థనిగూఢపద్య మొకఁ డేకై కాతురాన్వ్యత్తసం
ఖ్యాఽత్యక్తంబుగ వ్రాసి చీటులగమి న్వ్యాలోలముం జేయుచున్
వ్యత్యాసమ్ముగఁ జూపి డాచుకొనుచు న్వచ్చె న్మఱొక్కం డతం
డత్యంతాత్మధృతిం దదుల్లిఖితపద్యమ్ము న్వకాణింపఁగన్. ౧౩

గీ. విషయవిప్రతిషేధసంవిద్ధబుద్ధి
యగుచు నతఁ డున్నతఱి కొక్క యయ్య యప్పు
డపుడు జేగంట వాయించు నదియు లెక్క
వెట్టి యాతండు సెప్పెడునట్టి పిదప. ౧౪

మ. వినవయ్యా త్రిపురంబు లొంది దితిభూవీరుల్ త్రిలోకంబులన్
మననీకుండఁ గలంప దుర్జయుల న మ్మాయావులం గెల్వ మే
రునగంబు న్విలుఁ జేసి నాగగుణ మారోపించి సంధించు నీ
"శున క మ్మయ్యెను విష్ణుదేవుఁ డహహా చోద్యమ్ముగా నత్తఱిన్."

గీ. ఏవమాదిసమస్యలు నెవియొ మాట
లడుగడుగునందుఁ బన్నుచు నన్యుఁ డతని
వ్యగ్రు నొనరించె నదియు నర్థ్యంబ యందు
నంగ మప్రస్తుతప్రశంసాహ్వాయ మది. ౧౫

క. అనువరి లేఖకుఁ డొక్కం
డనూనరస ముప్పతిల్ల నల్లు మనఘ! నీ
కనిన వినిన కథ యొక్కటి
యన నాకసపుం బురాణ మాతఁడు విప్పెన్. ౧౬

ఆ కా శ పు రా ణ ము

ఉ. భూమి యన రాదు స్వర్గమును గాదది యేమొ? గిరీంద్రశృంగమో?
హిమకరు మందిరాంతరమొ? హేమమణీస్థగితస్థలాచిత
మ్మమలసుధామయావసథ మై తనరారుడు నట్టిచోట ని
ల్చి మెఱయు చంచలాలతల లీలఁ దలిర్చిరి కొండ అంగనల్. ౧౮

గీ. వెల్లుమేటితట మ్మది వేల్పుగిడ్డి
నెమరు వేయుచు నచ్చోట నిలిచి వ్రాలిచెఁ
గల్పవృక్షకృతచ్ఛాయ గాఁ దలఁచెద
వాన యెండయు బాధింప వా నవలల. ౧౯

సీ. తమ కులుకులు లతాప్రమద లనుకరింపఁ
గేలిలోలలు వాని కేలు లెనసి
తమ విహారమ దోహద మగుమ్మలకుఁ గాఁగ
వనబోండ్లు విచ్చిన వనలఁ గోసి
తమ మేల నదిక విద్రుమసంపదలు గూర్పఁ
గ్రీడావతులు జలక్రీడ లాడి
తమ పేటు సొమ్ములగమికి నందము దేన
లంకారచతుర లలంకరించి

వాసవస్త్రీ ననవిల్లు సూనశరము
లో? మెఱుంగారు బంగారుత్రో మలచుచు
వలపు లదికిన బొమ్మలో? వామనయన
లచటఁ బులు లేని ముత్తెము లన వెలసిరి. ౨౦

గీ. అందఱును నొక్కవిధ మైన యంద మంది
యిందుబింబమునకుఁ దెల్వి నీయఁ జాలి
జాలువాఱు విలాసహాసముల తేట
కొల్లగాఁ గొల్వు దీర్చి రా కోమల గములు. ౨౧

గీ. కులుకు కులుకు రసాసార మొలుకుచుండఁ
గలికిమిన్నలు పాడిరి కతలు సెప్పి
రాడిరి కవిత్వరసముల ననుభవించి
రెంచఁగా రాదు హేలావహేల లందు. ౨౨

గీ. వారి తీరు గనుంగొనఁ బంచశరుఁడు
రతియు నిలువేల్పు లనియుఁ దన్మతము వాత్స్య
యునమహర్షి కృతం బని యవగత మవు
రూఢిసిద్ధాంత మర్చ్యతాద్రూప్యసిద్ధి. ౨౩

క. అలినీలకచలు కొందఱు
విలాసముగ నాడుచుండ వీక్షింపంగా
నొలసిన తమకము కొందఱఁ
గలుకుల ముంపంగ సాగె గవ్వలయాటల్. ౨౪

గీ. అమలపట్టాంశుకాబద్ధ మైన సంపు
టమున సౌవర్ణనామాక్షరములు మెఱయఁ
గ్రొత్త పొత్తం బొకటి చేతఁ గొని లతాంగి
యచ్చటికి వచ్చె నొక్కతె యట్టివేళ. ౨౫

గీ. ఏమి గ్రంథమ్మొ? యిది యని యెల్లవారు
బండ్లగంపకు వలె నెగఁబడిర యర్థిఁ
దరుణి చెప్పెను మనుచరిత్రం బటంచు
వ్రాసిన కవీంద్రుఁ డెవఁ డని వా రడిగిరి. ౨౬

గీ. కృష్ణరాయనృపాస్థానకీర్తిపూర్తి
యాంధ్రకవితాపితామహుఁ డన్న బిరుద
మందెతో నందె నట పేర నల్లసాని
పెద్దనామాత్యుఁ డన్నింటఁ బెద్దయె యట. ౨౭

క. అని యత్తరుణీమణి చె
ప్పిన నిని యొక ముగ్ధ యనియెఁ బేరధికం బై

మనమున కీ కృతి సరసము
యను భావముఁ గొల్పుచున్న దన్నులమిన్నా! ౨౮

గీ. అప్పు డొక్కఁ ప్రౌఢురా లనియె నిట్టు
లతివ! స్థాలీపులాకమర్యాద నెక్క
డైనఁ జదువుము రెండు పద్యములు సూత
మరసమో? సరసమో? యిన్ని యఱపు లేల? ౨౯

ఆ. అనుడు నదియుఁ జదివె నల్లారుముద్దుగాఁ
బలుకుబడికిఁ జిలుక లలులు రాఁగ
మునకుఁ గోకిలములు విన్నైన స్థాయికి
మురియుచుండ రసము గురియుచుండ. ౩౦

మ ను చ రి త్ర ము

"శా. ఎందే డెందము కందళించు రహిచే నేకాగ్రత న్నిర్వృతిం
జెందుం గుంభగతప్రదీపకళికాశ్రీ దోఁప నం దిందుఁ బో
కెందే నింద్రియము ల్సుఖంబుఁ గను నా యింపే పరబ్రహ్మ "మా
నందో బ్రహ్మ" యటన్న ప్రాఁజదువు నంతర్బుద్ధి నూహింపుమా." ౩౧

గీ. ఒకఁ డెవఁడొ విషయానంద మొల్లకున్న
నాప్తు లెవరొ? బ్రహ్మానంద మందుఁ జేర్చి
పల్కుచున్నట్లు తోఁచెఁ గావ్య మ్మసదృశ
మనుము "యామావికా!" పద్య మన్య మవల. ౩౨

ఆ. అనుచు నందఱు విషయమ్ము లన్నియు మాని
యభిముఖముగ శ్రోతు లల్లఁ జూప
లేమ యొకతె సాలు లే యింక నాటాడుఁ
డనియె వినద చదివె న య్యబలయు. ౩౩

"శా. ప్రాంచద్భూషణబాహుమూలరుచితోఁ బాలిండ్లు పొంగారఁ బై
యంచు ల్మోవఁగఁ గౌఁగిలించి యధరం బాసింప హా శ్రీహరీ!

యంచు న్బ్రాహ్మణుఁ డోరమోమి డిడి తదీయాంసద్వయం బంటె పో
మ్మంచు ద్రోచెఁ గలంచునే? సతులమాయ ల్దీరచిత్తంబులన్."

క. అని చదువ నా లతాంగులు
విని విస్మయసంభ్రమప్రవీణత్వరసా
వనిభూతాత్మత నీతఁడు
మన ప్రవరాఖ్యునకు జోడు మానిసి యనిరన్. ౩౫

క. పని పాట లేక తెచ్చితె?
వనితా! యీ పొత్త మీవ పనివడి సకల
మ్మును జదివి బావుకొనఁగాఁ
జనదే? యమబాధ వై రసంబు సెజీచెదే? ౩౬

వ. అని మఱన్ను వలదన్న యన్నుమిన్న సిడిముడి వడుటయు. ౩౭

"గీ. అనిన నేమియు ననక యవ్వనజగంధి
మేని జవ్వాది పసఁ గదంబించు నొడలు
గడిగికొని వార్చి ప్రవరుఁడు గార్హపత్య
వహ్ని నిట్లని పొగడె భావమునఁ దలఁచి." ౩౮

గీ. అనుచుఁ బకపక నగియె "యీమావిక" యది
తక్కుగలవార లెల్ల రాస్తబ్ధ లౌచు
నొకరి మొగ మొక రీక్షించుచుండి రట్టి
తెలుఁగు ప్రత్యక్ష మారసి తీరవలయు. ౩౯

శా. అంతం బంతము రోసము న్నెఱయఁగా నారక్తనేత్రాబ్జ యై
శాంతిం బాసి సఖిత్వముం గొనక విష్టంభాత్తసంరంభసం
క్రాంతస్వేదవివర్ణతాపటపటాత్కారార వద్దంతదు
ర్దాంతక్షోభపరీత దేహలత యై తన్వంగి తా నిట్లనున్. ౪౦

మ. వికలాత్మా! నినుఁబోటి హీనకునను నా వృత్తాంత మీరీతి గా
నెకసక్కెం బొనరింపఁ బాలువడెనే? హేలావిలాసంబులున్

సకలాప్రౌఢిమఁ జూపి మిండని పదస్థుం జేసి శృంగారభం
గికిఁ బ్రోత్తుందన మాయఁ గాక యివి కల్కీ! నాకు నై నేర్చితే? ౪౧
మ. అనుకూలుండవు కాముకుండు వయిపై నాసించి యర్థించి వి
న్నను వెల్లం గృతకృత్య మై వెలుఁగు సందర్భమ్ముతో నేలినం
జను, నీవే కృతపుణ్య వై మనెదు లే చాల్చాలు నాభ్యోటి కా
చనవు ప్రేమికి నింతగాఁ దగునె? నీచా! చప్పటు ల్గొట్టుటల్. ౪౨
గీ. నాను కథ కించుమించుగా నీదుకథయు
నన్న బాగగు విపరీతయోగయుక్తిఁ
బుడమిలోఁ దోఁచి వలవని పురుషు వలచి
దేవభూయం బెడలి పాట్లు నీవుఁ బడుము. ౪౩
ఆ. అని శపించుదాని నాగి వేరో ర్తనె
నతడు గూర్చుఁగాక యతివ కొంకటఁ
బడతి సుఖరసం బుపాయాంతరమ్మున
వానివలనఁ జెందవలయు నింక. ౪౪
వ. నీ చెప్పిన విపరీతయోగంబు నామధేయసంగత మై హృద్యం బగుఁ
గాక. ౪౫
ఆ. ఇట్లు పుడమి సుఖము లెల్లయుఁ దనయవి
గా నెలింగి పిదపఁ గాంత మరల
నతఁడు తన మొగర్చ నరిగిన మఱునాడ
మరలఁ గలియు దివ్యమహిల యగుచు. ౪౬
ఆ. అదియు నిదియు నివియు నల్లాడుము దైన
మానసంబు దీనతాకరముగ
వడఁకు వేఁడి యూర్పు వై వర్ణ్య మొదవ యా
మాపికాఖ్య వివశభావ యయ్యె. ౪౭
ఉ. అప్పుడు చుట్ల నున్న సఖు లాత్మలు నొచ్చిన నవ్వరూథినిం
దప్పక చూచి యి ట్లనిరి న్యాయమె? యి ట్లపరాధ మెద్దియుం

జొప్పడకున్నదాని మన సోదరి నీ దరి లేని సంభ్రమం
దిప్పగిదిం బడం దిగిచి తీవ కదా కడు నేర్తు విమ్మెయిన్. ౪౮

శా. నీచారిత్రము నంగడి న్నిలుచు వానిం దక్కువి న్వీడి నీ
నీచారంభము పాలు గాక యటు ని న్నిందాస్పదం జేసి స్వీ
యాచారంబును బ్రోచికొన్న ప్రవరాఖ్యాకు న్విసర్జించి యి
ట్లీ చంద్రానన లోకు వైనఁ గదె తన్వీ! పూని తీ చందమున్. ౪౯

క. అప్పటి యాకృతి కన్నను
నిప్పటి యీకృతి మఱింత యెసకం బెసఁగెన్
దప్పిచనెఁ బొమ్మ ని న్నె
మప్పా! యే మని శపింతు మల్పంబునకున్? ౫౦

గీ. చేయునపు డెవ్వ రే మని చెప్పికొందు
రో? యను విమర్శ ముండిన నొప్పుఁ గాని
చేసితిని నేను నీ వేల చెప్పికొంటి?
వనుచు నెందఱి నో ర్మూయ నౌనొ చెపుమ. ౫౧

శా. ఆర్జింపందగునే? మహాదురిత మి ట్లబ్జాక్షి! పా ల్ద్రావుచో
మార్జాలంబులు కన్ను మూసికొను న న్మర్యాద గన్పట్టె నీ
దౌర్జన్యంబున కొల్లు దుఃఖపడుటే ధర్మంబొ? యీపాటి నీ
కర్జంబు ల్సభ లాడిపోసికొన నింక న్మాన మెం దుండునో? ౫౨

గీ. "అంగ! గుమ్మడికాయల దొంగ" యనెడు
పల్కు వినవైన బుజములపైనఁ గేలు
సాచి వెదుకంగఁ జొచ్చిన చపలుఁ బోలి
తేమనంగల మకట ని న్నింతదాని? ౫౩

ఆ. అనుచుఁ జిన్నవోయి యంతర్ధి నెనసిరి
పూవుఁబోఁడు లపుడు మొగము జేవు
రింపఁ గోపన మది ప్రిదులఁ బశ్చాత్తాప
మెనసి లేచిపోయె నెచటికేని. ౫౪

ఆ. అని మహాద్భుతముగ నాశుకవిత్వమ్ము
నిట్టు లల్లు నక్కవీంద్రు ప్రతిభ
నెల్లవారు మెచ్చి రెవ్వరో? యొక రిర్ష్య
రాత్మగాథ యేమొ? యని యులికిరి. ౫౫

క. మును వర్ణించిన విషయము
లెనిమిదిటఁ గొంత యింత యేనిఁ గలుగ దా
ఘనకవి యష్టవధాన
మ్మనన్యసామాన్య మిట్టు లవసిత మయ్యెన్. ౫౬

శా. ఆయగ్రాసననాథుఁ డి ట్లనియె నాహా యీ వధానక్రమం
బేయూళ్లం గనఁబోము మానవునిఁ గా నీ భవ్యు నూహింపరా
దే యే వాదము లే వధానివరుతో నేవారికిం గల్గునో?
న్యాయం బప్పుడు చెప్ప నిల్పుదురు విద్యాయుక్తు నగ్రస్థుఁగాన్. ౫౭

గీ. పృచ్ఛకుఁడె సంతసింప నా విధము గలుగ
ననవధానమ్ము లేకుండ నది యొనర్చు
వానిసభయందు నధిపతిత్వమ్ముఁ గొనియుఁ
బీఠమర్దుఁడ యగుఁగాదె పెద్ద యన్న. ౫౮

ఉ. విన్నప మొం డొనర్చెదను విజ్ఞులు శ్రద్ధగఁ జిత్తగింపుఁ డీ
యున్న కలాసమూహము మహోన్నతిఁ గూర్చెడు జ్ఞాన మీయఁగా
నెన్నఁబడెం జుమీ యెవరి కెయ్యది నేర్చుకొనంగ ముఖ్యమో?
యన్నతిఁ గన్గొన న్వలయు నక్కట విద్దెలు రద్దికోసమా? ౫౯

ఆ. చుట్టుబొట్టు వోదివి సుమహార్థమును దాచి
పెట్టినట్టు లెందు విజ్ఞు లెల్ల
వారి నాఁకగొనఁగ వర్ణ్యము ల్వర్ణింత్రు
బోధ్యమెల్ల వ్యంగ్యముగ నమర్చి. ౬౦

మ. అనుచు న్నాయకుఁ డందియిచ్చు ధన మన్వార్థంబు గాఁ జేసి త
జ్జనపాళు లక్కరతాడనంబు లెసఁగ న్స్వప్రాభవం బెన్నఁగాఁ

జనియె న్స్వీయులతో వధాని నిజవాంఛానుబంధంబుగా
మును తర్వాత సమస్తు లేగిరి మహామోదానుభూతాత్ము లై. ౬౧

వ. అను కథకు ననంతరకథ నే మర్థించుటయు— ౬౨

గీ. చెన్న కేశవదేవ! వాంఛితవితరణ
చణసమగ్రానుభావ! త్వచ్చరణకమల
మహి సమర్పిత మైన యీమావికఁ గృతిఁ
బ్రచిత మైనది యేనవ ప్రకరణ మిది. ౬౩

గీ. తాడేపలి వేంకటప్పసత్కవితనుజుఁడ
సన్నుతచరిత్ర హనుమాంబ కన్నతల్లి
నన్ను రాఘవనారాయణ యని పిల్తు
రాలు శ్రీదేవి నినుఁ గొల్వ నమరితి మిటు. ౬౪

శ్రీ శివాయ గురవే నమః

యామావిక

షష్ఠ ప్రకరణము

ఉ. తుచ్ఛసుఖంబులం దవిలి దోసము నాక గొనంబు నాక యా
త్మేచ్ఛఁ గడంగి క్రౌర్యమున కింతయు జంకని లోకమందు న
త్యచ్ఛనిజప్రకారము పరాపరపక్షము లేర్పరింప స
త్యచ్ఛవికిం దలం బొసఁగు న ప్పరమేశ్వరశక్తిఁ గొల్చెదన్.

* * *

క. శ్రీసంభృతాక్ష్యపాంగా!
భాసురసర్వాంగ! చంద్రపట్టణసంగా!
స్వాసంగాభంగకరో
ల్లాసాఽవామస్థజర్యాలక్ష్మ్యనుషంగా!

గీ. చెన్న కేశవదేవేశ! చిత్తగించు
చుంటివా? వాసుదేవాఖ్యసూరి శ్రుతులఁ
బోసిన కథారసంబె మన్ముఖవివృతము
స్వరస మై నిన్నుఁ జెందుఁ గావ్యప్రసక్తి.

ఉ. నిద్దుర లేచి నీడముల నిక్కి శిశూత్కర మాదరించి యా
వద్దినచర్యకై ఘనరవం బెసఁగ న్విహరించు పుల్గులం
దద్దయుఁ గాంచి సత్క్రియలఁ దత్సమయార్హములౌ బొనర్చి సం
పద్దశ వారివారిపనిపాటులకై నరు లేగు నత్తఱిన్.

రాజప్రతినిధి యాస్థానమున నొక్కని కార్యనివేదనము

క. ప్రాకారము నొప్పును ర
త్నాకరకుడ్యప్రశస్తి హైమస్తంభ

శ్రీకరభావము నను న
వ్యాకారము మెఱయు సౌధమం దొకచోటన్. ౪

గీ. తొలుతఁ బొడసూపి యొక్కఁడు తలుపు దెఱచి
సంస్కరించి మహాసనచయ మమర్చె
నప్పుడప్పుడె ప్రతిహారి ద్వారి మెలసె
న్యాయవాదులు లేఖకు లాది నెఱయ. ౫

గీ. తా ధరించిన వేసంబ ధర్మదేవ
పదవి రూపింప లలితాతపత్ర మెసఁగ
నొక్క యధికారి యేతెంచి యున్నతాస
నమునఁ గూర్చుండె నందఱు నతులు గొనుచు. ౬

వ. అంత ద్వాస్స్థుండు కార్యవిజ్ఞప్తులఁ బిలుచుటయు దుఃఖాలుతాకృతి
యగు నొక కృతి చేర వచ్చిన వాని యవసరం బధికారి ప్రసం
గించుటయు. ౭

ఉ. దానికి మానసం బెరియఁ దల్లడమందుచుఁ బల్కఁ జొచ్చె నా
దీనుఁడు ధీనిధాన! విను దృష్టుఁ డొకండు మదీయగేహమం
దానతుఁ డట్లు సేవ తన యన్నముమాత్ర కొనర్పఁ బూనుఁడున్
దానికి నియ్యకొన్నఁ గలదానికి మోసము దెచ్చె నయ్యయో. ౮

గీ. చీర లుదికెద నని పూని చిన్నవాని
గడపి యగ్గడఁ బెట్టె ని ల్వెడిచిపోవఁ
డట్టె, యింకెన్ని ప్రాణము లపహరించు
నో? యమునిఁ జూచినట్లు మా కొదవె భీతి. ౯

క. ఆ నిసువుపోవ నీక నే
లా? నా యసువు లివి యయ్యలారా! యయ్యో
పోనడిచినఁ బోవఁ డెటో
మా నెంజిలి వాపుఁడయ్య మానితకీర్తీన్. ౧౦

క. అని పొగులుచున్న కన్నతిఁ
గని యితరులతోడ ననియెఁ గన్నా కేత
ద్వనితాశ్రయ మిది యాకె
న్మనను పిలువుం డనుచుఁ జిత్తమున దయ మెఱయన్. ౧౧

వ. నియమితుఁడు పిలుచుటయు:— ౧౨

ఉ. క్రోవలు సంచలింప వెడక్రొవ్వెద వీడ్వడి మేనియొప్పు నా
పోవక కప్ప నశ్రుజలము ల్గను లూరఁగఁ జన్నుగప్పు డ
చ్చావచమై తొఱంగ నెద సాచిన కేల్గవ బాదుకొంచు దుః
ఖావహమూర్తియై కరటియాన బిటీలున వచ్చె వచ్చినన్. ౧౩

క. అధికారి శోకరసమున
నధిగతుఁడై పలికె నిట్టు లక్కా! దుఃఖో
దధి నట్టు లునిచి చెపుమా
యఘీను చెయిదంబు వాని నడఁతు నటంచున్. ౧౪

సీ. ఏమి చెప్పను? నాయనా! యింతబిడ్డ
క్రిమిఁ గొన్నది గా యిది మేలు కలదె?
వానిఁ జంపినమాత్ర మెవ్వాని నొసట
నెట్టి విధి వ్రాలు కలదొ? ము న్నట్టు లగును. ౧౫

చ. అన విని న్యాయవాది లలనా! యిట నేడువరాదు మాని మా
కును దగు నుత్తరం బిడుము కొంకక యెవ్వఁ? డిఁ కేమి సేసె? నె
వ్వని? నెపు? డెట్టు? లెచ్చట? భవత్స్థితి యెట్టిది? ధర్మ మూఁది దే
వునియెదుట న్నిజంబు వెలిఁబుచ్చుము నావుడు నాతి నెవ్వగన్. ౧౬

చ. అడఁచిన నాగునే? యడ లటంచును గన్నుల నొత్తికొంచు రా
ల్పడు నెలుఁ గేర్పడం జివురు పట్టి దురాత్ముఁడు ప్రాచి సంజయ
ప్పడు వనవాపి జాతిపయి మోదుచు వస్త్రచయమ్ముతోఁ గసిం
గెడపెఁ గటా తలంచిన మొగి న్సకలాంగము లేడ్వ కాల్పదే? ౧౭

వ. అని రోదనపరాయణ యవు దాని నడిగి బాలుశవమ్ము దెప్పించి విమర్శించి తదుదిత మెల్ల నమ్మి యమ్మానిసిఁ బట్టి తెప్పించిన యనంతరమున— ౧౮

న్యాయవాది నేర మొనర్చినవానిఁ బ్రశ్నించుట

చ. కినుక యెలర్చు కన్గవ వకీలు గనుంగొని వానివల్లఁ గ్ర
మ్మన నన్నృతమ్ము వల్కని ప్రమాణపుఁబల్కొడలించి వానితో
ననఘ మదీయవాక్యముల కౌ నెరి నుత్తర మిమ్మనంగ న
ప్పని కతఁ డొప్పె నిర్భర వివాదము సొప్పడ నివ్విధంబునన్. ౧౯

సీ. ఎఱుఁగుదువే వీరి? నేరీతిఁ బరిచయం?
బెఱుఁగనే? వీరింట నిమ్ముకొంటిఁ
బాప మెవ్వఁడో? వీరి పాపని మడియించె
నటు చేసెనట దేవుఁ డంతకుండు
డానికిఁ గారణంబేనిఁ గల్గదుకదా?
చాలదే? ప్రారబ్ధసంచయంబ
యద్దాని రూపంబె యనవగతం బయ్యె
నిది యెఱిఁగినవార లది యెఱుఁగరె?
అదియ మాకిప్డు తెలియంగ నవసరంబు
పృచ్ఛసేయుఁడు మా యమ్మ యెఱుఁగు నింత
నీవు మూల మ్మనుచుఁ జెప్పె నెలఁతమిన్న
పొలఁతిప ల్కిచ్చుట నాకింత పొల్లువోయె. ౨౦

క. నీ యెఱిఁగినంతవట్టును
న్యాయంబుగఁ జెప్పు మాపె నడిగెద మదియున్,
నా యెఱిఁగినంత సెప్పినఁ
బోయెవె సంసారకర్మబంధము లెల్లన్? -

క. నీ పే రెయ్యది? యూ రేది?
నీపెతరుల పెంపు వీరి నెయ్యము సెపుమా

యా పగిది చెప్పఁ జొప్పడు
నే? పాదయుం గదలుఁ దీగ నించుక లాగన్. ౨౨

గీ. అనెడు సల్లాపమును విని యంతవట్టుఁ
గావలయుఁ జెప్పు మని యధికారి వలుక
నెలయు చిఱునగ వాస్యమ్ము నలమికొనఁగ
నిజము దెల్పఁదొడంగె నా నేటుకాఁడు. ౨౩

ఒ క క థ

క. ఆనందశర్మ యనఁగా
నానందనిధాన మగుచు నాత్మస్థితిమై
నా నందనచరులకు నెన
నా నందముఁ జెందు సౌమ్యనగరమునందున్. ౨౪

చ. అనృతము నాల్కఁ జేర దెపు డందదు చిత్త మనర్థజాతికిన్
వినయము వృద్ధసేవయు నవీనము లాతత మైన సంస్కృతిం
దన కొక చింత లేదు సిరి తన్నుఁ దొఱంగ దొకప్డు శాశ్వతం
బనుపమ మాద్య మైన మహా మాతనిసా మ్మతఁ డెంత ధన్యుఁడో?

గీ. అమ్మలక్కల కఱపుల కగ్గ మాట
వృద్ధసేవయు వినయంబు వెరవు లేక
ప్రాక్తనార్జితసుకృతలవంబువలన
వాని సాని యనంగ నొఁ జాన యొర్తు. ౨౬

క. భూతిని సంతానము దను
భూతి యొకం డాపె కననుభూతం బయ్యెన్
గొప్పఁక మున నొకరాతిరి
నాతి వలుకు నేకతంబ నాథునితోడన్. ౨౭

ఆ. ప్రాణనాథ! సర్వవై భవమ్ములు నాకుఁ
గలవు యుష్మదీయకరుణ వెరయఁ

పెద్దకాల మయ్యెఁ బెతరుల ఋణ మొండు
ననఘ! తీర్ప నోమ నైతిఁగాక. ౨౮

ఉ నెక్కొని చూచుచుండఁగనె నిన్నటి మొన్నటి చిన్నికన్నెలుం
గ్రక్కునఁ జెక్కుటెల్విఁ గనఁ గాంచి సుఖాంచితలై శిశూత్కరం
బక్కునఁ జేర్చికొంచు మురియం గనుచుండఁగఁ బోయెఁ గాల మి
ట్లక్కట యెక్కుడౌ ఫలము లల్పకృతంబుల కెట్లు లబ్బెడున్?

శా. శ్రీశైలేశ్వరుఁ బాండురంగవిభు వాసిం గొల్చితిన్ గ్రామదే
వీశక్తిం బురికొల్పి పుట్టకు ధను ల్వేనూరు లర్పించితిన్
ధీశౌర్యమ్ములఁ బీర్లకే నెరగితిన్ శ్రీ లేక దాసర్ల కా
యాశం బాసెము వెట్టితి న్మనకు భాగ్యం బెందు లే దక్కటా! 3౦

ఉ. ఏ మని సెప్పుదాన? మదధీశ్వర! యీ సిరు లేల? నిచ్చ లీ
నేమము లేల? గేహముల నిల్కడ లేల? మహంబు లేల? యే
కామము లేల? రత్నకలికానవహారము లేల? మీ కొలం
బోమఁగఁ జాలువాని సుతు నొక్కనిఁ గానక యున్న నా కిఁకన్. 3౧

గీ. అని పలవరించుచున్న య య్యలరుఁబోఁడిఁ
జింతఁ గలఁగని యెడఁద నొక్కింత గాంచి
లేనగవు మోము నలరింప లీల నిట్టు
లనియె బోధాత్మకుం డగు న ప్పురుషుఁడు. 3౨

మ. సుదతీ! తుచ్ఛపుసంసృతి న్సఖు లరు లూసను ప్రియు ల్బంధు లన్
మదిత్రో నయ్యయి కృత్యము ల్నెరపు ధీమంతు ల్గనంబోవ ర
స్మదధీనం బవు టెల్వి ఘోరతరసంసారాబ్ధిమగ్నుల్ జడుల్
సుదతు ల్గావరు కావ రాత్మజులు సంక్షోభంబునం బొందుచున్. 33

క. నా మది నిశ్చిత మెయ్యది
ధీమదుపాస్యమ్ము నైన తెలుఁ గది సంసా
రామృతము దాని నెనసిన
చో మానిని! మాను నఖిలశోకచయంబుల్. 3౪

సీ. ముట్టి పీడినయేని ముగ్ధ నివృత్తి సే
వలు సేయు నెపు డెడబాటు లేక
తన యిచ్చ కడ్డ మైనను విద్య యనుకూఁతు
రొదవిన గేహంబు నుద్ధరించుఁ
బుట్టి గిట్టినయేని బోధపుత్రునిఁ గన్న
వారికి లేదు సంసారభీతి
యిల యెల్లఁ గోలుపోయిన యేని వస్తువి
చారు మైత్రి నెసంగు జనులె సుకృతు
లంతరింద్రియబాధకు లైనవారి
నార్వుర జయించువారె నిరస్తశత్రు
లతివ! యీ సంసృతి న్సుఖ మందువారె
యుగ్రసంసారబంధంబు లూడ్చువారు. 35

క. ఆ సంసారమ్మున కై
నా సర్వంబైన శక్తి నమ్మి పనిచితిన్
నీ సుకృత మట్ల చేయుము
వాసికి నెక్కెదవు దేవవనితలకన్నన్. 36

క. వెండియు నిట్లను దలఁగద
పెండిలియైనపుడుగాని పిచ్చి వినుము నీ
కుండె నుపాయం బొకఁ డో
యండజయానా! మదిఁ గొను మది యేమన్నన్. 37

ఉ. భూమిని! రేప యీ పురికి వచ్చెడు నొక్కఁడు సిద్ధయోగి నీ
వా మహాత్మ్యుఁ గొల్వ మతఁ డన్యము నొల్లఁడు భక్తిగమ్యుఁ డిం
పౌ మతి వానికి న్సలుపు నట్టి సపర్యయె చాలు సంతతుల్
కామములుం బ్రబోధ మిడఁ గాంచుము తద్దయఁ బుత్రరత్నమున్.

క. నా విని యెపు డెపు డనుచుం
బావనుఁ డవ్వానివలనఁ బలుమరు వినుచున్

దా వేసవతటి మేల్కానె
నావరకు న్నిదుర సెందనట్టి కనులతోన్. ౩౯

సీ. తొలుత సుస్నాత యై ధూపధూమమ్మున
నెత్తావిఁ గను కురు ల్నిగనిగ మన
లబ్ధహారిద్రమ్మున్ లత్తుక పొత్తున
నడుగుకెందమ్ములు బెడఁగు లొలుకఁ
బ్రాప్తపటీరము ల్ప్రకటమణీహార
ముల నెలపాలిండ్లు కలుము లీన
ననుమతాలంకృతు లంశుకపర్యాప్తి
నంగకంబులు మేలి హంగు నెనయఁ
జతురలంకారహితతనూలతిక యగుచుఁ
గనకపుంబళ్లెరమ్మునఁ గాన్క లొసఁగఁ
గ్రొత్తరతనంబుల నమర్చి ప్రొద్దు వోడువ
కుండ మునిఁ గనఁ గోరుచు నుండె నువిద. ౪౦

గీ. వచ్చె నంతకుఁ బిడికెఁడు బిచ్చ మనుచు
నెక్కడనొ? విన్న యెలుఁగున కిక్కడఁ గన
వచ్చె రూపుగ నొక గోచిపాతరాయఁ
డాతనికి సర్వధని కెద్ది యర్ఘ్య మిందు? ౪౧

ఉ. ఆసరసీరుహాక్షియు నుపాయనము ల్గొని యేగి మేలి యు
ల్లాసము లోచనాంతముల లాస్యము సేయఁగ మౌనినాథునిన్
మోసలఁ గాంచి మ్రొక్కి తనపోడిమి నచ్చెరు వందునట్లుగాఁ
జేసెద నంచు నున్నపుడ సిద్ధుఁడు క్రుద్ధకరాళవక్త్రుఁ డై. ౪౨

శా. ఓసీ! హీనవిధస్వభావ! వశమౌనో? మౌనిచిత్తంబు నే
రాస ల్గొల్పెదు నీకు నిప్పటికి ల గ్గయ్యెంజుమీ హొమ్ము నీ
వీసా రిట్టు లొనర్చితేని మగువా! యీ నా యుపాసద్యుగిన్
దోసంబుం బెడఁబాతు నంచు మది నేదో? తా విమర్శించుచున్.

ఉ. అతఁడు ప్రాప్తబోధుఁడు మహాత్ముఁడు నీ మగఁ డాత్మయందు న
న్నేతదభీప్సితార్థమున నింతకు ధ్యాన మొనర్చెఁ గాన నీ
కాతతబోధుఁ డా కొడుకు నక్కట యీ వలసెం దలోదరీ!
ప్రీతికి ముష్టిధాన్య మది బిచ్చము వెట్టుము కాన్క లేటికిన్? ౪౪

గీ. అనుచు భర్త్సింప నా భీరు వతిభయమునఁ
బెట్టెఁ బిడికెఁడు బియ్యమ్ము బిచ్చ మపుడె
వాఁడు సొరకాయబుఱ్ఱలో భసిత మొసఁగెఁ
ద్రావు మిది నీటఁ గలిపి సత్వరమ యనియె. ౪౫

క. ఈ గుట్టు సెప్పకుండుము
లోఁగొని యెవ రడిగిరేని లోలాపాంగీ!
యోగమహితాత్ము నొక్కని
నీఁగన్న సుకుమారుఁ గాంతు దివ్యచరిత్రున్. ౪౬

క. ఉవిద! మఱి వత్తుఁ బంద్రెం
డవు వత్సరమం దిచటున కాత్మేశుఁ గనన్
భవదాత్మజుఁ జూపింపుము
వివృతము వితథంబు కాదు విట్టలు కరుణన్. ౪౭

క. అని పాండురంగనాథునిఁ
గొనియాడుచుఁ బోయె మాని గొనకొని సతి యి
మ్మను బొందె నిరుగుపొరుగుల
వనితామణు లెల్ల నల్ల వచ్చిరి దరికిన్. ౪౮

గీ. అక్క! చెల్లెల! కోడలా! యత్త! వదినె!
యనుచుఁ గల లేని వరుసల నడుగుకొనుచు
ముసరుకొని కన్ను గీటి మోమోట వెట్టి
యడిగి రంగన లద్దాని యట్టి పుట్టు. ౪౯

క. ఎవ్వం డీ మునితిలకుం
డెవ్విధమునఁ దెలిసె నీకు నీతని మహిమం

బెవ్వరము గోరి తీతని
నివ్వటిలం జేసెనొక్కొ నీ యీప్సితముల్? ౫౦

ఆ. అనిన గోపనీయ మక్కలారా! యిది
కోపదారి తబిసి సైపఁబోఁడు
భద్ర మనుచుఁ గట్టుబా టొనరించెఁబో
దాఁగఁగలదె వార్త తరుణులందు? ౫౧

క. ఈ మునికందువ సెప్పెన్
నే మొఱ వెట్టుకొన రాత్రి నెన రొప్పఁ బ్రియుం
డామెయిన నిష్ఠఁ గొలువం
గా మహితుఁ డొసంగె బూదె గరుణామయుఁ డై. ౫౨

గీ. దీని భక్షించినంతనే దివ్యబోధుఁ
డౌ కొడుకు పుట్టునట నాకు నమ్మలార!
యాతఁ డిగ్గెడ కేతెంచునట కనుఁగొన
నింపు మెఱయఁ బండ్రెండవ నేట ననిన. ౫౩

ఉ. దానికి వింతనవ్వు నగి తామరసాయతనేత్ర లెల్ల రో
మానిని! యెంత పిచ్చి? బసుమంబున కెట్లుదయించుఁ బిడ్డ లీ
ధ్యానము మాను మింక నసయంబు నెఱుంగమె యిట్టివారలం
బ్రాణము దీయు దయ్యములు వాయక వెంబడుఁ గొన్ని కామినీ!

చ. తనయుల మాట తథ్య మెదొ? దైవ మెఱుంగు నెదేఁ బిశాచ మి
య్యనువునఁ బూనెనేని నతివా! యది త్రోవఁగ నీకు మాకుఁ జే
తనవునె? లేతదానవు కదా పతియుం దగువాఁడు వేల్పు మీ
కును బ్రజ నీయ నున్నఁ బొసఁగుంజుమి యింతకు మించిపోయెనే! ౫౪

క. దైవము వ్రాయని బిడ్డల
నేవిధమున బూదె యిచ్చు? నింత యరయుమీ
మావలనఁ గోప మేలా?
నీ వెరవునఁ జూచికొమ్ము నిర్ణయ మబలా! ౫౫

ఆ. అనుచు నొక్క రొక్క రరిగిరి తరుణులు
భీతి గదుర ముందు వెనుక తోఁచ
కా చలస్వభావ యా బూదె నిరసించి
పాదుదొడ్డిలోనఁ బాఱవైచె. ౫౭

క. అది యెల్ల నెమ్మదిం గని
యుదిలపడక భావికార్య మూహించి తదీ
యదయితుఁడు నూరకుండెన్
విదితాత్ముం డెందునేని వెలిఁబడఁడు కదా! ౫౮

శా. ఆ శాపాయుధుఁ డట్లు పోయి సకలత్యాగభోగముం జుట్టి పు
ణ్యాశం దీర్థముల న్మునింగి యొకపద్యం బండరాపట్టణా
ధీశుం గానఁగఁ బోవఁగాఁ దొడరి మధ్యేమార్గ మం దొప్పు త
ద్దేశంబుం జొరఁబాఱి తద్గృహపురోదేహళ్యభిప్రాప్తన్నలిన్. ౫౯

క. నిలఁబడి వనితారత్నమ!
కలితగుణుం డైన కొడుకుఁ గాన్పింపుము నా
నల లలన కలితనంబునఁ
దలవాకిలివద్ద నిలిచి తడబాటుమెయిన్. ౬౦

క. ఇడ్డ యవముష్టి గైకొని
బిడ్డలు పాపలును లేరు వెసఁ బోవయ్యా!
యొడ్డగిలునొక్కొ? వేలుపు
గిడ్డి నొసంగినను మాకుఁ గింభాగ్యులకున్. ౬౧

మ. అని యన్నం దన సంయమంబునకు నై యర్థ్యంబు నూహించి యి
ట్లను మౌనీంద్రుఁడు పెక్కుమాట లివి యేలా? చంచలాపాంగి! నీ
వనృతం బైనది దాచిపెట్టి నిజ మున్న ట్లెల్ల వాక్రువ్వ నొ
మును నే నిచ్చిన భస్మ మెన్నఁ డిటులై పోలేద యెవ్వారికిన్. ౬౨

చ. అనునెడ నా తలోదరి స్వయంప్రస్మృతంబు శరత్వ మేర్పడన్
మునివర! యెన్నఁడేనిఁ గనుమోసలఁ గాంచితిమే? యిదంవిధం

బనుభవ మిట్టిభస్మమున కాత్మజులం గనవయ్యెనేని నిం
కను విధి యేల? స్త్రీపురుషకల్పితకల్పన లేల సృష్టికిన్? ౬౩

ఉ. నావుడు వింతనవ్వు నగి నాతిరో! నీవు వచించినట్టి యా
దేవునితోడ లోకముల తేకువ భస్మముసేయ నోపుఁగా
నీ, వెలిబూది హీనులకు నీప్సిత మిచ్చునె? నీవు బొంకినన్
బోవునె? తన్మహత్త్వ మని భ్రూకుటిభీకరవక్త్రభాగుఁ డై. ౬౪

మ.స్ర. ఇదె భూతానీక మెల్లన్ హృదయ మొకటిలే తా నెట్లు బొంకంగనేర్చున్
విదితంబు ల్వ్యాల్యు నెట్లు న్విధుతపనులతో వేళ దేశంబు సంజల్
పది యేలా? యిట్టిచోటం బలుకఁడె విభుఁ డా పాండురంగాధినాథుం
డదుర నోర్మిదండె? పాపా! హతనయ వగు ని న్నాత్మయేలా క్షమించున్?

మ.స్ర. పలికింతుం జూడు మంచుం బటపట గొఱికెం బండ్లు మానీంద్రుఁ డప్డే
యిలయెల్లం గంప మందెన్ హితము గనకపోయె న్సురానీకచిత్తం
బులు మర్యాదం దొఱంగె న్భువననిధు లటు ల్భూతసంఘాత మోడెన్
విలసిల్లెన్ శూలిమో మావెలఁది భయమున న్విన్ననై మూర్ఛపోయెన్

క. అంతకు నా దంతిగమన
కాంతుం డిరుగేలు మొగిచి కడు డగ్గఱి లో
కాంతకరు నంతకున్ ముని
కాంతున్ ధ్యానింపఁ జొచ్చె ఘనతరభక్తిన్. ౬౭

సీ. ఎల్లలోకంబుల నేలయించు విట్ఠలే
శ్వరు కరుణార్థంబు వడసినాఁడ
విల కింతకును బాధ లెడలించి సిరి గూర్చి
కడతేర్చు సిద్ధులు గన్నవాఁడ
వాత్మతపశ్శక్తి నల దేవరాయని
యెడఁద కేనియు భీతి నిడెడువాఁడ
వంతరింద్రియముల నదుము మాబోంట్లకుఁ
దలమానికంబ వై తనరినాఁడ

వకట యది యెల్లఁ బొలివోవ యనద యైన
దీని కొఱకు కేల వెచ్చింప దివ్యబోధ
మునఁ గనుంగొను మయ్యా! యీ ముగ్ధల కెటు
బోధ మురు నయ్యా! నాదె తప్పగదవయ్యా! ౬౮

క. కొమరుకులు లే రని వగచిన
జనగా! నీ కర్మ మనక పరితోషముతోఁ
గనుగుట్టు బయలుసేసితి
వెఱఁగను నే నదియ కాదు విను మని కొలువన్. ౬౯

ఉ. దానికిఁ గొంత శాంతిఁ గని తాపసవర్యుఁడు నీ ప్రశాంతియే
ప్రాని ధరిత్రి నిత్య నని పున్నెము నెంచి నుతించె వాని నా
పై నెటఁ బూడె వైచి తని పాయనికిన్కన పృచ్ఛసేయఁగా
నీనముఖంబుతో మదనతీమణి చూపెను దత్ప్రదేశమున్. ౭౦

క. అల చని మలభూనాథా!
యిటురమ్మని వాని పిలువ నాహితమతి యై
వటువేషమ్మునఁ బటుగతి
నటు పంద్రెండేండ్ల కొలుఁ డై యుదయించెన్. ౭౧

వ. వానిఁ గై కొని యెవ్వానికిఁ జూడరాని వేఁడి వేఁడి వేలుపునట్లు యై వెనుకపడి పుత్రదానం బొనర్పవే యను దాని నీసడించి యంతస్సంజ్ఞ నాతని వీడ్కొని చనిచని పుండరీకాశ్రమంబున నమ్మునిపుండరీక వైరి పుండరీకాక్షు నీక్షించి యొక్క మహారణ్యంబునఁ బ్రవేశించి యంచిత దయుం డై యా బాలునకు లీల మై యోగమార్గంబు లాగమ విధానంబులు దెలిపి వత్సా! భూప్రదక్షిణంబు నేసి పంద్రెండేండ్లకు యోగసిద్ధుండ వగు నిన్నుఁ గానవచ్చెద రానినాఁడు నీవ నన్ను నెమకుమని వ్రానెదుగాక యని సంకేతించి తనయిచ్ఛం జని యింతకు రాకున్న సిద్ధిమంతుండ నై యేను నిట వచ్చి యిం దీ విధమ్మున నున్న నా గురువరుం గాంచి వీరింట దాస్యంబు నొప్పుకొని తఱితో

జ్ఞానంపుఁ దెరువులు గానిపింపఁ జేయ విసివి యీ గట్టివా నన్ను గిట్టింపఁ
బె ట్టాలోచించి. ౭౨

పొత్తిగుడ్డ లొక్క ప్రోవుగా సమకట్టి
వానిలోన బాలుమేను పేర్చి
యుదుకు మనుచు నీయ నుదికితిఁ బ్రభువులు
సెప్పినట్లు బంట్లు సేయవలదె? ౭౩

అనుచుండం బ్రభువర్యుఁ డిద్ది నిజమేనా? యంచుఁ బ్రశ్నింప నా
ముని చిత్తమ్మునఁ బొక్కి యిట్టులను మోమోటంబు మీ కేల? యే
పను లెట్లున్నను బాలుఁ జంపు టిది చొప్పా యంచుఁ బ్రశ్నింపుఁ డీ
రన నాతం డటుసేయ నాతఁడు సముద్యత్కోపదీప్తాకృతిన్. ౭౪

ఏ పను లెట్లున్నను సుతు
నేపుడిగింపంగఁ దల్లికే చనునేనిన్
బాపురె! పెరవారల కది
యోపని పని యొక్కొ? యనుడు నువిద మహార్తిన్. ౭౫

ఓరి! నీ మచ్చుమాయ మా యొప్పునందె
తప్పువట్టితి పటర! యే తల్లు లైన
బిడ్డలను జంపుకొందురా? వేయు నేల?
భర్త యేటికి నా కట్టి పట్టి వోవ? ౭౬

అని యేడ్వఁ దొడఁగిన నటు ల
యిన సంజీవితు నొనర్చి యిచ్చెద నీ పు
త్రుని నా గురు నా కిమ్మా
పనివినియెద నీకు మ్రొక్కి పల్లవపాణీ! ౭౭

అనుచు వాఁ డనినం గొంత యకట వీఁడు
సచ్చిపోయినవాని నేజాడఁ దెచ్చు
నాయెఁ బోయె నటంచు బడాయి గాని
దేవుఁడా యీతఁ? డని మది దిటవు గాంచి. ౭౮

ఆ. అట్టి భాగ్య మున్న నక్కట రానేల?
యిందులకు నడంపు మింత చింత
గురునిఁ గొను మఖిలము గొనుము సంతసమున
ఋణము దీర్చికొందు నెదియు నొసఁగి. ౭౯

ఆ. అనుడు నెల్లవార లానందముం బొంది
రనియె నధికృతుండు నతనితోడ
వీని మనుపకున్నఁ బూని నిక్క జంపింతు
ప్రజ్ఞ సూపి గురునిఁ బడయుమయ్య. ౮౦

క. అని యాతనిచే ముమ్మా
రనిపించి సమస్తజనము లాదృతిఁ జూడన్
మునివరుఁడు పాండురంగే
శుని నెమ్మదిఁ బాదుకొల్పి సొగయిక యెగయన్. ౮౧

బాలఘ్నుఁడా బాలు బ్రదికించుట

సీ. కారుణ్యరసము పెంపార గారుచున్న
కనుమొన తవులు చొక్కటము లీనఁ
గైదోయి సేర్చిన కౌనున సన్నహాం
బట్టుసాలువ నడికట్టు గ్రాలఁ
బూలక్రోవల నొప్పు ముందలఁ జొల్లెమ్ము
పై నెమ్మిసిక యొప్పు పంచికొనఁగ
నెలనవ్వొలయు మోవి కలఁ గప్పురాఁబోలు
నెదమానికపు జిరా యొలమి నెనయఁ
దనకుఁ గూరుచువారలఁ గనికరించు
పూన్కి కొక్కింత విశ్రాంతి వొరయకుండ
నిండుకొల్వున నిలిచిన పుండరీకు
భాగధేయంబ యింక నా పాలి దిక్కు. ౮౨

చ. అల తొలికాలు మేలి మొయి లా యన నొప్పు మేనియంద మొ
క్కలము తమంబు సేరిచి జగాజిగి జిమ్మనఁ జిమ్ము మోవి మో
సల రజ ముంచి చిత్తమున సత్వము కన్గవ జాలువాఱఁ దె
క్కలి దొలఁగించి భక్తతతిఁ గాచు జగన్నుతు నాశ్రయించెదన్. ౮౩

ఉ. పుట్టితి నమ్మ యయ్య యను పోడిమి లేకయె భాగ్యయోగ్యతన్
బట్టితి సద్గురూత్తముని పాదసరోజము లాచికొంటి నే
పుట్టును నట్టు వాపు పరిపూర్ణభవత్కరుణార్ణవంబులో
నెట్టనఁ గొన్ని బిందువులు నిర్మలసంస్థితి విట్ఠలుప్రభూ! ౮౪

చ. గురుఋణ మొండు దీర్చు పని గోరి పౌనర్భతి నింత యింతకుం
బరిణతి నీమెయి న్వలసె భారము నీపయి మోపినాఁడ నీ
గరితకుఁ గూర్చు నర్భకుఁడు క్రమ్మఱ జీవితుఁ డైనఁ జాలు నీ
కరుణ కసాధ్య మెయ్యదియుఁ గల్గదు గా యిల విట్ఠలేశ్వరా! ౮౫

చ. నిరతము నీదు పాదనలినీజమునం దనివొందు నాత్మబం
భరము గురూత్తముం దలఁచుపట్టున నూరక యున్న దోస మొం
డరయక నీకుమారకుఁ జిరాయువుఁ జేయఁగ వేడుకొంటి నా
దొర! యిది యెంత నీకుఁ? బ్రణతుల్పది వే లివె విట్ఠలేశ్వరా! ౮౬

క. అని కొనియాడు మెయిన నె
మ్మనము పరవసంబు నెనయ మౌనివరునకుం
గనుదమ్ములు మొగిడెం బస
దన మెనసె న్నొసట నతని దైవము మెచ్చన్. ౮౭

గీ. దేవతల పూలవాన మైదీవ వొదువ
నాడి రచ్చరలేమ లాహరిపదమున
నారదుఁడు వాడె వాని విన్నాణ మెల్ల
బ్రతికి తన తల్లిదరిఁ జేరె బాలకుండు. ౮౮

ఉ. ఉల్లము పల్లవింపఁ బ్రమదోదధిఁ దోఁగిరి తొంటివారు మే
నెల్లఁ జెమర్ప భీతిమెయి నేమియుఁ బల్కక నాథుఁ డుండ వి

ద్యుల్లలితాంగి బెగ్గిలియుఁ దోపఁగనీక మహాత్ములార! యీఁ
జెల్లునె నాకు నాథు నరచేతికి స్వర్గము వచ్చెనేనియున్? ౮౯

క. మునుకొని సకలార్థము వో
యిన నైనను బుత్రుఁ గాచు టె మ్మగుఁగానీ
మునిమాయఁ బడితి మకటా
తనువు సగము వీడనవునె? తనుజాతునకై. ౯౦

అ ధి కా రి తీ ర్పు

వ. అని తప్పఁబలుకు నప్పుడతి నొప్పరికించి యా ప్రభువు ధర్మదేవత నెద నెంచి సభ్యులఁ గాంచి, విరించికల్పుఁ డి మ్మునికల్పు నీ జల్పాక కైతవమ్మున నిజతల్పమునకుఁ దార్చుకొనియె. మాయావినులకు దుస్సాధం బేయది? ఇంక నిమ్మౌనియు లక్ష్మీలాలనకుతూహలమో? లలనావిలాసపాశశతమో? మోహమో? మదమో? మందో? మాంకో? మాయయో? మంత్రంబో? లోఁగొన దీని కైవస మయ్యె. విషయరసవాహిని వీతరాగధరాధరమ్ములనైన నువ్వెత్తుగొనక మానదు కదా? ఈ నిసువుజడదారి నొడివెడువడువు కడు నక్కజం బైనను నిజం బనక తప్పదు. వీని మృతసంజీవనశక్తియే తన్మూలము. అన్నృతవాదుల కిట్టి విద్యలు ఫలింపవు. గురుకార్యమున కెంతలెంత లైనఁ బడు నంతేవాసుల మనము వినియుండలేదా? యిప్పటి యీయప్పలుకు లటు లుంచి మొదలి పంతంబును బాలముని చింతితంబు నేకార్థపర్యవసన్నంబు లని మన మెఱింగిన విధంబ. యిట్టిచో గతాసువు నాగతాసువు నొనరించి మించిన నితనికి గురువరు సమర్పించి యీతరుణి యన్నృణ గావలయు. కాకున్నఁ బ్రభుశక్తియ యుక్తమ్ము సాధించెదు మని యూరకుండె నంత— ౯౧

బాలయోగి భోగి యగు గురుఁ గొని చనుట

గీ. వేలుపుల పూలజడి విన్ను విప్పుల ముంచె
దెసలు తెలివొందె నప్పటి తెలుఁగు సూచి
నెలఁత యెడ దోఁగ నించెఁ గన్నీరుదార
తబిసి తనుఁ దాన మఱచి సంస్తబ్ధుఁ డయ్యె. ౯౨

సీ. జల్తారు జిలుఁగు పచ్చడము పట్టునఁ జించి
గోఁచిపాత యొసంగె గునిసి మొదట
గమకించు సంగరాగము జోక మగిడించి
యలదించె వెలిబూదె నలరు మేన
ముద్దుపద్దుల మాట ముచ్చటముడి వీడ్చి
వెడజడ ల్వేనించె బిరుసు దోఁప
వేడుక కెందమ్మి వెడలించి కెంగేల
సొరకాయబుఱ్ఱ నిష్ఠురతఁ గూర్చెఁ
గోరుముష్టికి నడిపించె గురుని శిష్యుఁ
డధికృతు నియోగ మెనసి యనంతరంబ
యయిన రసరాగరంజిత మైన మనసు
మాత్ర మతనికె నింతకు మగుడునొక్కొ? ౯౩

మ. తొలుతన్ యోగివరేణ్యుఁ డై మెఱసి యస్తోకప్రభావంబుచే
నిల యెల్ల న్వెలయించి వామనయనాహేయాతిసౌభాగ్యలీ
లల కంతంత విన్రమ మౌ మనముపట్లం జాల కౌరా! మహా
కులుఁ డయ్యె న్విధియే యెఱుంగు విషయాంకూరాతిపారుష్యమున్.

గీ. కొల్వుకూటంబు సాలించి తెల్విఁ గన్న
మోముదమ్ములతో గృహసీమ కేగి
రెల్లవారలు మునిచంద్రు నిచ్చి పెచ్చు
బాలముని భాస్కరునకు న్రబంబువడుచు. ౯౪

మ. దిటవుం జెంది యతండు కల్కి యిడు పాథేయంబు గైఁ బూని య
చ్చటు వాయం దదధీన రాగఝరి సంజ న్ముంచె నమ్మై నిశా
విటదేహస్థితమోహసంతమస ముర్విం బర్వి కన్మూసె ను
ద్భటతేజం బెడల న్భుజంగగతిసద్భావానుకూలంబుగన్. ౯౬

ఉ. పాఱె వెలుంగుజొంపముల పాదములం బడి సేవ సేయుచున్
మీఱె యొకింత మైత్రి గను మేలము గాంచి క్రమక్రమంబుగా
మాఱుకొనం గడంగి గరిమంబున మించి యడంచెఁ జీఁకటుల్
కా ఱొనగూడువారి నొకకాలము నమ్మినఁ జేటు మూడదే? ౯౭

క. ఇటు కన్నులు మూయుట తెఱ
చుటయు నొకటి గాఁగఁ జేయుచుం దమ మెగువం
బటుగతిఁ జను శిష్యునితో
నిటు లనియెం గురుఁడు నిజవిహీనత దోఁపన్. ౯౮

మ. అటవీభాగము రాలు ముండ్లు గల చాయ ల్పాదము ల్సించెడిన్
గటుఝిల్లీరవము ల్శ్రవణపుటము లుద్ఘాటించెడిం జోరసం
కటభల్లూకమృగాదనద్విరదఖడ్గప్రాయ మీ లోయ భీ
సటనం బాత్మ నమర్చెడి న్మన ప్రయాణం బింతఁ జాలింతమే? ౯౯

మ. అనినం జిన్నగ నవ్వి ఛాత్రుఁ డను నార్యా! సర్వసత్వప్రబం
ధనవిద్యం జలిచీమ కుట్టదు సమస్తక్షోభము ల్మాయు నీ
మనువుం గైకొను మింక నేగవలె నిమ్మాడ్కిం గడుం దవ్వు వో
యెను బో మ్మామడక్రింద నీదు భయ మా యీపల్కు లిం కేటికిన్?

ఉ. ఆరమణీవతంసము ప్రియంబున మీ కని యిచ్చినట్టి బం
గారము సంధ్య వార్చుచు నగాధజలంబులఁ బాఱవైచితిన్
చోరులు గీరులుం దనువు సోకుదురే? యిఁక నేమి భీతి సం
సారము శాశ్వతంబె? కలుషంబు లెడం జొరనీకు మింక నేన్. ౧౦౧

గీ. ఏమి శాశ్వత మని నమ్మి యింతి నెనయ
నీదు శిష్యుని హింసింప నిశ్చయించి?

తడియు నీ చేత నౌనె? నీయాంతరమ్ము
దెలియదా? నాకుఁ జాల్బాలు వెలితిఁబడకు. ౧౦౨

క. అన వెలవెల నగు మొగమున
ననుమానము దోఁప విన్నయై యేమియు మా
ఱనరామి నూరకుండెం
గనవచ్చునె దారి దైవగతి కెందు? బళీ! ౧౦౩

వ. అను గాథ మదిఁ జమత్కరింప నే మవ్వాలిచూపు సూచుటయు. ౧౦౪

గీ. చెన్న కేశవదేవ! వాంఛితవితరణ
చణసమగ్రానుభావ! త్వచ్చరణకమల
మహి సమర్పిత మైన యీమాలికఁ గృతిఁ
బ్రచిత మైనది యాఱవు ప్రకరణ మిది. ౧౦౫

గీ. తాడెపలి వేంకటప్పసత్కవితనుజుఁడ
సన్నుతచరిత్ర హనుమాంబ కన్నతల్లి
నన్ను రాఘవనారాయణ యని పిల్తు
రాలు శ్రీదేవి నినుఁ గొల్వ నమరితి మిటు. ౧౦౬

శ్రీ శివాయ గురవే నమః

యా మా వి క

సప్తమ ప్రకరణము

శా. ఆనందం బపరాభిమర్శ మతిమాయం బైన యద్దాని స
త్త్యానీదృక్సహజప్రకాశమున భ్రాంత్యారూఢతద్భిన్నతా
ధీనోదం బగుచు న్సమస్త మపరార్థీభూత మా నమ్మహా
భానం బందు నెడంద నెప్పుడుఁ బరబ్రహ్మం బవస్థానముల్.

* * *

క. శ్రీమన్మత్పురసంస్థిత
భూమానందానుమోదబోధావహా! వి
ద్యామూర్తి! చెన్నకేశవ
నామా! నామాకృతిప్రణాళీమూలా!

వ. అవధరింపు మా వాసుదేవకవి మాకుం జెప్పిన చొప్పున.

మ. మరు నుత్సాహము వెంచి మాధవుని సన్మానించి కేతేనితో
సరసం బాడి ద్విజప్రదిష్టజయవాక్సాహిత్యము న్మెచ్చి సా
లి రసారుప్రసవంబులం గొనుచు నోలిన్ నారులు న్వెంట్లుగాఁ
జిరవైరంబున విప్రయుక్తుల మరుత్సేనాని డీకొన్నెడన్.

ఆ. ఒక్క పర్ణశాల నొదిగి కొండొక చేయి
ద్రిందు గాఁగ నేలఁ బండి యున్న
మాను లిర్వురందుఁ డా నిద్ర రామి నొ
క్కరుఁడు దన్ను దూరఁ గడఁగె నిట్లు.

యోగివియోగ ప్రలాపము

శా. సంతానం బపదిక్కు మై తెరల వాత్సల్యంబు పోఁద్రోచి నా
కాంతారత్నముఁ గోలుపోయి యిటు లీ కాంతారమధ్యంబునం
జింత ల్పుట్టఁగ వాన కెండ కయి వాసిం బాసి జీవింపఁగాఁ
బంతం బొప్ప లిఖించెనేమొ విధి? పాపంబే యిటు ల్సేసెనో? ౫

ఉ. ఆ విధి యేమిసేయును మహామునిముఖ్యుల మంచుఁ గొంద ఱీ
జీవుల కొంప దీయఁ గడుఁ జిక్కుగ వ్రాసిరి ధర్మముల్ వెతల్
దైవము ద్రోవ వారల ననం బనిలే దది యేమి సేయు నీ
యావదపాయ మేను మరియాదకుఁ బోయికదా వహించితిన్? ౬

చ. అటు లన నేల? పో ననిన నా యధికారులు బాధ వెట్టరో?
జటిలుఁ డితం డొకండు గొనసాగఁగ నిచ్చునొ? హంత! యింతకుం
జటులదృశావిహీనుఁడ నిశం గడముట్టెద నెట్లు? యామినీ
విట! నవవిప్రయోగము లభించెన పో నను నిట్లలంచెదే? ౭

క. నారాచకుపితుఁ డగుచు
న్మారు నొకనిఁ గాల్చి శివుఁడు మాన మెడల మీ
పోరాటమునకు లోఁబడె
శూరుఁడు రిపుశేష ముంచఁ జొప్పడునె? శశీ! ౮

క. గురుఋణము దీర్చుకొంటివి
గరితం దవులుకొని పరులఁ గందించెడుచోఁ
బరితాప మింత కలదే?
పరమాప్తుఁడ వెట్టులైన బావకుఁ జంద్రా! ౯

క. పద్మానుజుండ వనుచుం
బద్మాక్షుఁడు మనుప సిగ్గువడక కులికెదా
పద్మాలయములమేల్మికిఁ
బద్మారి! యోర్వ వెంత పలుగాకి విసీ! ౧౦

క. అదితిసుతుకరుణ వడసిన
మొద లాకశ్యపముని తపమునఁ గల్గిన మా
య దితిభ్రూణం బవ్వ నీ
మది దయ యన లేదు మంద! మారుతపోతా! ౧౧

గీ. మేను నల్లని దల్ల పద్మినుల నల్లఁ
ద్రాపి పిప్పిగఁ జేసెదు తవుల వోకట
నొడలు విడిచిన మెడవిల్తు నూత మూఁది
వేచుచున్నావు జగము పిశాచ మధుప! ౧౨

ఆ. కాముసకును నీకుఁ గానఁ గస్సంబంధ
మడచిపమట గాక యరులచేత
మడిచి యకట చలము నై లాగి విడిపింప
నొల్లఁ గసరె దేది యూహ? కుసుమ! ౧౩

ఆ. కలిమి కల్గునాఁడు గా సిడ రెవ్వారు
సైరబ సేసెదేని సిరులు గలుగు
నీదుశత్రువులకు నీ కింత పిండంబు
వైవ కేల మిడుకఁ బరభృతంబ! ౧౪

క. మనసిజువాహం బజ్జా
సమరాశికరాభరణము సత్యవతీపా
త్రునిమాత మా కొలముపా
రని జ్ఞాతుల సిరికి మురియ నగునే? చిలుకా! ౧౫

గీ. చాలి యెక్కుఁడవే నేల నేలఁ జాలి
తేసి రస మున్న సుభగుఁడ వేని మదను
నుపకరణ మవు నీకు మే నోసరిలినఁ
బగ యడంగదు చుమ్ము ప్రార్తిగ వసంత! ౧౬

క. అందము చందము శిఫునకు
బొందియతో నొసఁగితేనిఁ బూర్ణరసము లా

కందమ్ము లాటపాటల
కుం దల సూపంగఁ గలదె? కొంటెత యనంగా! ౧౭

గీ. ఆడువారలలో నీకు నగ్గలంబు
చనవు దాన జయించెదు జగము లెల్ల
బీరమున కేమి? లోకంబు బీఱువోయె
నొక్క నీమాత్ర మగఁడు లేకుండ మదన! ౧౮

గీ. హాయిలో సర్వవిషయంబు లంతరింప
ముక్తి యన నిదె యని భవత్సక్తిఁ బొంగు
నన్ను నినుఁ బాఁచి యిట్లు సన్యాసిఁ జేసె
మాలదైవ మిఁకే మందునే! లతాంగి! ౧౯

శా. సింగారంబున నిగ్గు వెట్టి కురులు స్త్రీ మించు హేమంబుతో
నంగాఘుం బనురాగపూరమున బింబోష్ఠంబు నిర్మించి త
న్వంగీ! నీ నొసట న్విధాత యిటు వ్రాయం జేతు లెట్లాడె న
న్నుం గామాగమసారధూర్వహమనోంధుం బాపెబో యెవ్వమిఁ

క. ఈతూరి జన్మమున కే
నోతరుణీ! ని న్నెనయుదు నుండ దితనిచే
నేతద్భవమున యోగము
నా తప్పులు సైఁపఁగదవె నలినదలాక్షీ! ౨౦

గీ. అనుచు నొక్కింత మెయి సాచి యావులించు
నితరుఁ గని భీతి మార్పడు నెలుఁగుతోడ
నెంత సేపాయె మేల్కాంచి యిత్థచరిత!
యనిన నాతండు వాని కి ట్లనియె నవ్వి. ౨౧

యోగి బాలయోగుల సంవాదము

ఉ. నా కొక నిద్ర యెక్కడిది? నా గురునాథ! భవన్మనంబు ల
క్ష్మీకమనీయ మార్యకృతిసిద్ధిద మౌ నల విట్ఠలయ్య పై

స్వేకుపయిం బడల్పడి పనింగొను నెప్పటి కప్పుడేకదా
యాకలి దప్పి నిద్రయు మదాత్మకుఁ దోఁచు సుఖాసుఖాళితోఁ.

ఆ. ఇంత పిచ్చి కలదె? యెందును దన మేనె
తనకుఁ గాదు శాశ్వతం బనంగ
నితర తనువు కొఱకు నింతలింతలు పడు
వారె? మిమ్ముఁబోటి ధీరు లకట! ౨౪

ఆ. ఘాతమయము లెల్ల పురుషుల దేహంబు
లాత్మ వెలుఁగు నొండె యన్ని యెడలఁ
క్షేమ కలుగవలయు రెండువిధంబుల
సకలజీవులందు సమము గాఁగ. ౨౫

ఆ. సౌఖ్యలవముఁ గోరి సంసార మొనసిన
బహువిధదుఃఖములకుఁ బాలుగారొ?
యిన్ని తనకుఁ గామి యెఱిఁగి యొంటి మెలంగు
గరిమఁ బోలునొకో పెరసుఖములు. ౨౬

ఆ. ఇట్టితత్త్వ మాత్మ నిరవుకొనఁగఁ జేయ
విష్ణుభక్తి యొండె వెర వెఱుంగు
నదియు వీతరాగ మైన నెమ్మనమందుఁ
గాని యదు గిడంగఁ బూన దెపుడు. ౨౭

సీ. ఏతస్వి రూప మీ యిలయెల్ల నిరసించు
వాస్తవజ్ఞాన మేననిత యాత్మ
యేకాంత యధరం బనీదృశ సుధఁ గారు
భూయస్తనాఢ్య మేహాలఁతి హృదయ
మేవామ కన్గొన యెల్లవృత్తుల మాన్పుఁ
జందురు దాచు నేశ్యామ యాస్య
మేభామ పాదాబ్జ మింటికి సింగార
మీహితాభావ మేయింతి మధ్య

మా లతాంగి కరము నర్ఘ్యారె పీడించి
కౌఁగిలింప భవము కసటు వాయు
నిట్టి గు ట్టెఱింగి యీరేడుభువనంబు
లేలఁగా నివృత్తి నెనయరాదొ? ౨౮

సీ. కాముఁ డీశప్రీతి కై పాటువడఁగ వ
సంతుఁ డర్చకుఁ బూలు సంతరింప
మలయమారుతము నామరకార్య మొనరింప
నమృతాంశుఁ డుపహార మై రహింపఁ
గోకిలార్భటులు తద్గుణగానములుగఁ గీ
రంబుల నుడులు స్తోత్రములు గాఁగ
మధుపఝుంకృతులు రమ్యనినాదములును గా
రతి భక్తిలో నుపరతినిఁ జెంద
ధర్మపత్ని నివృత్తి గా దైత్యవిమతుఁ
బూజసేసి ఫలంబు ప్రబోధ మెనయఁ
గాంచి యిన్నిఁటి నేలెడుఁ గాక వీని
వశతఁ గుందునె? యెందు నీవంటివాఁడు.

మ. పెరబంధంబుల నూడ్చి దేహమున నంప్రీతిం దిగంద్రోచి య
తురిరంస ల్ననఁ జిత్తదీపమున నిశ్చాంచల్యతం గూర్చి య
ప్పరముం బూరుషు బుద్ధితో నెమకు మే ల్భాగ్యంబుఁ బ్రాపించి యి
ద్ధర విశ్రాంతి వహింపుమా గురువరా! ధన్యుండ నే నయ్యెదన్. ౩౦

క. అని పలుకు శిష్యునకు న
మ్ముని యిట్లను సర్వశాస్త్రములు నామూలం
బును నెమకిన గార్హస్థ్య
మ్మును బోలఁగ నాశ్రమంబు పుడమిం గలదే? ౩౧

సీ. న్యాయసంభృత మైన హవ్యంబు హవ్యవా
హానునందు వ్రేల్వఁ బుణ్యమ్ము నెందుఁ

గవ్యంబు సంతానకప్రాప్తి మై నవి
చ్ఛిన్న మైనఁ బితౄణచింత దలఁగు
నాతిథ్య మొసఁగి యభ్యాగతశ్రేణిఁ ద
న్పిన సమకూరు స్వర్వీథివాస
మింపైన జవరాలి యెలమి మై నెనయు వి
శ్రాంతి శారీరకశ్రాంతు లెడలు
నిహముఁ బరమును గనుఁ గాంచ నెంచెనేని
సంధితమ్మవుఁ దత్త్వ మక్షరము బుద్ధి
నెన్ని తెలుఁగులఁ జూచిన నెనయ రావ
యాశ్రమము లెన్ని యేని గార్హస్థ్యమునకు. 3౨

గీ. నట్టడవి నాండ్రు లేకున్న నాఁడు నేల
నెల్లవా రింద్రియమ్ముల నేలలేరొ?
యన్నియును గల్గి కామంబు లడఁపఁబూను
వారిఁ బోలఁగలారొ? యెప్పాట వీరు. 33

గీ. విధివివాహిత యిల్లాలు వెతలఁ గుందఁ
గనులు తెలవని కూనల గతులు సెడఁగ
దండము కమండలము మత్తి దారవోయు
నాక్కా? క మంబు లింతకు నోసరిలునొ? 3౪

క. మందమతి గాక జుట్టుం
జందెము మోక్షమున కడ్డె? శాంతిఁ జెఱుచునే?
పందలకుఁ గాక కర్మము
నందలి వైరంబు మేలె? యతి కది లేదే? 3౫

క. అన విని యంకసదుం డను
ననఘా! యిది యేటి వెఱ్ఱి? యందఱుఁ గాంతా
జనముల ధర్మప్రవణతఁ
గొనుచుండిరె? యాశ్రమంబుఁ గొనసాగింపక. 3౬

కుహిత త్యాకార యహా నిల్లాలి నిరసించి
హీనకాంతల పొత్తు లెనయువారు
వంతకు నొక రిర్వు రైన రాగల మైత్రిఁ
బొడమె సంతతి యని పొంగువారు
నేదియు లేకున్న నింతుల మైదీవ
గను లూడిపడ నెప్డు గాంచువారు
విధి నిషేధము పిన్న పెద్దయు ననరాక
నారీవిధేయు లై నవయువారు
నర్థరతి ధర్మ మడుగంట నదియుఁ గాక
వీతిహోత్రము పాలుగా వీతశంకు
లైన దుర్మదు లా స్వర్గ మాఁకగొందు
రేమొ? యాశ్రమ మేలనో యింతసేఁ? ౩౮

మీ లైన వంటకంబులు
లీలావతు లిండ్లు భోగలీలలు గల వం
చాలోచించియ కా కెవఁ
డాలిం గొను నాశ్రమంబునందలి దయఁకోఁ? ౩౯

ధామోద్ధామ! రుషం ద్యజించి చెపుమా దర్మార్థకామంబులం
డా మీనాక్షి నొసంగె నాతిచరితవ్యంగాఁ బ్రమాణించి యే
క్షేమన్మానితుఁ డుద్ధరింపఁ గొల మర్థిన్ లోకము గెల్వఁగా
నేమర్యాద మెలంగుచుంటివా? కటా యే పున్నె మార్జించితో?
శ్రౌతస్మార్తము లైన కర్మముల నాచారంబులన్ దైవత
వ్రాతం బౌ నన సంచరించితే? యఖర్వజ్ఞాన మార్జించితే?
భూతౌఘంబులు తృప్తిసెందెనె? భవద్భాతిప్రదానంబునన్
స్త్రీతాత్పర్యము మాని సంతతికి నై చెల్లించితే కామమున్? ౪౦

ఇన్నిదినంబు లొనర్పని
జన్నంబు లిఁకేమి సేయఁ జాలెదొ? పోనీ

యన్నియు మును చెల్లిన నీకుఁ
బన్నుగ వైరాగ్య మూనఁబడుఁగాక మునీ! ౪౧

క. సత్యము వలుకుదె? సంధ్యా
కృత్యంబు లొనర్చెదే? హరిం దలఁతె? కటా
నిత్యాగ్ని వ్రేల్చెదవె? సా
హిత్యమున గృహంబు కాల్చనే? యివి సెడినన్. ౪౨

క. అనుచుండఁ గాదు కాదని
మనమున సంభ్రమము దొనుక మానికులగ్రా
మణి యిట్లను శిష్యునితో
ననుమానము దలఁగుమయ్య! యీ విషయమునన్. ౪౩

గీ. పూర్వకాలంబునం దెష్టో పున్నె మేమొ
చేసియున్నాఁడ నట దానఁ జేసి నాకుఁ
బాండురంగాధినాథుఁ డ ప్పుడఁటిఁ గూర్చెఁ
గానినాఁ డంత విమతినే? నేను నత్స! ౪౪

క. ఇంతకు నా కమలాక్షి ని
శాంతమ్మున విట్ఠలయ్య సాక్షి యనిన నా
పొంత నమరి పలికిన య
క్కాంతసఖికి సాక్షు లిచటఁ గలరె? గురువరా! ౪౫

క. అను తన్నుఁ గసరికొట్టుచు
ముని కోపము విస్మయమ్ము మునుకొనఁగా న
వ్వీన భావ మెఱిఁగి ఛాత్రుం
డినసన్నిభ! దివ్యదృష్టి నిదె కను మనినన్. ౪౬

యో గి ని శ్వే ద ము

శా. ఆ కాంతామణి కైతవాచరణ మాద్యంతం బవేక్షించి సు
శ్రీకం డాతఁడు మేను మానయిన వాసిం బాయు నాస్యంబుతోఁ

జే కా లాడక యుండియుండి యనఁ జొచ్చెన్ వైమనస్యంబుతోఁ
జేకూరు న్గుణహానికై చెలువము లిస్సీ సౌమనస్యంబుతోన్. ౪౭

సీ. వలచిరా? వలపింతు రలరువిల్తుని వింటి
కందిి కందని స్థాణునైన బలిమిఁ
గొలిచిరా? కొలిపింతు రిలఁ దార సంగతి
నర్థి నర్థము కాని యల్పునైనఁ
దలచిరా? తలపింతు రెలమి రంభాప్తికిఁ
జిక్కి చిక్కని శ్రీదశిశువునైనఁ
గులికిరా? కులికింతు రల చిల్కయెలమేల్మి
కుల్కి కుల్కని వ్యాసయోగినైన
నకట వికటాత్మలైన యొయ్యారు లనిన
నవనిఁ బురుషులపాలి దయ్యాలు గారె?
డంబ మనృతంబు టక్కు లాడంబరములు
కళలు వీరి యుపాదానకారణములు. ౪౮

క. చూపుల కోపుల నోగిఁ దటి
తీపుల మాటల నొడళులఁ దెరవలు మరు పెం
దూపులకుఁ బడక తక్కిన
నేపటి సాధింత్రు పురుషహృదయవిషయముల్. ౪౯

ఆ. ఆత్మహితముపొంటె ననువుమై మగవారిఁ
గొలుతు రంతరాత్మఁ గలఁతు రంతె
కాగడాలు వైచి గాలించినను సుంత
స్త్రీలయందు ధర్మశీల మున్నె? ౫౦

మ. అని శాపోన్ముఖుఁడైనఁ గాంచి గురువర్యా! కొంద ఱీ రీతివా
రని యజ్ఞాతిని దూఱ దూర మవుఁ బుణ్యాం బౌర్యవాక్చాతురీ
పునరుక్తీకరణప్రవీణచరిత ల్భూభూష లౌ భావిను
ల్గనరారో? వినరారో? యిమ్మల సుశీలాముఖ్య లాఖ్యాయికన్. ౫౧

ఆ. మనసు కుదిరియున్న మన కొండ్ల గొడ వేల?
తలఁచినంత దుష్కృతంబు లెడపు
పుణ్యసతుల చరితములు విమర్శింపుమా
వ్యక్తిదోసఁగు జాతి కదుకకుండ. ౯౨

ఆ. కలఁడు పుడమినే ల్పొకండు ఘూర్జరవిష
యమున నియమహీనుఁ డర్థపరతఁ
గడుపు గట్టెఁ గరఁగి కర్మంబు లేక ద
రిద్ర మేమి కలదొ? రేఁ పౌనర్ప. ౯౩

గీ. ఆరు విడనాడె నేవిధి నబ్బు నాలు?
గేడిఁటికిఁ బాలువడెఁ జిక్కె నేనిఁటివల
నైదు మూఁడొకఁ డైన బ్రాహ్మణుఁడు వాఁడు
మూఁటికిని ముడివైచె నిఁకేటి భయము? ౯౪

ఆ. అట్టి పురుషు తోడ నటు నిటుఁ బడకుండఁ
దా నడిచె సతీవ్రతంబు దారిఁ
బాండురంగవిభుని పరమకారుణ్యంబ
యిహము పరముఁ గూర్ప నిల సుశీల. ౯౫

ఆ. ఇట్టివార లెందఱెందఱు లేరు? పు
రాణధోరణులఁ జిరంటు లిపుడు
రేఁపుగూడ నుండరే? నుండనేర్చునే?
పుడమి పెణక విఱిగి పడక గురుఁడ! ౯౬

వ. అనుచున్న చిన్నముని మాటల కడ్డము వచ్చి పశ్చాత్తప్తుఁ డైన
గురుండు దీనుండై. ౯౭

మ. అమలాత్మా! భవదీయమార్గ ముచితం బై తోఁచె నట్లుండ ని
మ్ము మహాసంసృతిసాగరంబునఁ గడు న్మోహంబునం జిక్కి స
ర్వము భోగ్యార్థము శాశ్వతం బని యనర్థం బైన బోధంబు హీ
నమతిం బోవఁగఁద్రోచి వ్రతవడము న న్మన్నింతురే? వేలుపుల్. ౯౮

క. అలవున సంపాదించితి
జలగడిగితిఁ బున్నె మెల్ల శాంతిపర! నను
న్వెలయించు ధర్మ మేదీ?
యలసితి నింకెది యొనర్తు? నార్తుఁడ నైతిన్. ౫౯

శా. సంసారాంబుధిఁ దేలుచు న్మునుఁగుచున్ జన్మంబు లెన్నేఁ జనన్
గంసారాతిని గొల్చు భాగ్య మిచటం గల్గెన్ గృతార్థుండ నై
ధ్వంసం బెన్నఁడు లేని మేలిపదముం బ్రాపింపఁగా బ్రహ్మమిా
మాంసం బుచ్చెదఁ గాల మిచ్చ ననుచో మాటెన్ బధ మ్మిమ్మెయిన్.

సీ. కన్నాతఁ డీ నొక్క కన్నెఁ గై కొనలేదు
చానల జోలియే మానలేదు
మఖముల సురల సంభావించుపని లేదు
కెరలి దైవమ్ముల గెలువలేదు
పూర్తసుకృతములఁ బొనరింపఁగా లేదు
ప్రణవోక్త్యనుష్ఠానపరత లేదు
పూనిక నిత్యాగ్ని నైన ధరింపలే
దాత్మాగ్ని ధారణాయతియు లేదు
కాదు గార్హస్థ్యము యతిత్వకలన గాదు
విధికిఁ బాసి చరించితి విచ్చలవిడి
స్వర్గతియు లేదు లేదు మోక్షప్రసక్తి
నాకు రెంటికిఁ జెడిన సన్నాసి నైతి. ౬౧

క. ఏ గొడవలు నాకేలా?
యాగోదూరా! వచింపవయ్యా! దురిత మే
యాగమునఁ దొలఁగు నింకే
యోగమ్మున మోక్షపదమహోన్నతి గలుగున్? ౬౨

క. దరి లేని సంసృతిం బడి
తిరుగుడువడుచున్న నన్నుఁ దీరము సేర్పన్

బరమాప్తుఁడ వై వచ్చిన
గురుమూర్తివి కాక భవ్యగుణ! శిష్యుఁడవే? ౬౩

చ. అను గురువర్యు తోడ నను నాతఁడు దేవ! శమింపుమయ్య పో
యిన పని కింత చింత తగునే? హృదయంబు దృఢం బొనర్చి నే
ర్పున నిఁక నైనఁ బూను మనురూపవిధానము ముంజలో నిషీ
కను వలె నుద్ధరింపుము స్వకాయనికాయమునందు నాత్మనిన్. ౬౪

ఆ. ఔపనిషదము మత మద్వైత మా దారి
మిథ్య ద్రష్టృదృశ్యమితము జగము
దృక్కె తా నిది గురుతింప జీవన్ముక్తుఁ
డతఁడు మూఁడు తఱులయందుఁ గూడ. ౬౫

ఆ. అనుచు మొదలుపెట్ట నద్దానికిని నాకు
హాస్తిమశక మొనరు నంతరమ్ము
విత్త మానె? యిట్టి విక్షిప్తమతి కది
యనెడు గురున కనియె ననుగు మరల. ౬౬

క. విక్షిప్త మైన నెమ్మన
మాక్షిప్తము గాఁగ యోగ మభ్యాసం బా
పక్షమునఁ జేయుమా త
చ్ఛిక్షావిధి మున్ను నీవు సెప్పవె నాకున్? ౬౭

యోగ గీతావళి

గీ. సంసరణహాలహలమోహాశమనమునకు
జాంగలికభావ మూని విశ్వమ్ము నోము
దర్శితాత్మసుఖావబోధముల గురుల
చరణసరసీజములను శీర్షమునఁ దాల్తు. ౬౮

గీ. శివుఁడు సెప్పిన లక్ష పై చిలుకు గల ల
యావధానంబులందు మాన్యతమ మెద్ది

మహితనాదానుసంధిసమాధిపరుల
కట్టి లయ మాదరింతు మహర్నిశంబు. ౧౯

గీ. రేచకము పూరకము నాదరించు కుంభ
కముల నాడులు సువిశోధితములు గాఁగఁ
బొడము దెంచు ననాహతాంబుజమునుండి
బోధ మాత్మావగమ్యం బపుడె స్వయముగ. ౨౦

గీ. ఆనతి యిదె నాదానుసంధాన! నీకుఁ
దత్త్వముల గెల్వ నీవె సాధనము వెలుఁగు
దనిలగతితో భవత్ప్రసాదాప్తిఁ గాదె
విష్ణుపదమున నా మది విలయ మెనయు. ౨౧

గీ. మునులు జాలంధరోడ్యాణమూలబంధ
ములు గళోదరగుదనేయము లని యందు
రీ త్రిబంధంబు లలవడునేని ఘోర
కాలపాశప్రబంధ మెక్కడి దతనికి? ౨౨

గీ. ప్రస్తుతోడ్యాణజాలంధరముల మూల
బంధమునఁ గుండలిని నిద్ర వదలి నిగుడఁ
బ్రత్యగభిముఖత సుషుమ్నరంధ్ర మెనయు
వాయువు గమాగమంబులం బాచి వెలుఁగు. ౨౩

గీ. మాటిమాటి కపానంబు మూటి గాలి
మలఁపఁ జెలరేఁగు నాధారతలహుతాశు
జ్వాలలఁ గరఁగు చంద్రబింబంబువలన
నొలయు పీయూషధార [illegible] [illegible] గ్రోలు. ౨౪

గీ. మూఁడు బంధంబు లభ్యాసమునఁ బనుపడ
నొదవి రేచకపూరకవ్యూదసనమున
విషయవాహిని శోధించు విధికి నగుచు
వెలయు కేవలకుంభక విద్యఁ గొలుతు. ౨౫

గీ. అభ్యసనమున శూరు లనాహతమునఁ
జేతమున సావధాను లై చిత్తగింప
వెలయు కేవలకుంభకవిభవ మడఁచు
శ్వాసమానసముల సంప్రసారములను. ౨౬

గీ. హఠములం గుంభకము లుండె నతిశయముగఁ
గుంభకం బనఁ గేవలకుంభకంబె
ప్రాణవిఘ్నన మద్దాని వైకృతములు
ప్రాకృతము లైన రేచపూరముల లేమి. ౨౭

గీ. అంతరంగంబు నిశ్చల మై త్రికూట
కోటి నభమునఁ గేవలకుంభకమున
స్తంభితం బైన సూర్యశశధరనాడు
లను వదలి ప్రాణగతు లడ్డై లయము నెనయు. ౨౮

గీ. ప్రాణ మున్నయునికిన ప్రత్యాహృత మయి
మేల్కొనిన కుండలిని మ్రింగ మిగిలిన యది
పశ్చిమపు మార్గమున విష్ణుపదమునూటి
నంది మందమందముగ లయంబు నెందు. ౨౯

గీ. అడ్డు లేకుండఁ బోవు శ్వాసానిలముల
గతులఁ గేవలకుంభకస్థితుల నడఁచు
సుమతి కఖిలేంద్రియకవృత్తిశూన్య మైన
వాయులయ ముదయించు నమేయ మదియు. ౩౦

గీ. దేశకాలవిచారంబు దృష్టిలక్ష్య
మాసనిరోధంబు భిత్తి బంధానుగమము
ధారణాధ్యానయోగసంధానకలిత
కష్టములు లేవు రాజయోగము మరిగిన. ౩౧

గీ. దృశ్యములఁ జూచి చూడని దృష్టిఁ దవిలి
యున్న మెయి నుండు నధిరాజయోగుల దశ

కాదు మేలుఁకువ నిద్దుర కాదు కాదు
జీవితము కాదు మృతియు విచిత్ర మెదియొ? ౧౨

గీ. అస్మితామమతాదుల నార వదలి
రాజయోగంబు చక్కఁ దిరంబునడిన
చేతము గలట్టివారికిఁ జెలయు నొక్క-
దృక్కె దృశ్యత లేదు ద్రష్టృతయు లేదు. ౧౩

గీ. కనులు మూయుట తెఱచుట గలుగ దెందు
గాలియును రేచపూరసంగతికిఁ గాదు
మదికి సంకల్పము వికల్ప మెుదవ దెచట
నల మనోన్మని నా కవు ననవరతము. ౧౪

గీ. చిరము చిత్తేంద్రియకవృత్తినిరసనమున
శ్వాసము ప్రవాహ మెల్ల నిశ్శమిత మైన
గాలి లేనియెడను దీపకలిక వోలు
నల మనోన్మని నా కవు ననవరతము. ౧౫

గీ. ఉన్మనీస్థితి యెమ్మెయి నొనరు ననెదొ?
చెప్పెద నుపాయ మెుకఁ డుదాసీనభావ
మమర లోకంబు గాంచుచు నవహితమతి
మెులవనీకుము సంకల్పముల విదితుఁడ! ౧౬

గీ. మెులచు సంకల్పముల బార్ల బలిమి నపుడె
యవహితుఁడ వయి గిల్లివేయం గలిగిన
నల్లుకొాన నైన విషయ మెుం డందకునికి
మెల్లమెల్లగ మనము శమించుఁ జుమ్మ. ౧౭

గీ. ఊరుపు లడంగ మెగలని రెయొడళ్లుల నెరి
నర్థసంమీలితముల నేత్రాంబుజముల
నయమునం దోఁచు సహజామనస్కముద్ర
నేర్చికొందము గాంచి మానికులమందు. ౧౮

గీ. సహజ మవు నమనస్కత సంయము లిదె
నాది నే నను రాగంబు పా దెడలుడు
మానసగతం బనిలవృత్తిహీనము గగ
నావశేషము భావము నందుచుండ్రు. ౮౯

గీ. అన్ని యింద్రియసరణుల నటు మరల్చి
పరమ మవు స్వాత్మరూపంబు వరలఁజేయు
జ్ఞానమయ మైన సహజామనస్కముద్రఁ
బడయ నౌదునొ యెపు? డన్యభావ మురివి. ౯౦

గీ. ప్రత్యగాత్మవిమర్శసాంతత్యమునను
బురుషు మొదలింటి వాసన ల్వ్రాలిపోవఁ
బరిహరించుచు లోకసంభారచింతఁ
దో నొక యజాడ్య నిద్ర ప్రాదుర్భవించు. ౯౧

గీ. చాలి సవికల్పసంకల్పమాలఁ ద్రెంచి
కర్మజాలంబు మొదలంటఁ గత్తిరించి
పేరుఁ డౌ యోగి యెడ విజృంభించు యోగ
నిద్ర సంతతాభ్యాసాతిభద్ర యపుడె. ౯౨

గీ. విశ్వతైజసప్రాజ్ఞాఖ్యవివిధదశల
కవ్వలఁ దురీయతల్పంబునందు విశ్ర
మించి యొక నిర్వికల్పసంవిన్మయి యవు
నిద్ర నెనసి సుఖింపు మనిశము సఖుఁడ! ౯౩

గీ. మించి పరమాత్మరవి ప్రకాశించుచుండ
కాలము తిమిర సం[illegible]ము ఘటమఠాదు లైన
జగము జగముగ నుండ విచక్షణు లటె
కను లమలములు విచ్చి యొక్కటి గనరటె. ౯౪

గీ. అట్టి యమనస్కసిద్ధి సమాధి నెపుడు
చెందువాఁడనొ? శ్రీశైలశృంగగుహల

దీవ తెపు డల్లుకొనునో? మైదీవ నింక
గూ ళ్లెపుడు ఖగము లమర్చుకొనునో? చెవుల. ౯౫

గీ. నిర్వికల్పసమాధి నే న్మృగనయనల
కుచయుగలమందు నే న్మది గొలుఁగాక
కాపథమొ? సత్పథమొ? చెందుఁగాక నాకు
విభున కంటదు మతిగుణావిగుణగణము. ౯౬

గీ. శంకరగురుండు సంస్కృతసరణిఁ దెలిపె
ననుసరించెను దాని నారాయణుండు
తేటతెల్లముగా నిట్టి తెరువు వట్టి
రండు సంసరణాబ్ధిపారం బెనయఁగ. ౯౭

వ. అని యేమేమొ వివరింపఁ బోవు శిష్యు నాఁగి గురుం డిద్దానికి నిప్పు
డే నవర్ణ్యుండన. ఈ మేనికి నా సాధనకు నెంతదూరము? భారవిరహిత
మ్మవు దారి న న్నాదరింపవలె ననుటయు నతం డటులైన— ౯౮

గీ. భవుని యొడలునఁ బొడమిన భవ్యజలము
కాయసంశుద్ధి గూర్ప సంకల్ప ముడిగి
బుద్ధిధారాసదాధారభూతుఁ జేసి
పాండురంగేశుఁ బతితపావను భజింపు. ౯౯

చ. ఎఱుఁగవె? పుండరీకముని కిం పవు తేజము ము న్నెఱింగియుఁ
మఱచినఁ జిత్తగింపు జనమాన్యతపోవిభవా! భవాదృశుల్
తఱిఁగొన గ్రంథి విప్పఁడె? పతత్పశుకీటమృగాదిజాతులఁ
గఱకఱి మాన్చి ప్రోవఁగ దుకాణము వెట్టినవాఁడు వేడుకఁ. ౧౦౦

మ. అనుమానింపఁడు నారి యైనఁ బురుషుం డైన న్సమర్థించున
ద్దనుకూలించునె కాని పాప మని పుణ్యం బంచుఁ ద న్నాశ్రయిం
చినచోటం గమనింపఁ డా విభుఁడు నిస్సీమప్రమోదాత్మకుం
డనఘా! వీడి చనంగ లేఁ డతఁడు చిత్తాబ్జాసన మ్మిచ్చినఁ. ౧౦౧

గీ. కాయజుని నామతించి “కృష్ణాయ” యనుచు
మ్రొక్కుచుండు మహాత్మునిశ మ్మొక్క శక్తి

నార్తికిని భక్తి భక్తికి నార్తిఁ దోడు
సేసి యానిద్ర మానిద్ర మాప లుడిపి. ౧౦౨

గీ. కాష్ఠమునఁ గాష్ఠ మిడి రాయఁ గలుగు నగ్గి
త్రవ్వఁగాఁ ద్రవ్వఁగాఁ దోఁచు ధరణి జలము
సాధ్య మనరాని దుండ దుత్సాహమునకు
మొదలుపెట్టిన పనులు సంప్రాప్తిఁ గనవె? ౧౦౩

గీ. కానఁ బోదము పదుఁడు నిష్కాసితాఘు
నల్లదేవునిఁ బౌండరీకాశ్రమమునఁ
జంద్రభాగాస్రవంతి నిశ్చప్రచముగఁ
గడఁగుఁ గడుగంగఁ బాపపంకముల నెల్ల. ౧౦౪

క. క్షేత్రము తీర్థము మూర్తియు
నాత్ర ముదుప నచటు చేరి య య్యైక్య విధుల్
స్తోత్రము లొనర్చి కొలిచెద
మాత్రయికిని జిక్కనట్టి యానీలాంగుల్. ౧౦౫

గ. అనెడు శిష్యుని మాటల కౌనటంచు
సమ్మతించి గురుండు నేస్తమున వెడల
నిరువురుం బోయి రప్పుడ ప్పరమపురుషు
క్షేత్రసీమకు నియతి విశిష్టమతులు. ౧౦౬

వ. అను నవ్విబుధుం గొనియాడి మే మవ్వలికథ ననుయోగించుటయు—

గీ. చెన్నకేశవదేవ! వాంఛితవితరణ
చణసమగ్రానుభావ! త్వచ్చరణకమల
మహిం సమర్పిత మైన యామావికఁ గృతిఁ
బ్రచిత మైనది యే డవ ప్రకరణ మిది. ౧౦౭

గీ. తాడెపలి వేంకటప్పసత్కవితనుజుఁడ
సన్నుతచరిత్ర హనుమాంబ కన్నతల్లి
నన్ను రాఘవనారాయణ యని పిల్తు
రాలు శ్రీదేవి నినుఁ గొల్వ నమరితి మిటు. ౧౦౮

శ్రీ శివాయ గురవే నమః

యా మా వి క

అష్టమ ప్రకరణము

శా. నా యజ్ఞానము పోయె నెక్కడనొ? ధన్యత్వంబు చేకూరె వి
ద్యాయోగంబమరెన్ సమస్తజగదంతర్యామి నై శాశ్వతం
బై యేకంబగు తత్త్వమేన యపురా యానంద మిట్లుండవ
ద్దే యంచుం బులకించు ముక్తి మహితాప్తిం గొల్తు నశ్రాంతమున్.

* * *

క. శ్రీ వినయ విజయ ముఖస
ద్భావాశ్రయభక్తజనసదాయోగక్షే
మావహనముద్యమాపాం
గా! వరదా! చెన్నకేశవా! మాదేవా! ౧

వ. ఆ వాసుదేవావేదితకథానిర్వహణపరిపాటి, ౨

గీ. ఆలకింపు మనంతార్థానుగమముఁ
గువలయంబులు విలసిల్లఁ గుసుమశరుఁడు
స్థైర్య మొనసెఁ దపస్వి యా శశికి మిత్రులఁ
బ్రాభవం బబ్బె గురుఁడు లాభమున మెఱయు. ౩

ఒక కాంత

ఉ. ఆసమయంబునం గలితయామునకందలకాంతి యా తపః
ప్రోసరిలం బ్రకాశమయ మూర్జిత మా వనిలోని సౌధవి
న్యాసము దివ్యతం జెలువ సందలిసుందరచంద్రశాలికా
భ్యాసమును బ్రభాసితశిభాస్వరమూర్తి యొకర్తు శ్రీ యనన్. శ

క. అని పొగులు దాని యనుచరి
కనుదమ్ములఁ జెమ్మ గ్రమ్మఁగా సత్వర మై
యనునయభాషణములఁ జే
ర్చునెడ న్వినఁబడియె నొక్కచోఁ బల్కు లిటుల్. ౧౮

మ తి యొ క స తి

శా. ప్రాణాయామ మొనర్చి తిట్లు పవను న్బంధించి సర్వేంద్రియ
శ్రేణీనిశ్చలతాప్తినిర్విషయనిర్విఘ్నైకసంవిత్తు ని
ర్వాణాత్మం గదియించి కారణము భద్రం బయ్యెడుం గాక మ
త్ప్రాణేశా! యెఱిఁగింపవే? యదియుఁ దెల్పన్వచ్చునే స్దీనికిన్. ౧౯

గీ. పరమధర్మప్రవర్తకవై దికాధ్వ
నీనులకు విశ్రమం బిడు నెలవ వీవు
దేవ! యుపరమ మూని యీ తీరు నెనయఁ
బరమమునులకు బుధులకు శరణ మేది? ౨౦

శా. భక్త్యాయత్తతఁ గాము భూమిక వరింపన్ నా తదర్థంబు వే
దోక్త్యజ్ఞాతుఁడ వయ్యు స్యందనముతో నొప్పారి న న్బట్టి త
చ్చక్రాంత్యభీలనృపవ్రజంబు శరవిస్తారంబునం దోఁచి ని
ర్వ్యక్త్యానందము గూర్చినట్టి విభుఁ గల్యాణాత్ము నిన్గొల్చెదన్.

క. ఇది యొకఁ డేలా? మహిమా
స్పద! లోకార్థంబ కాక భవదీయవిచి
త్రదశావిర్భావము లె
య్యది కర్మ మవశ్యభోగ్యమై కావలసెన్. ౨౨

క. మునిమృగ్యమాణ! నీ యి
చ్చిన చనవున ని ట్లడిగెదఁ జిత్తమ్మునఁ జూ
చిన నీదు ధ్యానధారకుఁ
బనుపడదు నిమిత్త మేమి భంగి మహాత్మా! ౨౩

సీ. పడఁతి యెవ్వతెయేనిఁ బ్రార్థించె నేనొక్క-
మాటతో నాపద మలుపరాదె?
ప్రబలుండు దుష్టుఁడై బాధింపఁ జొచ్చిన
ననుపరాదె సుదర్శనాయుధమ్ము?
సాక్షాత్కరించి ప్రసాదింపఁగా రాదె?
భావితాత్మం డయి భక్తుఁ డున్న
సెలవీయరాదె? మార్పులు గొన్ని జగమున
కవసరం బైన నింద్రాదిసురల
కింద్రియంబుల నెలయింప నెంచెదేని
నర్థముల కేమి కొదువ దెమ్మనఁగ రాదె
సమయకల్పిత మయి తీర్పఁజనని యే పరు
లోక మింత కేనయుదు గా లోకనాథ? ౨౪

క. అను పల్కులకు ననంతర
మున విన వీతెంచె దూరమునను౦డి మహో
స్వనమున నత్యాదరమునఁ
బనివడి పరవశత దోఁపఁ బలుకఁబడు నుడుల్. ౨౫

ధ్యాన శ్రుతి

మ. విలసద్దీధితిమండలాత్మకము దుర్విజ్ఞేయ మై యెందుఁ బూ
సలలో దారముఁ బోలె నిండి సకలాశ్చర్యైకసంవాస మై
సులభం బయ్యు నతీంద్రియం బయిన తేజోరాశి తా నై ప్రకా
శిలెడుం గావుత విభ్రమం బెడల సచ్చిత్తానుభూత్యర్థ మై. ౨౬

క. యోగులకు సాంఖ్యులకు సం
త్యాగపరాత్ములకు నవ్యయానందపద
శ్రీగోచరతారూఢం
బై గమ్యం బైన నెలవు నభ్యర్థింతున్. ౨౭

క. వికృతులు పదారు సప్త
ప్రకృతులు నెద్దానివలన భాసిల్లెడు ని
ర్వికృతి యవు ప్రకృతి కవ్వలి
సుకృతి కభిన్నుఁ డవు పరముఁ జొచ్చి సుఖింతుకా. ౨౮

క. మూఁడు గొనంబుల కెఱుఁగం
గూడని మార్గమున నెలవుకొని కేవలతా
క్రీడాపరులకుఁ బశ్చిమ
నాడీగోచరతఁ దోఁచు నరు ధ్యానింతుకా. ౨౯

గీ. తత్త్వములకుఁ దజ్ఙ్ఞులకు శాస్త్రముల కేని
నందరాకున్న రూపంబ యయ్యు స్వత్వ
భావనాసంతతాభ్యాసభక్తిపరుల
కొంగు బంగార మవు దేవుఁ గొలుచువాఁడ. 30

గీ. హోత హవ్యంబు హవనీయ మొక్కఁడనుచు
మంత్రపరు లయి శాబ్దప్రమాణబుద్ధి
యజన ముభయవిధంబుల నాచరించు
పుణ్యమూర్తుల తత్ఫలమూర్తి నెంతు. 3౧

గీ. సగుణమూర్తిప్రభావముల్ తేజోజలాది
భూతభౌతికమహిమానుభూతు లరయ
రాని వనఁ గేవలాత్మ నమాను నిన్నుఁ
దెలిసికొనవచ్చు నెట్టు లజ్ఞులకు? నభవ! 3౨

శా. లేవా? లోకములందుఁ బూరుషవరా! లే లెమ్ము నిద్రించుచు
న్నావా? దేవ! భవాబ్ధి భీతి గొలిపె న్నశక్యం బశక్యం బటం
చీ వాలోచన సేయరా దిపుడ రావే యాపద ల్బాపవే
ప్రావీణ్యం బది యింక నెన్నఁటికి దుర్గాసోదరాసాదరా! 33

సీ. అంబుధిఁ జొచ్చి మాయావిఁ జంపుట కాదు
కొండ వీపునఁ దాల్చు కొలువు వలదు

కొమ్మునఁ బుడమి సర్వ మ్మెత్తు పని కాదు
జాతులు మార్చు వేసమ్ము వలదు
కొత్ర మై లోకము ల్గొలుచు నక్కఱ కాదు
నెత్తుటఁ జెరువులు నింపవలదు
సంద్రంబు గట్టి ద్వేషణు మార్కొనుట కాదు
బుజమున నాగలిఁ బూనవలదు
ప్రాతచట్ట మ్మొకటికి మార్పంగవలదు
కత్తి గైకొని గుఱ్ఱ మెక్కంగ వలదు
చాలు కడగంటఁ బొలుచు దయాలవంబు
సిద్ధసాధన! నన్ను సముద్ధరింప. 3౪

మ. తన యిల్లా లొడ లర్ధ మాఁకగొన శుద్ధబ్రహ్మచర్యంబుతో
ననపాయుం డయి సర్వసామ్యముగ విద్యం గూర్చి యాపన్నులం
గొని మోక్షం బవిముక్తమం దొసఁగు త్ర్యక్షుం జూడ మోమోడి చు
మ్మి నిను న్వేడెద గోపికాదయిత! మా మోహంబు సైరింపఁగన్.

మ. హరుఁ డన్నన్ హరి యన్న నొక్కఁడుగ విద్య ల్సెప్పు సద్యోగమం
దరయ న్భేదము దోఁచెనేనియు మహార్హం బౌ మహంబే యహం
పర మంచుం గొనియాడెద న్సతత మద్వైతానుభూతి న్విభా
స్వర మౌ నీ మహనీయమూర్తి కమలాక్షా! మోక్షసంధుక్షణా! 3౬

శా. గోగోపీజనపాలకా! వినుము న న్గోపింపకుండ న్మహా
భాగా! యొక్కటి విన్నవింతుఁ దగ నాబాల్యంబు లెక్కింపఁగా
నాగఃపుంజము లెన్ని యే న్గలవు నాయం దైన నీయంత గా
నేగానయ్య! క్షమింపుమీ యనుచితం బే యున్న నా ధోరణిన్. 3౭

క. ఎటు లైన మాకు దొర వీ
వటె యే మాడిన మటేమి యర్థం బగునో?
ఘటమానజగన్నాటక
నటవర! మత్పాత్రపోషణ మొనర్పఁగదే. 3౮

మ. దరహాసమ్మున లోచనాబ్జములు రాధాలోలతం దెల్ప ని
ల్చి రమావాస మురమ్ము హారముల తెల్విం బెంప మధ్యమ్మునం
గరము ల్సేరిచి శంఖచక్రములతోం గాలాంబుదశ్యామసుం
దరమూర్తిం గయిసేసి యున్న విభు భక్తత్రాత ధ్యానించెదన్. ౩౯

శా. సారామోదనిరంతరం బవు సహస్రారాబ్జపీఠమ్మునన్
శ్రీరమ్యం బవు కర్ణికాగ్రమమున నారీవారము ల్గొల్వ నిం
పార న్నిల్వఁగ దేవదేవ! నిను నాహ్వానించితి న్భావితేం
ద్రారామప్రసవార్చనం గొనఁగదే యాత్మాభిముఖ్యంబునన్. ౪౦

గీ. విగతవిషయమల మ్మయి వెలయు హృదయ
హైమపాత్రమ్మునం జేర్ప ననుమతింపు
గంగఁ గన్నట్టి నీ పాదకమలయుగళ
మర్ఘిఁ గడిగెద మత్పాప మవగతముగ. ౪౧

క. అంబుజచారువిలోచన!
పంబినభక్తి న్సుగంధబంధురనవపు
ష్పంబులతో నిం బగు న
ర్ఘ్యం బొసఁగెదఁ గైకొనంగ నర్హం బిదియున్. ౪౨

గీ. అమృత మసులభ మైనఁ బంచామృతముల
స్నాతు నొనరింత్రు నిన్ను నాచార మనుచు
నవియు గూర్చెద నిందుబింబాంతరరస
మాహరించెద భావన నదియుఁ గొనుము. ౪౩

శా. శీతంబు ల్విమలంబులుం బరిమిళచ్ఛ్రీగంధము ల్పంచగం
గాతీర్థంబులు కోష్ణము ల్వలసినం గల్పించితి న్సుప్రభా
స్ఫీతాష్టాపదకుప్యరత్నములఁ గావింపంగదే దేవతా
నేతా! స్నాన మనుక్రమమ్ముగ ననున్ దృష్టాంతరుం జేయఁగన్. ౪౪

క. బంగారుజరీ నెఱసి సొ
బం గగు కౌశేయపీతవసనంబులు రెం

డుం గొని తెచ్చితి నిచ్చితి
సింగారింపుము మహేంద్రసేవాలోలా! ౪౫

క. భక్తి స్సువర్ణసూత్రా
భ్యక్తంబులు గా నొనర్చి యర్పించెద నో
శక్తిత్రయావభాసక!
ముక్తాయజ్ఞోపవీతములు దాల్పఁగదే. ౪౬

ఉ. సారసుగంధిచందనరసంబు సమంచితశీతపీతక
ర్పూరపరాగసంస్కృత మపూర్వవిలేపన మిష్టగంధవి
స్తారిత మంగకంబుల బుధస్తవనోచిత! పూయువాఁడఁ గ
స్తూరిక రంగరించి యిడుదుం దిలకంబు బరిగ్రహింపుమీ. ౪౭

గీ. మణికిరీటమ్ము కౌస్తుభమణి సువర్ణ
మయము మొలత్రాఁడు వనమాల మహితకుండ
లమ్ములు మహాంగదమ్ములు సొమ్ము లనుచు
నీ కొసంగెదఁ దాల్పవే నిగమభూష! ౪౮

గీ. పద్మరాగంపుఁ బలుకులఁ బాటిసేయు
కుంకుమాక్తాక్షతంబుల గొనముగాను
మాచరణ మాకచంబు నంగాంగపూజ
లారచించెద వేదవేదాంగవినుత! ౪౯

శా. శ్రీకృష్ణాయ నమో రమాధిపతయే శృంగారదైవాయ రా
ధాకాంతాయ చ పుండరీకవరసంధాత్రే విధాత్రే నమోఽ
స్తోకా యాత్మభువే యటంచు సుమనస్తోమంబు లార్యా! మనీ
షాకల్పద్రుమవల్లరీకలితము ల్సాధించి పూజించెదన్. ౫౦

క. తమ్ములు మల్లెలు తులసిద
లమ్ములు కుందములు పాటలమ్ములు కరవీ
రమ్ములు గేదగులు లవం
గమ్ములు మొదలైన పూలగము లర్పింతున్. ౫౧

క. ధూపం బాగరవం బిదె
దీపమ్ము త్రివర్తిసముపదీపిత మిదె దే
వా! పాండురంగమూర్తీ!
యీ పజ్జ న్నాతమంబు లెడలింపఁగదే. ౧౨

మ. అనుకూలంబులు సూపశాకచయముల్ హైయంగవీనాజ్యచిత్రౌ
దనము ల్మోదకభేదము ల్బహులము ల్దధ్యాదిచిత్రాన్నచో
ష్యనికామప్రియలేహ్యపాయసముచ్ఛాయంబులుం దేనియల్
దనివారన్ దయ నారగింపుము నివేద్యంబు ల్నివేదించెదన్. ౧౩

గీ. ఎడనెడం గొను పానీయ మిందిరేశ!
పాణిపాదంబు గడిగెద భవ్యచరిత!
విమలసలిలంబు లొసఁగెద వేదవేద్య!
యాచమన మాచరింపు మనాదినిధన! ౧౪

శా. తాంబూలీనవపల్లవంబులకు ముక్తాచూరముం గూర్చి హై
మంబౌ పళ్లెరమం దమర్చి జనతామందార! పోక ల్లవం
గంబు ల్కస్తురి జాజి యేలకులు మే ల్కప్రమ్ము జాపత్రియున్
సంబాళించి యొసంగుదుం దముల మిచ్చం గైకొనంగాఁ దగున్. ౧౫

క. శ్రీదయిత! యాచమింపుము
వేదాన్తనితాన్తవినుతవిజ్ఞానఘన
శ్రీదీపాయిత! నాపై
నాదరమునఁ గప్పురంపుఁ టారతిఁ గొనుమా. ౧౬

గీ. అఖిలలోకైకనాథ! మహార్ఘ్యరత్న
ములును గోవులు వేయు నీ భూతధాత్రి
భూరిభూరియుతమ్ముగఁ బుచ్చికొనుము
మంత్రపుష్పమ్మునకుఁ గా సమర్పితములు. ౧౭

గీ. ఛత్ర మర్పింతు విసరెదఁ జామరముల
నశ్వహస్తిరథాందోళికాదు లైన

వాహనవిహారములఁ గూర్తు వాసుదేవ!
యవధరింపుము వేదశాస్త్రాధిగమము. ౫౮

గీ. అమరమునివంద్యమానభవ్యాంఘ్రిపద్మ!
మలసి యష్టాంగములతోఁ నమస్కరింతు
త్వద్దయావాప్తభావనాభ్యాసశక్తి
సూర్యచంద్రాగ్నిమయ! నిన్నుఁ జుట్టివత్తు. ౫౯

మ. శ్రుతి సెప్పె న్నిను నిట్లు గొల్వ మనుచున్ శ్రుత్యంతసంవేద్య! కూ
ర్చితి నా నేర్చినభంగి దీని ఫల మర్పింతు న్భవద్ధస్తసం
గత మౌఁగావుత మాద్యపూరుష! వినంగా నైన విజ్ఞప్తి నా
నతితోఁ జేసెదఁ జిత్తగింప నవధానం బున్నదే? శ్రీహరీ! ౬౦

మ. పలుజన్మంబులఁ బాపపుంజముల సంపాదించు టే కాక యు
త్తల మయ్యెం జుమి యీ భవంబునను మత్ప్రారంభ మే నేడ? కాం
తల పన్నాగములోన చిక్కువడి సత్యం బంచు సంసారముం
దలపైఁ దాల్చి చరించు టేడ? యకృతార్థ మ్మయ్యె బోధ మ్మహో!

ఆ. మాయ వన్ని యొక్క మాయలాడి వొనర్చు
కార్యగౌరవమ్ము గానలేని
యట్టి కర్మ మనుభవార్హమే? యకట నీ
యట్టివాని నమ్మినట్టి నాకు.

శా. కన్ను ల్వోయెను గాంతలం గని చెవు ల్గందెం దదాలాపసం
ఛన్నత్వమ్మున దేహముం జెడెఁ దదాసంగప్రసంగానుష
క్తి న్నే నెట్లు తపం బొనర్పఁ దగుదున్? దేవేశ! యీ పుట్టునః
జన్ను న్వచ్చునె? యిట్టి జన్మ మెడలెన్ సౌఖ్యంపు సంకల్పముల్.

శా. రామం గన్గొని బొమ్మ యంటిని విహారం బన్న నిందించితిన్
గాముం గెల్చెదఁ గ్రోధుఁ డంటిని ముముక్షున్ బ్రహ్మచర్యాదిదీ
క్షామాంగల్యము పూని యింద్రియములన్ గారించి కారించి యా
రా? మోసంబున గోతిలోఁ బడితి నార్యా! మాట లింకేటికిన్?

శా. శీలం బట్టిది కార్య మిట్టిది మదాస్తిక్యమ్మె చింతింపుమా
పాల న్మ్రంచిన నీట ముంచినను నీ పాలైతి రావయ్య! జా
గేలా? పాలితభక్తజాల! యనఘుండేని న్నినుం బిల్చి యీ
జాలిం జెందునె? నాదు యాచ్ఞ కెటులో? సాఫల్య మూహింపవే.

శా. ఇష్టం బైనది యింపుగాక గజరా జేనాఁటి చుట్టమ్ము? సం
దిష్టంబు ల్దలఁ దాల్చి తిర్గిరివి కౌంతేయు ల్దార ల్నీకు? ని
ర్దుష్టుం డే సురనాథు నేలెదవు? కద్దో? లేదో? మోమోట మా
విష్టుల్ నా కవి యేల? వచ్చెదవె? రావే? దేవ! నన్గావఁగన్. ౬౬

మ. సకలశ్రీలను దారవోసిన బలి న్బాధించి బంధింపవా?
యకలంకుం డని వైరి తమ్మునకు రాజ్యం బిచ్చి మన్నింపవా?
సుకృతు ల్నైజము లైనవారలకు నాకుల్ వైచి కానట్టివా
రికిఁ గంచమ్ములు వెట్టుటే నయమొ? శౌరీ! నా రుజ ల్బాపవే.

శా. ఈ యంగమ్ములు నింద్రియమ్ములు మనం బీ బుద్ధియు న్నీకు నీ
శా! యర్పించితిఁ గొన్న మానిన బలే సంతోసమే యయ్యెడున్
నీ యిష్టం బెటు లట్లు చేసి కొనుమీ నిర్మాయ! యీ మూఁక నే
నే యర్థంబులఁ గూర్పు, రాగదె, దయాబ్ధీ! స్వార్థసంరక్షకై. ౬౭

క. అని యూరకున్న మఱియొక
స్వనమున వినఁబడియె క్షేత్రపాలక! నీవే
మొనరించుచుంటివి? హరి కీ
మునిచరితము దెల్పకున్న మోసము రాదే? ౬౮

ఇంకొక సంరంభ వచశ్శ్రుతి

శా. రాధాలోలుఁ డెఱుంగడో? వినఁడో? సంత్రస్తాత్మ విజ్ఞప్తి సం
బాధంబుం బెడబాపు మంచుఁ జెపుమా మానాథుతోఁ గాని చో
నీ ధుర్యత్వ మపార్థమై చనఁగ నా నేర్పొప్ప నిమ్మూర్తి న
బ్బోధాత్మన్ గదియించి కూర్చెద లయంబు న్నేఁడ యప్పల్కులన్

మ. కలఁగెం దోయధు లుర్వి కంప మొనసెక్ క్ష్మాభృత్తు లుద్ఘాతలూఁ
గె లతాంగంబుల డాగె మారుతుఁడు దగ్గెం దేజ మామండలం
బులకుం బూరటిలె న్నభంబు నపుడా పూఁబోఁడి తా లేచి పో
యె లతాంతాయుధుఁ గన్నవానిదెస కెంతే భీతభీతాత్మ యై. ౨౧

స్వామి సాక్షాత్కారము

సీ. మెఱుఁగుల వెదఁజల్లు మేలిమి బంగారు
జరిసేల్వ బుజమునఁ జాలువాఱ
ముకుటాంగదాదు లౌ భూషణమ్ముల గము
ల్గలచోట్ల బిగిదక్కె కదలియాడ
లలి సంభ్రమించు చూపు లోకండొకఁడ వేన
వే లయి దిక్కులఁ బిక్కటిల్లఁ
జూచి తొండాడి పచారెంచు నడ నడు
గడుగున శేషాహి కెడరు పుట్ట
లేచి కదలి విలోకించి త్రోచి పోవు
చున్న యన్నాథు దరిసి యా యన్ను మిన్న
చెన్ను మీఱఁగఁ గౌఁగిలించె దరినుండి
మున్ను వేఁడెడు నఁబోఁడి విన్నఁబోవ. ౨౨

మ. కనఁ డా కామిని దాని స్పర్శమున సౌఖ్యంబు న్విమర్శింపఁ డా
మును ప్రార్థించు లతాంగితోఁ బలుకఁ డే ముఖ్యాత్మవర్గంబు ర
మ్మనఁ డప్డెయ్యది భైరవుం డనెడు తె ర్వాలింపఁ డీశుండు మీ
ఱిన సక్తి న్మను లిర్వు రున్నెడనుఁ బాటెక్ ధీరతాదూయఁ డై. ౨౩

గీ. వచ్చెఁ బిలువకయే పో వారమెల్ల
నల్లు దరిసిన పుండరీకాక్షి వరదుఁ
గాంచి సాష్టాంగ మెరఁగె నొక్కండు వాని
యున్న మెయి నుండె నొదిగి వేరొక్క మాని. ౨౪

ఆ. ఒకని మొగము బుజుకు చొక్కఁని శిరమునఁ
జేయి మోపి విభుఁడు చిత్రమయ్యె
నింత కలితనమ్మొ? యెంత సాహస మంచు
నొకని నిశ్చలతకు నులుకుచుండ. ౭౫

మ. మలభూనాథు ననుగ్రహించి తిటు శ్రీమంతుండ! యాలింపు మీ
యలఘుస్వాంతుఁడు సాధ్యసాధనము లాత్మాధీనము ల్సేసినాఁ
డలసె న్నీ దయసేయు కార్యమున కీ యాలస్య మి ట్లాటఁ దాఁ
బలుకం డిప్పుడు దేవ! యింద్రియముల స్వాత్వాంబు లేకుండుటన్.

గీ. విన్నవించెద నిటు చూడు విశ్వనాథ!
వీరితో నేమి పని? యింక వెస విదేహ
కేవలత్వంబు భాసింపఁ గృతిఁ గృతార్థ
ముగ నొనర్పఁగదే నిజామోద మెసఁగ. ౭౭

క. అని పలుకు బాలమునిఁ గా
దని దేవుఁ డతండు వలికె నాదర మొప్పన్
మునివర! కాలాంతరమున
ననుగ్రహించితిన యట్టి యపవర్గంబున్. ౭౮

శా. జీవన్ముక్తుల రై చరింపుఁ డిపు డాస్తిక్యమ్ము పెంపార వి
ద్యావాప్తి న్దగు బోధసంతతికి సౌఖ్యం బందుచున్ దుస్తరా
శావైక్లవ్యముఖావయోగచయము ల్మాంతింప దాంతిన్ నను
న్భావారూఢు నొనర్పఁ డిచ్చితిని దివ్యత్వంబు మీ కియ్యెడన్. ౭౯

గీ. పంబికొను భక్తి నాత్మార్పణం బొనర్చి
నట్టి యీ యోగి బుద్ధీంద్రియాదు లెల్ల
నిచ్చ నిచ్చితి మరల లే దింద్రుఁ గొదువ
బానఫలము నొసంగితి ధన్యుఁ డయ్యె. ౮౦

క. అనుచుండ నధికృతుం డయి
యనియెం బ్రథమముని దేవ! య స్లేటికి వెం

డి ననుం ద్రోచెదు సంసృతి
వననిధి నకటా! శ్రమంబుపడ లేననుచున్. ౮౧

ఉ. దానికి నిట్లను న్విభుఁ డుదారమనస్కుఁడ వీవు కామసం
ధానమునందుఁ జిక్కఁబవె? తప్పని కర్మ మవశ్యభోగ్య మై
యీ నెరి భుక్తమయ్యె నిఁక నే యఘము ల్స్పృశియింపఁబోవు ము
న్నా నవలాచరిత్రమున కైన నిమిత్తము నీ వెఱుంగవే? ౮౨

గీ. అనినఁ బ్రార్థించి యిట్లను న మ్మునిపతి
యీశ! యిప్పుడు కైవల్య మిడవ యేని
నిరుపురము నిట్టు లుండుట హితమ యేని
నాదరమ్మున నొసఁగు మభ్యర్థితములు. ౮౩

శా. మాకుం బాయనిమైత్రి ముఖ్య మటుపై మానాథ! నీపై మనం
బేకారూఢము గావలె న్వినుము మే మెల్లున్నఁ గీడేమియున్
లేకుండన్వలె నిష్ట మైనపుడ వీనిం జొచ్చెదంగాక స
ర్వాకారంబున మత్కథాశ్రవణ మాత్మామోదముం గూర్చుతన్.

గీ. అనిన నో మనేఁ బ్రభుఁడు రుక్మిణి నుత యయి
సుప్రసాదంబు ప్రజ్ఞకుఁ జొప్పడు ననేఁ
బతికి మెచ్చుగ నుత్తమగతియ యనియె
వాని కాంతఁ దలంచి రాధానతాంగి. ౮౪

క. ఆనందముతో నాథుం
డానెరిఁ గొనియాటతోడ నారుక్మిణి రా
ధానలినాక్షి హసన్ముఖి
యై నలిఁ బరివార మరిగి రంతర్హితులై. ౮౫

సీ. సత్కర్మ మొనరించు జనులను వినుతింతు
రంతకంటెను దారు నాచరింతు
రల జాప్యము జపించు ననఘుల మెచ్చెద
రనిశంబు దారు జప్యము జపింతు

గుణగాయనములతోడఁ గూడి పాడుదు రెండు
భక్తి యిట్టిది యని పరు లెఱుంగ
నెద్దాన నంతర మెందుఁ జరించుచు
నెఱిఁగి జీవన్ముక్తు లిచ్చ మెచ్చ
అరయ నెదియు లోకానుగ్రహార్థ మిట్లు
గురుఁడు శిష్యుఁడు శిష్యుఁడు గురుఁడు నైన
న మ్మహాత్ములు సాంద్రబోధాత్మ లగుచుఁ
దృప్తిమెయిఁ బల్కుచుందు రదీనవృత్తి.

సీ. సాధ్యసాధనము లా సర్వాగమార్థంబు
లేకరసంబులై యెఱుఁగఁబడియె
శక్యప్రకారసంసక్తిఁ జొప్పడు సర్వ
హోతలు నేకతాజ్ఞాతు లైరి
విస్పష్టమయ్యె నిర్విషయప్రదీప్త మా
సత్యచిదానందసంప్రసాద
మన్ని తేజమ్ములు నాత్మతేజోఽనవ
చ్ఛిన్నమ్ము లనుట నిశ్చితము తోఁచె
నిన్న దినము లేని నెఱుఁగమి మాయావి
మోహమున భ్రమించి మోసపడుట
దాని లోప మెట్లు? తప్పు స్వీయము కాక
యొండమావులందు నీరు లెల్ల.

శా. శైలాగ్రమ్మున నున్నవాఁడు వసుధాసంస్థార్థజాతంబు ను
ద్వేలాబ్ధిం బడి యీఁదుజంతుతతిఁ దత్తీరంబునం దున్నవాఁ
డే లీలం బరికింతు ర ట్లగపడెన్ హృద్యాత్మసంబోధసా
ధాలంబోన్నతి నున్నచో జగ మవిద్యావీచికాలోల మై.

ఆ. అల్లిబిల్లి గాఁగ నల్లి యవిద్య మున్
జక్కనేసె గర్మశాఖ లన్న

విఱిచి వానిఁ బాఱవేసితి స్థాణువు
నైతి నేమి సేయు నదియు నివియు? ౧౦
శా. జన్మాదు ల్ననుఁ జెంద వింక సకలాశాపాశము ల్వీడె సం
పన్మాంద్యంబు దొలంగెఁ గర్మతతి నిష్పన్నార్థ మై మాసె నే
తన్మాయాసతి సొంత యయ్యె నికఁ జిత్తం బెప్డు దీపించు వి
ద్వన్మాన్యస్థితి రత్నదీప మన నిష్ప్రత్యూహ నిర్వ్యగ్ర మై. ౧౧
శా. నా యజ్ఞానము వోయె నెక్కడనొ? ధన్యత్వంబు సేకూరె వి
ద్యాయోగ మ్మమరె న్సమస్తజగదంతర్యామి యై శాశ్వతం
బై యేకాత్మత మించు తత్త్వ మదె నే నానంద మి ట్లుండ వ
ల్దే? యంచుం బులకించు చుండి రల మౌనీంద్రు ల్ముదాపూర్ణు లై.
క. ఆవాసుదేవ విబుధుం
డీ వడువున నొడువుచుండఁ గృష్ణాతీర
స్థావనిఁ జేరితి మది మది
భావించి కృతిగా రచించి భవదర్పితముగా. ౧౩
క. పొనరించితి నను నా కృతి
ననుకూలత నరయుమయ్య! యాత్మీయత్వం
బును వీడకుమయ్యా! నీ
పెనుప్రాపున నిహపరము లవేలమ్ము లవుగా. ౧౪
గీ. చెన్నకేశవదేవ! వాంఛితవితరణ
చణసమగ్రానుభావ! త్వచ్చరణకమల
మహిమ సమర్పిత మైన యామహావికఁ గృతిఁ
బ్రచిత మయ్యె నెనిమిదవు ప్రకరణ మిది. ౧౫
గీ. తాడేపలి వేంకటప్పసత్కవితనుజుఁడ
సన్నుతచరిత్ర హనుమాంబ కన్నతల్లి
సన్ను రాఘవనారాయణ యని పిల్తు
రాలు శ్రీదేవి నినుఁ గొల్వ నమరితి మిటు. ౧౬

సమాప్తము.

సవరణ

పు	పం	త	ఒ	పు	పం	త	ఒ
2	4	రములనె	రమె	73	1	వెటి	వెఱ
6	8	వనిపా.	వినిపా	,,	14	బంచి	బం
12	13	సన్ని	సన్న	76	22	నేయి	నాల
14	2	కండు	కొండు	80	4	జన్మ	జన్మి
17	7	భా	ధా	,,	18	ను	న్ను
19	18	నొప్పం	వొప్పం	92	9	మీాఱు	మీా
22	17	గియం	గియొదిగియం	,,	19	మోామి	మో
,,	21	దృతు	నృతు	84	4	రుడు	రెడు
29	10	లర్పిం	లర్చిం	,,	11	వాని	వాలి
33	15	డే	డె	85	8	రూఢి	రూఢ
40	21	విరి	విడి	92	8	జర్యా	రాజ
41	17	బ్రచ్చి	బ్రబ్బి	93	5	మెల	మెన
46	17	కాంచె	కాంచెరాత్రి	,,	11	లుతా	విలా
47	12	ప్రచి	బ్రచి	97	22	దుచుర్క	దుచో
౫౪	18	కోరి	గ్రోరి	98	21	భూమి	భామి
58	24	మయ్యు	మియ్యు	99	5	ముక్	ముల్
62	8	వాని	వాలి	104	4	మురు	ముఱ
,,	14	సఱ	జఱ	105	4	పేర్చి	సేర్చి
63	13	పర	సర	106	19	పంచి	పంబి
,,	20	లుచూచి	లుజూచి	119	17	ద్ధామ	ద్దామ
66	20	మోాల	మ్రోాల	121	6	యఃల్పు	యబ్జు
68	20	నాగిం	నాగి	126	7	ద్దాని	ద్దాన
69	14	నెడ	వెడ	132	7	లువ	లుప
,,	17	దింత	దింక	133	14	నేను	నేమ
70	12	ధుర	ధుకర	139	16	గాను	గాన్ను
,,	18	పీడా	పీఠా	142	16	గూర్పు	గూర్చ్పు
72	17	పన్ని	పన్ని				